04-12Pg1exHMNWJQE.qxdO/P:04-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1

సమాచార్ ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
4-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 303 పేజీలు: 16 వెల: 6.50

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# సాగు మేలుకు పంచసూత్రాలు

**అంతరపంటలతో అధికాదాయం**

**విద్యుత్ ఛార్జీలు పెంచే ఉద్దేశం లేదు**

**ఆహార అలవాట్లకనుగుణంగా సాగు పద్ధతులు**

**నల్లజర్ల 'రైతన్నా.. మీకోసం'లో సిఎం చంద్రబాబు**

**ఉత్తమ రైతులకు సన్మానం చేసిన సిఎం**

**విజయవాడ/దేవరపల్లి(నల్లజర్ల), డిసెంబరు 3 ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే "రైతన్నా...మీకోసం" కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో "రైతన్నా...మీ కోసం" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. అంతకముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62శాతంమంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని" ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి**

"మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200 టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదు" అని సీఎం అన్నారు.

**కృష్ణాగోదావరి అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు**

"భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం రైట్ కెనాల్ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. రాష్ట్రమంతటా డిసెంబర్1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే >>2



బుధవారం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో 'రైతన్నా...మీ కోసం' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



బుధవారం నెల్లూరులో కురిసిన భారీ వర్షాలకు జలమయమైన రోడ్లు

## ఎడతెరిపిలేని వాన

**దిత్వా తుఫాన్ ప్రభావంతో మునిగిన నెల్లూరు నగరం**

**జల దిగ్బంధంలో కాలనీలు**

**నెల్లూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త (వైద్యం):** దిత్వా తుఫాన్ నెల్లూరును నిండా ముంచింది. తుఫాన్ ప్రభా వంతో కురిసిన భారీ వర్షాలకు నెల్లూరు నగరం తడిసి ముద్దయింది. బుధవారం నెల్లూరును వరద నీరు చుట్టు ముట్టింది. పలు కాలనీలు నీట మునిగాయి. తుఫాను తీరందాటింది తమిళనాడులో నైనా నెల్లూరులో వరద బీభత్సం కొనసాగింది. వెంకటాచలం నుంచి పెన్నా బ్రిడ్జి వరకు, నేషనల్ హైవేతో పాటు నెల్లూరులోని ప్రధాన రహదారులన్నీ వరద నీటిలో చిక్కుకున్నాయి. నాలుగు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో నెల్లూరులో జనజీవనం స్తంభించింది. నిత్యావసర వస్తువులకు సైతం గడప దాటి కాలు బయట పెట్టలేని పరిస్థితులు నెలకొన్నాయి. వాయుగుండం తీరం దాటే సమయంలో నెల్లూరు జిల్లాలో గాలుల ప్రభావం లేకపోవడంతో ప్రజలు కొంతవరకు ఊపిరి పీల్చు కున్నారు. తల్పగిరి కాలనీ ముంపుకు గురి కావడంతో ఆ నీరంతా వేదయపాలెంలో >>2

## ఎపిపిఎస్సీ 21 పరీక్షల షెడ్యూల్ విడుదల

**వచ్చే రెండు నెలల్లో పరీక్షలు**

**890 ఉద్యోగాల భర్తీకి చర్యలు**

**విజయవాడ, డిసెంబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ఎంతో కాలం నుంచి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి కోసం ఇప్పటికే విడుదల చేసిన నోటిఫికేషన్ల ప్రకారం పరీక్షల తేదీల్ని ప్రకటించింది. ఈ మేరకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 890 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు వీలుగా ఈ ఏడాది 21 నోటిఫికేషన్లు విడుదల చేసింది. వీటికి పరీక్షల్ని వచ్చే రెండు నెలల్లో నిర్వహించబోతున్నారు. ఆ మేరకు వెబ్ సైట్‌లో పూర్తి వివరాలను వెల్లడించింది. ఈ ఏడాది విడుదల చేసిన 21 ఉద్యోగ నోటిఫికేషన్లకు పరీక్షల తేదీల్ని నిర్ధారిస్తూ ఎపిపిఎస్సీ ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షల్ని కొత్త ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో వివిధ తేదీల్లో నిర్వహించబోతున్నారు. ఏయే పరీక్షను ఏయే తేదీల్లో నిర్వహించబోతున్నారో వివరిస్తూ ఎపిపిఎస్సీ జాబ్ షెడ్యూల్ చార్జ్ విడుదల చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష >>2



బుధవారం జరిగిన ఉద్భవ్ వేడుకలో లాంఛనంగా విల్లు ఎక్కుపెట్టిన కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరమ్

## ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధికే 'ఉద్భవ్'


**విద్యార్థులు సంస్కృతీ సంప్రదాయాలు కూడా నేర్చుకోవాలి**

**క్రీడల్లో గిరిజన విదార్థులు మెరుస్తున్నారు..**

**'ఉద్భవ్' వేడుకలను ప్రారంభించిన కేంద్రమంత్రి జువల్ ఓరమ్**

**ఈ వేడుక గొప్పమార్పుకోసమే: మంత్రి సంధ్యారాణి**

**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివాసీ, గిరిజన విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు కూడా నేర్చుకోవాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ వెల్లడించారు. ఇఎంఆర్ఎస్ బాలబాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షి ంచారు. అమరావతిలోని కెఎల్ యూనివ ర్శిటీ వేదికగా ఉద్భవ్2025 వేడుకలను కేంద్ర మంత్రి తొలిరోజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిజ నాయుధం విల్లును లాంఛనంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాష కూడా ముఖ్యమే అన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్ పేయి హయాంలో నామకరణం జరిగిందని ప్రస్తావించారు. గత ఐదేళ్లా జరిగిన గిరిజన సంస్కృతి ఉత్సవాల సమయంలోనూ తానే కేంద్రమంత్రిగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జవహర్ లాల్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఇఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి ఓరమ్ స్పష్టం చేశారు. క్రీడల్లోకూడా గిరిజన విద్యార్థులు మెరుస్తున్నారన్నారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకి తీయడం అనే అర్థం అన్నారు. అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంతో కష్టపడి ఉత్సవాలలో లోటుపాట్లులేకుండా నిర్వహిస్తోన్న ఎపి ప్రభుత్వం, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్‌లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా 6వ జాతీయ ఇఎంఆర్ఎస్ సంస్కృతి, సాహిత్య, కళాఉత్సవాన్ని జువల్ ఓరమ్ ఆవిష్కరించారు. అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్ ని రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి సన్మానించారు. వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ఆయనకు బహూకరించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి ఓరమ్ ను ఈఎంఆర్ఎస్ విద్యార్థులు గిరిజన సంప్రదాయ నృత్యాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆయన సభా ప్రాంగణం వద్ద గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. బొమ్మలను పరిశీలించారు. విల్లును పట్టుకుని బాణాన్ని ఆకాశానికి ఎక్కుపెట్టి కేంద్రమంత్రి ఓరమ్ సందడి చేశారు. అక్కడే ఏర్పాటైన గిరిజనుల ఉత్పత్తిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అరకు కాఫీ స్టాల్ ను సందర్శించారు. దాంతో పాటు గిరిజనుల ఉత్పత్తి అయిన తేనే బాటిళ్లను పరిశీలిం >>2



## పుతిన్‌కు ఐదంచెల భద్రత

**నేడు రానున్న రష్యా అధ్యక్షుడు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ఆయన రేపు సాయంత్రం ఢిల్లీ చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో అపూర్వమైన భద్రతాఏర్పాట్లు చేశారు. పుతిన్‌కు ఐదంచెల అభేద్యమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ భద్రతలో రష్యా అధ్యక్షుడి భద్రతా సిబ్బందితో పాటు, భారత నేషనల్ సెక్యూరిటీగార్డ్ ఎన్ఎస్‌జి కమాండోలు, స్నైపర్లు, డ్రోన్లు, జామర్లు, >>2

## భారీ ఎన్‌కౌంటర్

**12 మంది మావోయిస్టులు, ముగ్గురు జవాన్ల మృతి**

**కొనసాగుతున్న కూంబింగ్**

**చర్ల, డిసెంబర్ 3,(ప్రభాతవార్త):** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. తాజాగా బుధవారం ఉదయం బీజాపూర్- దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు భారీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 12 మావోయిస్టులు మృతిచెందగా ముగ్గురు డిఆర్జి జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. మావోయిస్టులే లక్ష్యంగా అటవీ ప్రాంతంలో డిఆర్జి, ఎస్‌టిఎఫ్, సిఆర్పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా శోధన ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హెడ్ కానిస్టేబుల్ మోను వాడాది (డిఆర్జి), గొండె దుకారు, సోడి రమేష్ (డిఆర్జి) మృతిచెందగా సోమ్‌దేవ్ యాదవ్‌తో పాటు మరో జవాన్‌కు గాయాలయ్యా >>2

## 'సిట్'వలలో ముంబయి బులియన్ వ్యాపారి

**మద్యం కుంభకోణం కేసు**

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి :** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. మూడున్నర వేలకోట్ల మద్యం కుంభకోణం కేసులో ముంబై బులియన్‌వ్యాపారి రోణక్‌కుమార్ జస్‌రాజ్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడిని విచారణ నిమిత్తం విజయవాడకు పిలిపించగా.. బయట హాల్లో ఉంటానని చెప్పి తప్పించుకుని పారిపోతుండగా గన్నవరం విమానాశ్రయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయించి ముడుపుల రూపంలో వేల కోట్ల రూపాయలను వైసిపికు చెందిన నేతలు వసూలు చేసినట్లు సిట్ ఆరోపణలు, ఆధారాలతో ఉన్నాయి. ఆ సొమ్ముతో ఎన్నికల్లో వైసిపికి నిందితులు ఓట్లు కొనడం మొదలుకొని.. పొరుగు రాష్ట్రాల్లో స్థిరాస్తులు, ముంబైలో బంగారం కొనుగోలు చేసిందని అభియోగాలున్నాయి. మనీలాండరింగ్, హవాలా రూపంలో ఇతర దేశాలకు తరలింపు.. ఆ తర్వాత వైట్ మనీగా మార్చుకున్న రాజ్ కసిరెడ్డి గ్యాంగ్ అక్రమాలను ఒక్కొక్కటిగా సిట్ అధికారులు బయటకు తీస్తున్నారు. ఆదాన్ డిస్టిలరీస్, లీలా డిస్టిలరీస్, ఎస్‌పివై ఆగ్రోస్ నుంచి ముంబైకి చెందిన అనిల్ చోఖ్రా సృష్టించిన సెల్ కంపెనీల బ్యాంకు ఖాతాల్లోకి రూ.78 కోట్లు బదిలీ అయినట్లు ఆధారాలు లభించాయి.

చోఖ్రాను ముంబైలో అదుపులోకితీసుకుని.. విజయవాడ ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టి..కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. ఆదాన్, లీలా, ఎస్‌పివై యజమానులతో నాకు ప్రత్యక్షంగాసంబంధాల్లేవు. ముంబైలోని హవాలా >>2

## 'ఉప్పాడ'కు శాశ్వత పరిష్కారం

**సముద్ర జలాల కాలుష్య సమస్యపై శాస్త్రీయ పరిశోధన**

**ఉప్పాడ మత్స్యకారులతో డిప్యూటీ సిఎం పవన్**



**విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** "ప్రజా ధనం నుంచి ఖర్చు పెట్టే ప్రతి పైసాకు ప్రతిఫలం ఉండాలి. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి పనిచేయాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ప్రజా ధనాన్ని ఖర్చు చేశారు. అప్పటి ప్రభుత్వం ఓ ప్రణాళిక లేకుండా, సొంత ప్రాపకాల కోసం ఇష్టానుసారం చేసిన ఖర్చులతో నిధులు అక్కరకు రాకుండా పోయాయి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. పోలవరం డయా ఫ్రం వాల్‌ను గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు మార్చి, రివర్స్ టెండర్లు అంటూ ఇష్టానుసారం నిర్మించడంతో ఎందుకు పనికిరాకుండా పోయిందనీ, ఇప్పుడు దాన్ని పునర్ని ర్మాణం చేయాల్సి వచ్చిందన్నారు. అలాగే ఉప్పాడలో నిర్మించిన మత్స్యకారుల జెట్టీ కూడా డిజైన్ల లోపం కారణంగా పనికిరాకుండా పోయింది, దానికి మళ్లీ రూ.80 కోట్లు ఖర్చయ్యే పరిస్థితిని తీసుకొచ్చారని చెప్పారు. చేసిన పనికే ప్రజాధనాన్ని మళ్లీమళ్లీ ఖర్చు చేసేలా అప్పటి పాలకులు పని చేశారని వివరించారు.

ఉప్పాడ మత్స్యకారులతో 100 రోజుల ప్రణాళిక అమలు, భవిష్యత్తు కార్యాచరణ, ఆదాయం పెంపు అనే అంశాలపై బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తమిళనాడు, కేరళలో విజయవంతంగా అమలు అవుతున్న సముద్ర ఉత్పత్తులతో అదనపు ఆదాయం విధానాలను పరిశీలించేందుకు ఉప్పాడ నుంచి 60 మందితో ప్రత్యేక బృందాన్ని అక్కడకు పంపాలని నిర్ణయించారు. సమావేశంలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే యాక్షన్ ప్లాన్‌ను వారి సమక్షంలోనే పవన్ తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "మత్స్యకారులకు సమస్య వస్తే నాకు వచ్చినట్లే. మా ఇంట్లోని వారికి సమస్య వచ్చినట్లే భావిస్తాను. అదే భావనతో సమస్యను పరిష్కరిస్తా. ఈ విషయాన్ని అక్టోబరు 9న ఉప్పాడసెంటర్‌నుంచి చెప్పాను. ఇప్పుడు అదే మాటమీదఉన్నాను. సమస్య వస్తే రాజకీయాలకు అతీతంగా దాని పరి >>2

## వివేకా హత్య కేసు సునీత పిటీషన్‌పై 10న తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు3:** దివంగత వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో లోతైన విచారణ జరగాలని, లేదంటే అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉందని వైఎస్ సునీత తరఫు న్యాయవాది అన్నారు. తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ కుమార్తె వైఎస్ సునీత నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం నాంపల్లి సీబీఐ >>2

## దివ్యాంగులకు ఏడు వరాలు

**వారు అందరిలా హక్కులు, అవకాశాలు పొందాలి**

**కరుణ కుమారికి ప్రభుత్వం తరఫున ఇంటి నిర్మాణం, రూ. 15 లక్షలు, దీపికకు కూడా ఇల్లు, రూ. 10 లక్షల నజరానా**

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీబస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణమని సిఎం చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఎం చంద్రబాబు, మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. అలానే ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున సిఎం 7వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. శాప్‌ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, >>2



బుధవారం విజయవాడలో అంధ మహిళల ప్రపంచకప్‌లో ప్రతిభకనబరచిన కరుణ, దీపికలను అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

## లోక్‌భవన్‌గా రాజ్‌భవన్ పేరు మార్పు

**విజయవాడ, డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ నుండి అందిన ఆదేశాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ 'రాజ్ భవన్, ఆంధ్రప్రదేశ్' పేరును 'లోక్ భవన్, ఆంధ్రప్రదేశ్' గా మార్చడానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో రాజ్‌భవన్ దగ్గర పేరును మారుస్తున్నారు.

04-12pg2exHMNWJQE.qxd:04-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





ఉద్భవ్ వేడుకల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తున్న అరకు ప్రాంత విద్యార్థులు

# ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధికే 'ఉద్భవ్'

>> వారు. ఉద్భవ్2025 అంటే వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. చిన్నారులలోని ప్రతిభ, సృజనాత్మకతను బయటకి తీసే విశ్వాసం నింపాలనేదే లక్ష్యమన్నారు. కొత్త పరిచయాలు, కొత్త సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం ఈ ఉత్సవం వల్ల సాధ్యపడుతుందన్నారు. 405 ఇఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని మంత్రి రాణి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొనే వేదిక ఏపి కావడం సంతోషకరమన్నారు. 110 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఉద్భవ్ 2025 వేదికగా మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. వెనుకబడిన వర్గాలకు సీఎం నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. గిరిజన చిన్నారులు కూడా డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్ల వంటి గొప్ప చదువు చదవడమే కాకుండా మంచి పౌరులుగా నిలవాలన్నారు. గెలుపు ముఖ్యమే..కానీ ఓటమికి మాత్రం భయపడ కూడదంటూ ప్రసంగంతో స్ఫూర్తి నింపారు. 28 లక్షల మంది గిరిజనులున్న ఏపిలో ఉద్భవ్ 2025కు ఆతిథ్యమిస్తున్నందుకు గర్వపడుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వల్ల మనలోని వైవిధ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 740 ఇఎంఆర్ఎస్ లు ఉన్నాయన్నారు. 440 ఇఎంఆర్ఎస్ భవనాలను కేంద్రం నిర్మిస్తోందన్నారు. రాష్ట్రాలవారీగా గిరిజనుల జీవన వైవిధ్యం, సంస్కృతిని దేశవ్యాప్తంగా తెలిపే వేదికగా ఉద్భవ్2025 మారుతుందన్నారు. ఇటువంటి ఉత్సవాలలో సినీ ప్రముఖులను భాగస్వామ్యం చేస్తే మరింత బాగుంటుందన్నారు. 20 ప్రత్యేక బృందాలను నియమించి పోటీలకు తగిన వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు తగ్గ భోజన, వసతి సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అతిథుల ప్రసంగాల అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి, మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ హసన్ బాషా, సెన్స్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీవాత్సవ, తదితరులను సన్మానించారు. వేంకటేశుని విగ్రహాలను వారికి జ్ఞాపికలుగా బహూకరించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో ఉద్భవ్ఉత్సవాలను ముఖ్యఅతిథి కేంద్ర మంత్రి ఓరమ్, రాష్ట్రమంత్రి సంధ్యారాణి ప్రారంభించారు.

# సునీత పిటీషన్‌పై 10న తీర్పు

>> కోర్టులో విచారణ జరిగింది. అసలు నిందితులు తప్పించుకోకుండా ఈ కేసు విచారణ జరపాలని ఆమె కోరారు. సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ వేసేలా సీబీఐని ఆదేశించాలని కోరారు. దర్యాప్తు కొనసాగితే సంచలన విషయాలు వెలుగులోకి వస్తాయని కూడా సునీత అభిప్రాయపడ్డారు. దర్యాప్తు కొనసాగించే అవకాశం లేదని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 10న తీర్పును వెలువరించనుంది.

## ఇంటర్నెట్ సిసికెమెరాలను హ్యాక్‌చేసిన సైబర్ నేరగాళ్లు

**సియోల్, డిసెంబరు 3:** ఇళ్లల్లో, ఆఫీసులో సెక్యూరిటీ కోసం ఏర్పాటు చేసుకునే సిసి కెమెరాలను సైబర్ నేరస్తులు హ్యాక్ చేశారు. ఏకంగా 1.20 లక్షల సీసీ కెమెరాలను హ్యాక్ చేసి మహిళలు, దంపతులు ఏకాంతంగా ఉన్న వీడియో క్లిప్ లను సేకరించి పోర్న్ వీడియోలు తయారు చేశారు. వాటిని ఆన్ లైన్ లో అమ్మకానికి పెట్టారు. సౌత్ కొరియాలో వెలుగుచూసిన ఈ భారీ సైబర్ స్కామ్ తో అక్కడి ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఇంటర్నెట్ కనెక్టెడ్ సీసీ కెమెరాలు అమర్చుకున్న వారు జాగ్రత్తగా ఉండాలని, తరచుగా పాస్ వర్డ్‌లు మార్చాలని నిపుణులు సూచిస్తున్నారు. మిగతా వాటితో పోలిస్తే ఇంటర్నెట్ కనెక్టెడ్ సిసి కెమెరాల ధర చాలా తక్కువ. దీంతో చాలామంది వీటిని కొనుగోలు చేసి తమ ఇళ్లు, ఆఫీసుల్లో అమర్చుకుంటున్నారు.

# పుతిన్‌కు ఐదంచెల భద్రత

>> ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) మానిటరింగ్ వ్యవస్థలను మోహరించారు. సమాచారం ప్రకారం, ఇప్పటికే రష్యాకు చెందిన 48 మంది ఉన్నత స్థాయి భద్రతా సిబ్బంది ఢిల్లీకి చేరుకున్నారు. వారు ఢిల్లీ పోలీసులు, ఎన్ఎస్‌జి అధికారులతో కలిసి పుతిన్ ప్రయాణించే అన్ని మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. పుతిన్ భద్రతలో బయటి వలయాల్లో ఎన్ఎస్‌జి, ఢిల్లీ పోలీసులు ఉండగా, అంతర్గత వలయాల బాధ్యతను రష్యా అధ్యక్ష భద్రతా దళాలు చూసుకుంటాయి.

ప్రధాని మోడీతో ఉన్నప్పుడు, భారత స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) కమాండోలు కూడా ఈ భద్రతలో పాలుపంచుకుంటారు. ఈ పర్యటనలో మరో ప్రత్యేక ఆకర్షణ పుతిన్ వాడే అరస్ సెనాట్ అనే అత్యంత సురక్షితమైన లగ్జరీ కారు. దీనిని ప్రత్యేకంగా మాస్కో నుంచి భారత్‌కు తీసుకువస్తున్నారు. చక్రాలపై నడిచే కోటగా పిలిచే ఈ కారు పూర్తి ఆర్మర్డ్ వాహనం. పుతిన్ బస చేసే హోటల్‌తో పాటు ఆయన పర్యటించే రాజ్‌ఘాట్, హైదరాబాద్ హౌస్, భారత్ మండపం వంటి అన్ని ప్రదేశాలను భద్రతా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.

# 'ఉప్పాడ'కు శాశ్వత పరిష్కారం

>> ష్కారానికి ముందుకు వెళ్లేవాడిని. నాకు మీ సహకారం కావాలి. నన్ను శంకించకండి.. నేను మీ వాడిని. మిగతా పార్టీల నాయకుల్లా సమస్య వస్తే బూతులు తిట్టడం, గొడవలు పెట్టడం చేయను. పరిష్కారం వచ్చేలా పని చేస్తాను. దాని కోసం పరితపిస్తాను" అని పేర్కొన్నారు.

**కాలుష్యానికి మూలం తెలియాలి**

"సముద్రపు కాలుష్యం చాలా రకాలుగా ఉంటుంది. మత్స్యకారులు ఉప్పాడ తీరంలో కాలుష్య సమస్య నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే దీని మూలాలను శాస్త్రీయంగా వెతికేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఇప్పుడు డాక్టర్ జో కిజాకూడన్ బృందం రంగంలోకి దిగి ఉప్పాడ తీరంలో కాలుష్య సమస్యపై పూర్తిస్థాయి అధ్యయనం చేస్తుంది. దీని మూలాలు వెతికి, శాశ్వత పరిష్కారం వెతుకుదాం. మత్స్యకారులకు ఎలాంటి సమస్యా రాకుండా చూసుకునే బాధ్యతను నేను తీసుకుంటాను. పరిశోధన బృందానికి మత్స్యకారులు తగిన విధంగా సహకరించాలి. వారు తీర ప్రాంతంలో అంతా తిరిగి, సముద్రంలోకి వెళ్లి మరీ కాలుష్యానికి అసలు కారణాలను తెలుసుకుంటారు" అని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

**సమస్యను మర్చిపోలేదు**

"అక్టోబరు 9వ తేదీన ఉప్పాడ వేదికగా 100 రోజులు గడువు ఇవ్వాలని మత్స్యకారులను కోరాను. అప్పటి నుంచి నాతోపాటు నా కార్యాలయ అధికారులు దీనిపై కూలంకషంగా పని చేస్తున్నారు. సమస్య పరిష్కార దిశగా, మత్స్యకారులకు కొత్త భరోసా ఇచ్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. సమస్యను నేనెప్పుడూ మర్చిపోలేదు. మత్స్యకారులు మారుతున్న కాలంతో మరింత వేగంగా వారి బతుకులను బంగారుమయం చేసుకునేందుకు వివిధ రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు అవుతున్న పద్ధతులను అవలంబించాలి. దీనికోసం ఉప్పాడ మత్స్యకారులనుంచి ప్రత్యేకంగా బృందాలను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు పంపుతున్నాం. అక్కడి విధానాలను అవగతం చేసుకోవాలి. దానికి ప్రభుత్వం కూడా మీకు తగిన విధంగా సహకరిస్తుంది. అక్కడ పద్ధతులను క్షుణ్ణంగా తెలుసుకోవాలి. అదనపు ఆదాయ మార్గాల మీద దృష్టి సారించాలి. ఉప్పాడలోని 7200 మంది మత్స్యకారులు, 25,600 మంది వారి కుటుంబ సభ్యులకు జీవన భృతి రెట్టింపు అవ్వాలి అన్నదే లక్ష్యం" అని పవన్ అన్నారు.

## విమానం హైజాక్‌ను తప్పించిన పైలట్ సమయస్ఫూర్తి

**జుబా, (దక్షిణసూడాన్), డిసెంబరు 3:** దక్షిణ సూడాన్‌లో ఓ విమానం హైజాక్ ఉదంతం సుఖాంతమైంది. సాయుధుడైన హైజాకర్ విమానాన్ని మరో దేశానికి మళ్లించాలని ఒత్తిడి చేయగా, పైలట్ సమయస్ఫూర్తితో వ్యవహరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసి, నిందితుడిని అధికారులకు పట్టించారు. ఈ ఘటనలో సిబ్బందికి ఎలాంటి హాని జరగలేదు. రాజధాని జుబా నుంచి మైవుట్‌కు వైద్య సామగ్రితో సెస్నా గ్రాండ్ కారవాన్ విమానం బయలుదేరింది. టేకాఫ్‌కు ముందే యాసిర్ మహమ్మద్ యూసఫ్ అనే వ్యక్తి తుపాకీతో విమానంలోకి ప్రవేశించి, వెనుక క్యాబిన్‌లో దాక్కున్నాడు. విమానం గాల్లోకి లేచిన తర్వాత బయటకు వచ్చి, దానిని ఆఫ్రికా దేశమైన చాద్‌కు మళ్లించాలని పైలట్‌ను బెదిరించాడు.

ఈ అనూహ్య పరిణామంతో పైలట్ ఏమాత్రం కంగారు పడకుండా చాకచక్యంగా వ్యవహరించాడు. విమానంలో ఇంధనం అయిపోతోందని, చాద్‌కు వెళ్లాలంటే సమీపంలోని వావు నగరంలో ఇంధనం నింపుకోవాలని హైజాకర్‌ను నమ్మించాడు. అదే సమయంలో రహస్యంగా అధికారులకు సమాచారం అందించాడు. విమానం వావులో ల్యాండ్ అవగానే, భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనను దక్షిణ సూడాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, పరిస్థితిని అదుపులోకి తెచ్చామని తెలిపింది. హైజాక్‌కు గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణ సూడాన్‌లో ఇలాంటి ఘటనలు చాలా అరుదు కావడంతో ఈ సంఘటన తీవ్ర కలకలం రేపింది.



బుధవారం విజయవాడలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన గౌతమ్ అదాని

# సిఎం చంద్రబాబును కలిసిన గౌతమ్ అదాని

**విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అదాని గ్రూపు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రానున్న రోజుల్లో పెట్టబోయే పెట్టుబడులపై ఈ సమావేశంలో చర్చించారు.

# ఎడతెరిపిలేని వాన

>> ప్రధాన రహదారిపై చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంకటాచలం నుంచి వేదాయపాలెం సెంటర్ వరకు నేషనల్ హైవే నిండా వరద నీరు చేరింది. దీంతో గంటల కొలది ట్రాఫిక్ జామై వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడక్కడ కొన్నివాహనాలు మరమ్మతులకు గురికావడంతో వాహన రాకపోకలు ఆగిపోయాయి. ఆత్మకూరు బస్టాండు, విఆర్సి, మాగుంట లేఔట్ తదితర అండర్ బ్రిడ్జిల నిండా నీరు చేరినా, ముందస్తు ప్రణాళికలతో మోటార్లతో నీటిని తోడి వేయడంతో వాహనాల రాక పోకలు కొనసాగాయి. మాగుంట లేఔట్ ప్రధాన రహదారిపై మోకాలిలోతు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. మినీ బైపాస్ కూడా వరద నీటిలో చిక్కుకొని ప్రజలు, వాహనదారులు అవస్థలు పడ్డారు. ఏది ఏమైనా నెల్లూరు నగరం గుండా ప్రవహించే పంట కాలువలు కొంత భాగం ఆక్రమణకు గురికావడం, మరి కొంత భాగంలో కాలువల వైశాల్యాన్ని తగ్గించడంతో ముంపు అనివార్య మవుతుంది.

## తీవ్ర అల్పపీడనంగా బలహీన పడిన వాయుగుండం

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతీ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా బలహీన పడినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఆ సంస్థ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దీని ప్రభావంతో గురువారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయుగుండం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి.

ఈ నెల 2న ఉదయం 8.30 గంటల నుంచి 3న ఉదయం 8.30 గంటల వరకు తిరుపతి, నెల్లూరుజిల్లాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి..తిరుపతి జిల్లా వాకాడులో 281.4మిల్లీ మీటర్లు, చిట్టమూరులో 226.7, కోటలో 189.3, దొరవారిసత్రంలో 124.9, ఓజిలిలో 116.4, నాయుడుపేటలో 106.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలో 247.5మిల్లీ మీటర్లు,మనుబోలులో 145.3, నెల్లూరు రూరల్‌లో 112.5, ముత్తుకూరులో 106.9మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు తిరుపతి జిల్లా తొట్టంబేడులో 47.2 మిల్లీ మీటర్లు, నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో 37.5 మిల్లీమీటర్లు, తిరుపతి జిల్లా మన్నారుపోలూరులో 32.7 మిల్లీ మీటర్లు, చిత్తూరు జిల్లా నింద్రలో 30 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# దివ్యాంగులకు ఏడు వరాలు

>> టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ:**

బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజ్‌తో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో దివ్యాంగ్ భవన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇటీవలే అంధుల ప్రపంచకప్ గెలిచిన జట్టు కెప్టెన్ దీపికతో పాటు పాడేరుకు చెందిన కరుణకుమారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటించారు. ఇల్లు కట్టిస్తామని చెప్పారు. కరుణకుమారి కోచ్, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డికి కూడా ఆర్థిక సాయం ప్రకటించారు. వీరికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున 10 లక్షల పురస్కారం అందించారు. కరుణకుమారికి 5 లక్షల బహుమతి, కుమారి దీపిక, అర్జున అవార్డు గ్రహీత అజయ్‌కుమార్ రెడ్డికి బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ తరపున 1 లక్ష పురస్కారం అందించారు.కరుణ కుమారి, దీపిక జాతి గర్వపడేలా క్రికెట్ కప్ పోటీల్లో రాణించి స్ఫూర్తిని నింపారు... వారికి మనస్ఫూర్తిగా అభినందనలు. ఈ కార్యక్రమం ద్వారా వారికి అండగా ఉండటమే కాదు..పూర్తిగా ప్రోత్సాహించాలిజదివ్యాంగులు ఎప్పుడూ బలహీనులు కాదు... వారు విభిన్న ప్రతిభావంతులు.విభిన్న ప్రతిభావంతులకు కొంచెం మద్దతిస్తే విజయం సాధించగలరు.విల్ పవర్, పట్టుదల, శక్తి విభిన్న ప్రతిభావంతులకు ఉంది. పట్టుదలకు దివ్యాంగులు చిరునామాగా ఉంటారు. సమాజంలో అందరిలాగా దివ్యాంగులకు అవకాశాలు, హక్కులు, గౌరవం పొందాలి. అనుకూలమై సమాజాన్ని నిర్మించాలనే థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. దివ్యాంగుల ఎదుగుదలకు ఉన్న అడ్డంకులు తొలగిస్తూ అవసరమైన విధానాలు రూపొందిస్తున్నాం.

దివ్యాంగులకు అండగా ఉన్నది మా ప్రభుత్వమే. మొదట ఎన్టీఆర్ రూ.35 పింఛను ఇచ్చారు. తర్వాత 2014లో సీఎం అవ్వగానే దివ్యాంగుల పింఛను రూ.3000 చేశాం. 2024లో మళ్లీ రూ.6,000కు పెంచాం.దేశంలో ఎక్కడా రూ.6 వేలు పెన్షన్ ఇవ్వడం లేదు. ఇదీ దివ్యాంగుల పట్ల మా ప్రభుత్వానికి ఉండే అభిమానం, ప్రేమ. రాష్ట్రంలో 7.68 లక్షల మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ.470కోట్లు, ఏడాదికి రూ.6వేలకోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నారు, దివ్యాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్ మెంట్ డ్రైవ్‌ను పొడిగిస్తున్నాం. దివ్యాంగులు నడవడానికి మోటార్ వాహనాలు ఇస్తున్నాం.

ఈ ఏడాది 1800 వాహనాలను దివ్యాంగులకు ఇస్తున్నాం.వీటితో పాటు వీల్ చైర్లు ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు దాదాపు 14 వేల మందికి వివిధ పంపిణీ చేశామన్నానేజగత పాలకుల అస్తవ్యస్థ విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా ఛిన్నాభిన్నం అయినా దివ్యాంగులను ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. వైకల్యం విజయానికి అడ్డం కాదని కరుణ కుమారి, దీపిక, అజయ్ కుమార్ రెడ్డి నిరూపించారన్నారు.అల్లూరి జిల్లాకు చెందిన కరుణ కుమారి.ఎంతో ప్రేరణతో ఉండేది. కేవలం శబ్దంతోనే క్రికెట్ నేర్చుకుంది.ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా కప్పుతో ఇంటికి వస్తానని తండ్రికి మాట ఇచ్చి అవార్డుతో ఇంటికి వచ్చి మాట నిలబెట్టుకుంది.ఇందుకు అజయ్ కుమార్ రెడ్డి ట్రైనింగ్ ఇచ్చారు.తీవ్రమైన దృష్టిలోపం ఉన్నా ప్రతిభలో వెనకబడలేదు. 42 పరుగులు చేసి దేశానికి కప్ రావడంలో కీలకంగా వ్యవహరించారు. ఆమెను చూసి నాకు తృప్తి కలిగింది. ఆధునిక వసతులతో ఉన్న పాఠశాలలో ఆడుకోలేదు... ప్రభుత్వ స్కూల్లో చదవుకుని ప్రపంచ కప్ గెలిచినందుకు గర్వపడుతున్నా. ఇది అందరికీ స్ఫూర్తి కావాలన్నారు.

# సాగు మేలుకు పంచసూత్రాలు

>> కారణం. కరువు ఎక్కువగాఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం"అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం**

"రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీఓరియేంటేషన్ చేస్తాం. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు పురుగు పట్టకుండా కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారు" అని సీఎం తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం పదిలం**

"టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్‌కు వెళితే ఆదాయం పెరుగుతుంది. నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు పెడుతున్నాం. రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారునికి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నాం. సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయి. ఎడారిలో పండే ఖర్జూరాలనూ వాళ్లు పండిస్తున్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలి. డైరీ, పౌల్ట్రీ... మీట్‌లో రూ.2 లక్షల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. హార్టికల్చర్‌లో రూ.లక్షా 85 వేల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. చేపలు, రొయ్యల సాగుతో రూ.లక్షా 45 వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కేవలం రూ.50 వేల ఆదాయమే వస్తుంది" అని సిఎం చంద్రబాబు వివరించారు.

**గత పాలకులు ఖజానా ఖాళీ చేశారు**

"గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో మనం చూశాం. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. ఖజానా ఖాళీ చేశాడు. కనీసం అప్పు దొరకని పరిస్థితి. తాము దక్కించుకోవాల్సిన భూమిని దక్కించుకోలేకపోతే... ఆ భూములను లిటిగేషన్లో పెట్టేవారు. అలాంటి భూములను 22ఎ జాబితాలో చేర్చేవారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అద్భుత విజయం అందించారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం. సూపర్ సిక్స్‌తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. కరెంటు ఛార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నాం. వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే ప్రాజెక్టును తీసుకొచ్చాం" అని చంద్రబాబు తెలిపారు.

**విమర్శలు సహజమే**

పాలనలో సంస్కరణలు తీసుకొస్తున్న క్రమంలో అడ్డంకులు సహజం. నాడు నేను ఐటీని ప్రోత్సహించినప్పుడు విమర్శలు చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు హేళన చేశారు. కానీ నేడు వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు కట్టుబడి ఉన్నాం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

04-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణపక్షం
చతుర్దశి ఉ.8.37 ○పౌర్ణమి తె.4.44
కృత్తిక మ.2.54,జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : రా.4.49-6.12
దు.ఉ.10.07-10.52, 2) మ.2.36-3.21
శుభసమయం : ఉ.11.00-11.45
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరిస్తుంది. వెనువెంటనే పూర్తవుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** అనుకున్న పనులు వాయిదా పద్ధతులలో సాగుతాయి. సోదరుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఎవరికీ సర్దిచెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది.

**కర్కాటకం :** దైవం మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు పరుస్తారు. ఎదుటి వారు చెప్పే ఆసాంతం వినండి.

**సింహం:** సాధ్యమైనంత వరకు పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. వ్యవహారాలలో స్తబ్దత చోటు చేసుకుంటుంది.

**కన్య :** విపక్ష చేస్తున్న విమర్శలను ఎదుర్కొనడానికి కావలసిన ధైర్యసాహసాలను కలిగి ఉంటారు. వాహన సౌలభ్యం కలదు.

**తుల :** మానసిక వత్తిడి అధికమవుతుంది. సెంటిమెంటు వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు అవసరం.ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** స్త్రీలతో విభేదాలు ఏర్పడనంత వరకు చెప్పుకోదగిన ఇబ్బందు లేని చోటు చేసుకోవు. సన్నిహిత కలయిక. ఉద్యోగాలలో పదోన్నతులు.

**ధనుస్సు:** తొందరపాటు మాటలు, పరుష సంభాషణలు తగాదాలు లభించవు. అర్థం లేని ఆలోచనలు కొనసాగుతాయి. ధనలాభం.

**మకరం:** ఋణం చేయడం, ఋణం ఇవ్వడం రెండు కలిసిరావు. ఎంతో సాధించాలని తపన పడతారు. సమస్యలు పరిష్కారాన్ని కాలానికి వదిలివేస్తారు.

**కుంభం:** సినీ, కళారంగాలలోని వారు, వస్త్ర వ్యాపారస్తులు జాగరూకతతో మెలగవలసి ఉంటుంది.

**మీనం:** ఆస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. మానసిక ప్రశాంత పొందుతారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. బంధువుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారీ ఎన్‌కౌంటర్

>> యని బస్తర్ ఐజి పట్టులింగం సుందర్ రాజ్, బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. కాల్పుల ప్రదేశంలో 303 రైఫిల్, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, ఇతర ఆయుధ సామాగ్రిని భారీగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మృతదేహాల గుర్తింపు పూర్తికాలేదని శోధన పూర్తి అయ్యాక మరింత సమాచారం తెలియజేస్తామని అన్నారు.

# ఎపిపిఎస్సీ 21 పరీక్షల షెడ్యూల్ విడుదల

>> లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆయా తేదీల్లో పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది.తాజా షెడ్యూల్ ప్రకారం అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్షలు జనవరి 27వ తేదీ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకూ పేపర్ 1, 28వ తేదీ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకూ పేపర్ 2 నిర్వహిస్తారు. అలాగే ఏపీ గ్రౌండ్ వాటర్ సబార్డినేట్ సర్వీస్ టెక్నికల్ అసిస్టెంట్ జియో ఫిజిక్స్ పరీక్షను జనవరి 27వ తేదీ ఉదయం పేపర్ 1, 28వ తేదీ మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహిస్తారు. ఎపి ఇంటర్ ఎడ్యుకేషన్‌లో లైబ్రేరియన్ సైన్స్ జూనియర్ లెక్చరర్ పరీక్ష కూడా జనవరి 27వ తేదీ ఉదయం పేపర్ 1, 28వ తేదీ మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహిస్తారు. ఎపి బిసి వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టు పరీక్షలు జనవరి 27న ఉదయం పేపర్ 1, 28న మధ్యాహ్నం పేపర్ 2 ఉంటాయి. ఆర్‌డబ్లూ ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుకు కూడా జనవరి 27న ఉదయం పేపర్ 1, 28న మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహిస్తారు. ఎపి హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుకు జనవరి 27న ఉదయం పేపర్ 1, జనవరి 28న ఉదయం జనరల్ ఇంగ్లీష్ తెలుగు క్వాలిఫైయింగ్ టెస్ట్, 29న మధ్యాహ్నం పేపర్ 1, 30న ఉదయం పేపర్ 2 పరీక్షలు నిర్వహిస్తారు.

# 'సిట్'వలలో ముంబయి బులియన్ వ్యాపారి

>> డాన్లలో ఒకరైన చాముండ బులియన్ యజమాని చేతన్‌కుమార్ జస్‌రాజ్ నన్ను పిలిచి హైదరాబాద్ నుంచి రూ.100 కోట్లు వస్తాయి.. ఆర్వోసీలో మేనేజ్ చేసి షెల్ కంపెనీలు సృష్టించి కెవైసి ద్వారా బ్యాంకు ఖాతాలు తెరిపించాలని అడిగారు.. కమీషన్ మాట్లాడుకుని నేను 30 కంపెనీల పేర్లు, ఖాతాల వివరాలు చేతన్‌కుమార్‌కు అందజేశాను.. తర్వాత ఆదాన్, లీలా, ఎస్‌పివై ఖాతాల నుంచి నా పరిధిలో ఉన్న నాలుగు బ్యాంకు ఖాతాలకు రూ.78 కోట్లు వచ్చాయి.. నకిలీ ఇన్వాయిస్‌లు, ఫేక్ జిఎస్‌టీతో కొంత, బులియన్ ద్వారా బంగారం కొనుగోలు చేసినట్లు మరికొంత వైట్‌గా మార్చేసి కమీషన్ పోను మిగతా సొమ్ము తిరిగి చెల్లించా' అని చోక్రావెల్లడించాడు. దీంతో సిట్ అధికారులు చేతన్‌కుమార్‌కు ఫోన్ చేసి చోక్రాతో కలిపి ప్రశ్నించాల్సి ఉందని, విజయవాడకు రమ్మని పిలిచారు.తనకు ఆరోగ్యం బాగాలేదంటూ తన తమ్ముడు రోణక్ కుమార్‌ను పంపాడు. మంగళవారం ఉదయం సిట్ కార్యాలయానికి వచ్చిన రోణక్‌ను అధికారులు చోక్రాతోకలిపి సాయంత్రం వరకు విచారించారు. అతడు చెబుతున్న విషయాలేవీ తనకు తెలియవని, అంతా తన అన్నే చూసుకుంటాడని రోణక్ చెప్పడంతో.. 'చేతన్‌ను బుధవారంరమ్మను.. ముగ్గురినీ కలిపి ప్రశ్నిస్తాం' అంటూ సిట్ అధికారులు సూచించారు. ఫోన్లో ఈవిషయం చెబుతానని, హాల్లో ఉంటానని చెప్పిన రోణక్ అక్కడినుంచి తప్పించుకున్నాడు. గన్నవరం విమానాశ్రయానికిపరారయ్యాడు. ముంబై విమానం ఎక్కేందుకు బోర్డింగ్‌పాస్‌తో సిద్ధంగాఉన్న రోణక్‌ను సిట్ అధికారులు అదుపులోకితీసుకున్నారు. ఈ కేసులో పూనాభాయ్ సోదరులిద్దరినీ నిందితులుగా చేర్చారు. అతడిని ఏ50గా, చేతన్‌కుమార్‌ను ఏ51గా పేర్కొంటూ ఏసీబీ కోర్టుకు సమాచారం కూడా ఇచ్చారు. దీంతో ఈ కుంభకోణం కేసులోని నిందితుల సంఖ్య 51కి చేరింది.

# రైల్వే పోక్సో కేసులో నిందితుడికి జీవితశిక్ష

**కడప,డిసెంబరు3, ప్రభాతవార్త:** ఆరుసంవత్సరాల క్రిందట తిరుపతి-నిజాముద్దీన్ రాయలసీమ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌రైల్లో జరిగిన ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం కేసులో కడప ఫోక్సో కోర్టులో నిందితుడికి జీవితకాలం జైలుశిక్ష, 10వేల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అంతేగాక బాధితురాలికి 10.50లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ గుంతకల్లు డిఆర్ఎంకు ఆదేశించారు. 2019వ సంవత్సరంలో రైల్లో ఎనిమిదేళ్ల బాలికపై కడపటౌన్‌కు చెందిన గాలిరామ్‌ప్రసాద్‌రెడ్డిఅనే ప్రసాద్‌రెడ్డి(28) రైలు బోగీ బాత్‌రూమ్‌లో అత్యాచారం చేశాడు. అప్పట్లో ఈ కేసును కడప రైల్వేపోలీస్‌లు నమోదు చేశారు. ఫిర్యాదుదారుల కేసు నమోదు చేసిన కడప జీఆర్‌పి పోలీస్ డిఎస్పీ రమేశ్ (ప్రస్తుతం రిటైర్డ్)దర్యాప్తు చేశారు. దీనిపై పిపిలు కొమ్మినేని వేణుగోపాల్, అప్పటి పిపి రామసుబ్బారెడ్డి ఈ కేసు వాదించారు. సాక్ష్యాధారాలతో కోర్టుకు సమర్పించడంతో నిందితుడికి జీవితకాలం జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో కడప రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎం.నాగరాజునాయక్ చొరవతీసుకున్నారు.

04-12Pg3exHMNWJQEKLT.qxd:04-12Pg3exHMNWJQEKLT.qxd 1/1/02 6:44 AM Page 1



# అగ్రిగోల్డ్ బాధితుల ఆగ్రహం



## యాజమాన్యం కుట్రలను తిప్పికొట్టాలి - అగ్రి ఆస్తుల వేలంను వేగవంతం చేయాలి - సిఎం చంద్రబాబు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలి - ఒక్క బాధితుడు మరణించినా ఆ బాధ్యత ప్రభుత్వానిదే:ముప్పాళ్ల నాగేశ్వరరావు

**విజయవాడ, ప్రభాతవార్త డిసెంబర్ 03:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన బాధితులు బుధవారం విజయవాడలోని రైల్వేస్టేషన్ నుండి ధర్నాచౌక్ వరకు ఆవేదన యాత్రను చేపట్టారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఈవి నాయుడు అధ్యక్షతన అవేదన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సమస్యపై పట్టువీడకుండా వేలాదిమంది పోరాటపటిమంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో కొంతమేరకు విజయం సాధించుకున్నామని దీంతో దాదాపుగా 10,4300మందికి రూ 10వేలు, రూ 20వేలు బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. పలు ఇబ్బందులను తట్టుకోలే దాదాపుగా 1100మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, అందులో దాదాపుగా 127మందికి ఎటువంటి రిపోర్టులు లేకుండా పరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. కంపెనీలో పెద్దమొత్తంలో డిపాజిట్ చేసినవారు దాదాపుగా 10లక్షలకు పైగా ఉన్నారని వారికి న్యాయం జరిగేవరకు ఈ పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. సమస్యను అధిగమించేందుకు చావోరేవో తేల్చుకునే వరకు వెనకడుగు వేయకుండా పోరాడాలని హితవు పలికారు. కొంతమంది కంపెనీ యాజమాన్యం భక్తులు ఉండి సమస్యను తప్పుదారి పట్టిస్తున్నారని వారి విజ్ఞతకే వదిలేద్దామని అన్నారు. పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరించే వరకు దాదాపుగా 12 సంవత్సరాల నుండి పలు విధాలుగా ఉద్యమాలు చేపడుతున్నామని, ఇలాంటి ఉద్యమం ఇప్పటివరకు దేశంలోనే జరగలేదని స్పష్టం చేశారు. . పోరాట ఫలితంగా సంస్థకు సంబంధించిన 14వేల ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న నేపధ్యంలో ఈ ఆస్తిని మ్యూటివేషన్ చేయకుండా కోర్టులో కేసులు వేసి కంపెనీ యాజమాన్యం అడ్డుకుంటుందని, యాజమాన్యం ఆటలను సాగనివ్వమని తీవ్రంగా తిప్పికొడతామని హెచ్చరించారు. కొంతమంది ఎంతోమంది ప్రలోభాలకు గురిచేసిన అగ్రిగోల్డ్ బాధితుల పక్షంగా అసోసియేషన్ నిలబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. సీఐడీలో నిజాయితీ గల అధికారులు బాధితులకు న్యాయం చేయాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. బాధితుల పక్షంగా నిలబడిన అసోసియేషన్‌తో ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. కస్టమర్లను, ఏజెంటులను ఇప్పటికీ మోసం చేస్తున్న సంస్థ యాజమాన్యం అవ్వా వెంకట రామారావు, అవ్వా వెంకట శేషు నారాయణను ఇతర ప్రతినిధుల ఇల్లును ముట్టించాలని పిలుపునిచ్చారు. బాధితల ఆవేదనను ప్రభుత్వం అర్ధం చేసుకుని సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆస్తులను వేలం వేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. బాధితుల్లో ఏ ఒక్కరు మరణించిన ఆ బాధ్యత ప్రభుత్వానేదని అన్నారు. అధికారంలో లేనప్పుడు పవన్ కళ్యాణ్ అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశమై న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన ఎటువంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కన్నా ప్రపంచంలోని కోటీశ్వరుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని కార్పొరేట్ చంద్రబాబుగా పిలిచే పిరిస్థితి వచ్చిందన్నారు. సమస్య పరిష్కారానికి రాబోయే రోజుల్లో బాధితులను కూడగట్టుకుని 10వేల మంది వంట వార్పు కార్యక్రమాన్ని చేపడతామని పిలుపునిచ్చారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన అర్ధం చేసుకుని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి తిరుపతిరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలు పోరాటడం చేస్తూ ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యక్షంగా ఇద్దరితోను, పరోక్షంగా ఒకరితో సాధ్యమవుతోందని తెలిపారు. ఉద్యమాన్ని ఆస్తులను స్వాధీనం చేసుకునే స్థాయికి తీసుకువచ్చామని సీఐడి అధికారులు బాధితుల పక్షంగా పనిచేస్తున్నారని కితాపు ఇచ్చారు. బాధితులను ఇబ్బందిపెడుతున్న యాజమాన్యానికి ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని పేర్కొన్నారు.

పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంస్థ చేసిన అన్యాయంతో పిల్లలు చదువులు, వివాహాలు చేసుకునే పరిస్థితి లేదని దీంతో తీవ్ర ఆందోళన చెంది ఆత్మహత్య శరణ్యం అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## ఉద్యోగులకు సంతృప్తికరంగా బ్రహ్మోత్సవ బహుమానం విడుదల

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై ఈ ఏడాది సెప్టెంబర్–అక్టోబర్‌లో జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో విశేషసేవలందించిన ఉద్యోగులకు మంజూరుచేసే బ్రహ్మోత్సవ బహుమానం విడుదలకు ప్రభుత్వం అనుమతించింది. అక్టోబర్‌లో జరిగిన టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోశాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానంగా,స్థానిక సిబ్బందికి అదనంగా 10శాతం మంజూరుకు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒఅనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిర్ణయించి గత బోర్డు సమావేశంలో ఆమోదించిన విషయం విదితమే. తదుపరి ప్రభుత్వం నుండి ఆర్థిక ఆమోదానికి చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీంతో ఉద్యోగులు ఎదురుచూస్తున్న బ్రహ్మోత్సవ బహుమానం నూతన ఆంగ్ల సంవత్సరంలో శుభవార్తగా ,ప్రత్యేక కానుకగా 15,400 రూపాయలతోబాటు అదనంగా 1,540రూపాయలు శాశ్వత ఉద్యోగులకు, 7,535రూపాయలు బహుమానంతో బాటు అదనంగా 774రూపాయలు అందుకోనున్నారు. టిటిడిలో 6,200మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరేగాక పలు ఏజెన్సీల ద్వారా ,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో 12వేలమంది వరకు సేవలందిస్తున్నారు. వీరందరికీ జనవరినెల జీతంతో బ్రహ్మోత్సవ బహుమానం కూడా అదనంగా విడుదలకానుంది. ఇప్పటికే ఉద్యోగులకు బ్రహ్మోత్సవాల కానుకగా ఒక కళ్యాణం లడ్డూ, ఒక వడ బహుమానంగా టిటిడి అందజేసింది.

## 'దిత్వా' తుఫాన్‌తో తిరుమలలో కుంభవృష్టి

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ ప్రభావంతో బుధవారం ఉదయం నుండి చిరుజల్లులతో పలకరించిన వర్షం సాయంత్రం గంటపాటు కుండపోతవాన కురిసంది. ఉన్నఫళంగా ఒక్కసారిగా బలమైన వర్షంతో భక్తులు పరుగులు తీశారు. గత నాలుగురోజులుగా దిత్వా ప్రభావంతో జడివాన కురుస్తోంది. బుధవారం సాయంత్రం కుండపోత వానతో ఓ వైపు జోరువర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. వర్షంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణ శాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళుతొక్కుతూ ప్రవహిస్తున్నాయి.



## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని న్యాయ మూర్తులు తెలిపారు. బుధవారం ఉదయం నైవేద్యాల విరామ సమయంలో జస్టిస్ ఇవి వేణు గోపాల్, జస్టిస్ జి.ప్రవీణ్‌కుమార్‌లు కుటుంబంతో కలసి ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలందరికీ శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం ఏసిబి రాయలసీమ జోన్ జెడి ఇజి అశోక్‌కుమార్, భారత్ బయోటెక్ ఎండి డాక్టర్ కృష్ణ ఎల్లా, సుచిత్ర ఎల్లా, సినీనటుడు సుధాకర్‌కోమల, తమిళన నటుడు జయంరవి, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ వేర్వేరుగా విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు 5వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌తో మాట్లాడే అవకాశం కలుగుతుంది.



# వైకుంఠదర్శనాలకు పారదర్శకంగా టోకెన్లు జారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం 'వైకుంఠద్వార"దర్శన విధానంలో గతంకంటే భిన్నంగా ఈ ఏడాది టిటిడి బోర్డు అమలుచేసిన ఆన్‌లైన్ ఇడిప్ విధానంలో తొలిమూడురోజులకు పారదర్శకంగా టోకెన్లు జారీచేసింది. 24లక్షలమంది వరకు భక్తులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక,మహారాష్ట్రలనుండి ఆన్‌లైన్‌లో టిటిడి వెబ్‌సైట్, ఈ మెయిల్, ఏపి ప్రభుత్వవాట్సాప్‌ద్వారా ఆధార్‌కార్డు,మొబైల్‌నంబర్‌తో రిజిష్టర్ చేసుకున్నారు. వారిలో 1.76లక్షలమందికి దేవదేవుని ఆశీస్సులందాయి. వారంతా ఇడిప్‌లో ఉచిత దర్శన టోకెన్లు మెసేజ్ అందుకున్నారు. అలాంటి వారిలో అత్యధికంగా 12,099మంది భక్తులు వెంకట్, శ్రీనివాస్, లక్ష్మి,పద్మావతి, పద్మ అనే పేర్లున్న వారు ఉండటం విశేషమని టిటిడి ఐటి వర్గాల సమాచారం.అయితే ఇ డిప్ టోకెన్లు అందుకున్నభక్తుల్లో తమిళనాడు, తెలంగాణ ప్రాంతవాసులే కొంతవరకు అదికంగా ఉన్నారనేది టిటిడి విడుదల చేసిన జాబితాలో తెలుస్తోంది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్,కర్నాటక ప్రాంత భక్తులు. ఈ ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1కి గాను ఆన్‌లైన్‌లో ఇ డిప్‌ద్వారా టోకన్లు జారీ చేసేశారు.ఆ మూడురోజులు ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తేనే వైకుంఠ దర్శనం కల్పిస్తారు. పూర్తిగా విఐపి బ్రేక్,అన్ని దర్శనాలు రద్దుచేసిన విషయం తెలిసిందే. అలాగే తిరుమల,తిరుపతి,రేణిగుంట,చంద్రగిరి ప్రాంత వాసులకు జనవరి 6,7,8తేదీల దర్శనాల టోకెన్లుకు ఈనెల 10న ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు 5వేలమందికి దర్శనభాగ్యం కలుగుతుంది. మొత్తం 182 గంటల్లో 164గంటలు సామాన్యభక్తులకు దర్శనం కల్పించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేయిస్తున్నారు. జనవరి 2నుండి 8వరకు ఎస్ఇడి రోజుకు 15వేల టిక్కెట్లు, శ్రీవాణి రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో జారీచేస్తారు. భక్తులు టిటిడి సూచనలు పాటించి ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని ఇప్పటికే ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు పూర్తిగా ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకున్నా సాధారణ సర్వదర్శనంలో వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ నుండి సామాన్యభక్తులను అనుమతించనున్నారు.

## దివ్యాంగులకు జ్ఞాపికలు అందించిన డిసిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 03:** విజయవాడ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులు గోగన ఆదిశేషు, శెట్టివారి రఘులతో ముచ్చటించారు. మార్కాపురానికి చెందిన రఘు, బాపట్లకు చెందిన ఆది శేషుల జీవనం, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్తున్న దివ్యాంగుల జీవితాలు ఎందరికో స్ఫూర్తిగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వారిద్దరికీ జ్ఞాపికలు అందించారు. వారిద్దరూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛను మొత్తాన్ని పెంచడం మూలంగా తమ జీవనానికి ఒక వెసులుబాటు దొరికింద్ధి అని చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.

## అన్ని జిల్లాల్లో స్పోర్ట్స్ అకాడమీలను పునఃప్రారంభిస్తాం : శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతి నిధి:** వచ్చే ఏడాది జూన్ నాటికి అన్ని జిల్లాల్లో స్పోర్ట్స్ అకాడమీలను పునః:ప్రారంభిస్తామని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ. అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఇండోర్ స్టేడియం పూర్తిగా పరిశీలించామని, వాటిని పూర్తి స్థాయిలో క్రీడాకారులకు ఉపయోగ పడేలా సిద్ధం చేస్తామని తెలిపారు. అల్లూరి సీతా రామరాజు స్టేడియంలో మూడు లేయర్ల సింథటిక్ ట్రాక్ నిర్మిస్తామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన డిఎస్‌సిలో 81 మందికి స్పోర్ట్స్ కోటాలో పిఇటిలు, పీడీలుగా ఉద్యోగాలు వచ్చినట్లు తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లకు చెక్ పెట్టే విధంగా ఆధార్ అనుసంధానంతో క్రీడాయాప్ తీసుకొస్తామని తెలిపారు. నేషనల్, జోనల్, యూనివర్సిటీ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడా కారులు ఆ యాప్‌లో నమోదు చేసుకుంటే వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. అమరావతి, తిరుపతి, రాజమండ్రి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, అనంతపురం ప్రాంతాలను స్పోర్ట్స్ హబ్‌లుగా తయారు చేయనున్నామని, ప్రతి జిల్లాలో స్థానికంగా ఎక్కువ ప్రాచుర్యం పొందిన నాలుగు క్రీడలను ఎంపిక చేసి వాటి అభివృద్ధికి పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. జనవరి నాటికి రూ. ఐదు కోట్ల రూపాయలతో అన్ని జిల్లాలకు క్రీడా పరికరాలు అందిస్తామని, త్వరలోనే కోచ్‌ల నియామకాలు చేపడతామని తెలిపారు.

## కల్తీనెయ్యి కేసులో కరీముల్లకోసం సిట్ గాలింపు

### - టిటిడి మాజీ అధికారులను విచారణ దిశగా చర్యలు



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో సిబిఐ సిట్ అధికారులు చేస్తున్న లోతైన దర్యాప్తులో భాగంగా త్వరలో మూడోఛార్జిషీట్ దాఖలుకు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం రెండుమూడురోజుల్లో టిటిడి మాజీ అధికారులను కొందరిని, ఇదే కేసులో కీలకమైన పరారీలో ఉన్న వినయ్‌చావ్డా ప్రతినిధి కరీముల్లకోసం సిట్ అధికారులు గాలిస్తున్నారు. ఆయన ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు. గత వారంలో నెల్లూరు ఏసిబి కోర్టులో సిట్ అధికారులు దాఖలుచేసిన మెమోతో ఏడుమంది టిటిడి అధికారులపై కల్తీనెయ్యికేసు నమోదైన విషయం విదితమే. కల్తీనెయ్యి బాగోతంలో టిటిడి మార్కెటింగ్ విభాగం మాజీ జిఎం సుబ్రమణ్యంను సిట్ రిమాండ్‌కు పంపింది. ఆయన రిమాండ్ రిపోర్టుతో టిటిడి మార్కెటింగ్ విభాగం జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకట అనిల్‌కుమార్, మాజీ డిప్యూటీ ఇఒ వెంకట్‌నటేశ్‌బాబు, మాజీ జిఎంలు, ఎస్ఇ, ఇఇలు ,గోశాల మాజీడైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి(ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్న)లపై 274,275,316(5), 318(4),61(2),299 రెడ్‌విత్ 3(5)బిఎన్ఎస్ 51,59 సెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేశారు. ఈవారంలో వీరిలో కొందరిని సిట్ విచారణకు పిలిచే సమాచారం ఉందనేది తెలుస్తోంది. అరెస్ట్‌లకు కూడా రంగం సిద్ధంచేసు కుంటున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును డిసెంబర్ 15కి తుదిదశకు తీసుకురావాలని భావిస్తున్న సిట్ మరింత వేగం పెంచింది. 2019-2024 సంవత్సరాల్లో టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళ విభాగం,డెయిరీ విభాగంకు సంబంధించి కల్తీనెయ్యిలో కీలకమనేది కూడా సిట్ సమాచారం. అర్హత లేని డెయిరీలకు కాంట్రాక్టులు కట్టబెట్టడం వెనుక పెద్దల హస్తం ఉందనేది కూడా సిట్ గుర్తించిన అంశాలు.

## సిఆర్డిఏ అధికారుల ఆధ్వర్యంలో అనధికారిక లేఅవుట్ల ధ్వంసం



**గుంటూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సిఆర్డిఏ పరిధిలోని బుధవారం అక్రమ లే అవుట్లను అధికారులు ధ్వంసం చేయించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం పాతపాడులోని సర్వే నెం.114 లోని 5.50 ఎకరాల భూమిలోని అనధికార లే అవుట్, సర్వే నెం.145 లోని 1 ఎకరం 20 సెంట్ల భూమిలోని అనధికార లే అవుట్‌ను సిఆర్డిఏ డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగం అధికారులు ధ్వంసం చేయించారు. సిఆర్డిఏ పరిధిలో అనధికార లే అవుట్లను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని అధికారులు వెల్లడిఆంచారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి సివిల్ సప్లై భవన్‌లో కంట్రోల్ రూమ్: మంత్రి నాదెండ్ల



**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం విక్రయ పద్ధతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణ, అందుతున్న ఫిర్యాదులపై అధికారులతో సివిల్ సప్లై భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ అంశాలను ఆయన మీడియాకు వివరించారు.ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,830 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్నా 1967 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఒ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత వంటి వాటితో పాటు ఏదైనా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు ఆగిపోవడం వంటి సమస్యలన్నింటినీ టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చన్నారు. ఫోన్ చేసే ముందు రైతులు వారి ఆధార్, రిజిస్ట్రేషన్, టోకెన్ నెంబర్లు, గ్రామం పేరు, రైతు సేవా కేంద్రం వివరాలు దగ్గర ఉంచుకోవాలని మంత్రి సూచించారు. కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులు చొరవ తీసుకుంటారన్నారు.

## 23న సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ నెల 23వ తేదీన జరగనున్నాయి. ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహణపై అప్సా అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం బుధవారంసమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది.

ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అప్సా కార్యవర్గం ప్రకటించింది. తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సచివాలయం, అసెంబ్లీతో కలిపి 1200 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

## మంగళగిరి గోల్డ్ క్లస్టర్‌కు రూ.75 లక్షలు విడుదల

**విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మంగళగిరిలో బంగారు ఆభరణాల తయారీ క్లస్టర్ దిశగా మరో కీలక ముందడుగు పడింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో బంగారు ఆభరణాలు తయారు చేసే పరిశ్రమలకు ఒక ఉమ్మడి సౌకర్యాల కేంద్రం (సీఎఫ్‌సీ) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.75 లక్షలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సీఎఫ్‌సీ ఏర్పాటుకు మొత్తం రూ.9.99 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 80 శాతం వాటాగా రూ.7.99 కోట్లు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం వాటాగా రూ.1.49 కోట్లు భరిస్తుంది. అలాగే, ఈ సీఎఫ్‌సీని పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాజెక్టు వాహనం (ఎస్పీవీ) రూ.50 లక్షలు అందిస్తుంది. ఈ సీఎఫ్‌సీ ద్వారా బంగారు ఆభరణాల తయారీదారులు మెరుగైన సౌకర్యాలు పొందనున్నారు. ఇది పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది. మొత్తం మీద మంత్రి లోకేష్ నియోజకవర్గంలో కీలకమైన ఆభరణాల తయారీ క్లస్టర్ సాధించారు. మంత్రి లోకేష్ ఈ క్లస్టర్ ఏర్పాటుపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో కొబ్బరి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఈ కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా కొబ్బరి ఉత్పత్తుల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.29.97 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. ఈ నిధులలో కేంద్ర ప్రభుత్వం రూ.20.98 కోట్లు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.4.50 కోట్లు కేటాయించింది.

## టెట్ అభ్యర్థులకు మూడురోజుల్లో హాల్ టిక్కెట్లు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రెండు, మూడు రోజుల్లో హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వస్తాయని కన్వీనర్ ఎమ్‌వి కృష్ణారెడ్డి వెల్లడించారు. వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి ప్రతిరోజూ టెట్ పరీక్ష ఉంటుందన్నారు. రోజుకు రెండు పూటలా పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. తొలి సెషన్ ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. అక్టోబరు 24 నుంచి నవంబరు 23 వరకు దరఖాస్తులు స్వీకరించగా, 2,41,509 మంది అభ్యర్థులు 2,71,692 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.

## అమరావతిలో గ్రీనరీకి ప్రాధాన్యత: మంత్రి పి,నారాయణ

**విజయవాడ, డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతి నిధి:** రాజధాని అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారా యణ స్పష్టం చేశారు.అమరావతిలో 30 శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. 133.3 కి.మీ. పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించాం. వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి చేపడుతున్నాం అన్నారు. శాఖమూరు, కృష్ణాయ పాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపకల్పన చేశాంఅన్నారు.వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం అన్నారు. రైతు సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం జరుగుతోంది అన్నారు. 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం.అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నోటీసు
నెం.12 నుండి 13/2025-2026, తేది: 01.12.2025
అనకాపల్లి జిల్లా గ్రా.నీ.స కార్యనిర్వాహక ఇంజనీరు వారిచే 2 పనులకు అంచనా విలువ: రూ.36.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడినవి. టెండరు షెడ్యూల్ లభ్యత: 04.12.2025, ఉ.11.00గం.ల నుండి 10.12.2025 సా.4.00గం.ల వరకు. వివరాలను https://www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 9100120814.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, అనకాపల్లి.
DIPR.NO. 18259/CL/ADVT/1/1/2022-23 తేది: 03.12.2025


నీ అంతరాత్మ ప్రబోధం నీవు పాటిస్తే
నీకు స్వయం క్రమశిక్షణ ఉన్నట్లు లెక్క.

-రోజర్

# చలి కాలపు జంఝూటం


దక్షిణాది రాష్ట్రాలను 'చలి పులి' పిండేస్తోంది. జనం ఝాము పొద్దెక్కినా నిద్రలేవలేకపోతున్నారు. చలికి భయపడి మంచాలు దిగిరావడం లేదు. శీతాకాలంలో చలి ఎక్కువగానే ఉంటుందని ముందుగానే భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని అధిక ప్రాంతాలకే ఈ పరిస్థితి ఉంది. తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు పక్కనే ఉన్న పార్వతీపురం, మన్యం, కర్నూలు, నంద్యాల, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చలి తీవ్ర ప్రభావాన్ని చూపెడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత యేడాది ఇదే సమయంలో చలి ప్రభావాన్ని గమనిస్తే ఈసారి తక్కువేనని చెప్పాలి. చలి ఎక్కువగా ఉన్నా, తక్కువగా ఉన్నా ఆయా రాష్ట్రాలలో అధిక చలి వలన సీజనల్ జ్వరాలకు జనంలో ఆందోళన పెరిగిపోయింది. ఆస్పత్రుల్లో రద్దీ పెరిగింది. ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. చలితోపాటు సాంక్రమిక వ్యాధులు ప్రజల్ని ఊపిరి పీల్చుకోనివ్వడంలేదు. ఇంత చలిలోనూ కళ్ల మంటలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రతి వ్యక్తి నీరు ఎక్కువగా తాగాలని జాగ్రత్తలు చెప్తున్నారు డాక్టర్లు. చలికాలపు శీతల వాతావరణాన్ని గతంలో మాదిరిగా తట్టుకోలేకపోతున్నారు. ఉష్ణోగ్రతలు భారీగా తగ్గిపోవడమే అందుకు కారణం. ప్రత్యేకించి చల్లటి వాతావరణం, పొగమంచుతోపాటు తేమ కూడా కాస్త ఇబ్బందిపెడుతోంది. అధిక చల్లదనాన్ని భరించలేని శరీరానికి రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది. ఈ సీజన్‌లో వ్యాప్తి చెందే సాధారణ వ్యాధులతోపాటు కొన్ని వైరస్‌లకు సంబంధించిన కొత్త వేరియంట్స్‌తో కలిపిన జ్వరాలు రోగుల మీద దాడిచేస్తున్నాయి. ఈ మధ్య కాలం లో జలుబు, గొంతునొప్పి విపరీతంగా జనాన్ని బాధిస్తున్నాయి. స్త్రీ, బాల, వృద్ధులు వీటికి గురై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సీజన్‌లో శ్వాసకోస సంబంధిత వ్యాధులు బాగా ఉధృతంగా ఉన్నాయి. ఈ కాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండడంతోనే జలుబు, గొంతునొప్పులు వగైరా లక్షణాలు కనిపిస్తున్నాయి. ఓ పట్టాన శీతాకాలపు వ్యాధులు అంత గమ్మున తగ్గవు. సతాయిస్తూనే ఉంటాయి. వాటి లక్షణాలు విచిత్రంగా ఉంటాయి. పుండ్లు కూడా మానవు. ఒక్కొక్కప్పుడు శీతగాలులకు కళ్లు మసకబారుతాయి. ఫ్లూ, న్యూమోనియా, బ్రాంకైటిస్ వంటి సీజనల్‌గా వచ్చే వ్యాధులు శ్వాసకోస అలెర్జీలను వెంట తెస్తాయి. తలనొప్పి, తుమ్ములు, కండరాల నొప్పిలతో జ్వరాలు సోకుతున్నాయి. వీటితోపాటు న్యూమోనియా సోకితే కోలుకోవడానికి కొదినద రోజులు పడుతుంది. శ్వాసకోశ వ్యాధులన్నీ ఇబ్బంది పెట్టేవే. శ్వాసకోశంలో ఇన్‌ఫెక్షన్ పెరిగితే కండరాల నొప్పులు, ఉబ్బసం లక్షణాలతో నీరసపడతాయి. కొందరి లో ఆస్మా తీవ్రత పెరిగి ముక్కుదిబ్బడేస్తుంది. గొంతులో శ్లేష్మం ఊరుతుంది. తరచు ఇబ్బంది పెడుతుంది. ఉష్ణోగ్రతలు బాగా తగ్గడం వలన రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి ఒక్కోసారి హార్ట్‌ఎటాక్‌కి గురవుతారు. వయసుతో నిమిత్తం లేకుండా చలి నుంచి రక్షణ పొందేందుకు అప్రమత్తమవ్వాలి. చర్మంలో తేమ తగ్గిన సందర్భాలలో చర్మం పొడిగా మారి ఎగ్జిమా, డయాబిటీస్ వ్యాధులకు దారితీస్తాయి. చర్మానికి పోషకాలు అందని పరిస్థితులు ఏర్పడతాయి. చర్మవ్యాధులు సోకితే వంటిపై దద్దుర్లు ఏర్పడడం, మంటలెక్కిపోతుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో నిర్దేశితకాలాల తో నిమిత్తం లేకుండా కురుస్తున్న వర్షాలు మరో విధంగా రోగాలను ఆహ్వానిస్తున్నాయి. గాలిలో తమ కారణంగా ఒళ్లు మంటలు బాధిస్తాయి. తగినంత నీటిని తీసుకోక పోతే డయేరియా, కలరా వంటి వ్యాధులు సోకుతాయి. శరీరానికి సరిపడనంత నీరు డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితుల్నుంచి మనల్ని మనమే కాపాడుకోవాలి. సరైన పోషకాహారం తీసుకోవాలి. ఇదే సమయంలో కాలుష్యవ్యాప్తిని కూడా గుర్తించాలి. పొగమంచుతో బయటకువిడుదలయ్యే కాలుష్యగాలి, మంచు కలిసి కలరా వంటి వ్యాధులు వ్యాప్తికి కారణమౌతాయి. ఇదే సందర్భంలో శీతాకాలంలో వచ్చే దోమల బెడదను ఎదుర్కోవాల్సిన ఉంటుంది. మలబద్ధకం,పేగు సంబంధిత సమస్యలు, రక్తస్రావం సమస్యలుంటాయి. వర్షాల వల్ల గుంటల్లోకి నీరు చేరి కాలుష్య కారకాలవుతున్నాయి. ఇక్కడ నిల్వ ఉండే పరిస్థితుల్లో దోమలు విజృంభిస్తాయి. దోమల బాధను తట్టుకోలేక జనం దోమ తెరలను, కాయిల్స్‌లను ఆశ్రయిస్తున్నారు. మలేరియా, ఫైలేరియా వ్యాధు లు సోకకుండా డాక్టర్ల సలహాలు తీసుకోవాలి. కొత్త తరహా వైరస్ వ్యాధి 'స్క్రబ్ టైఫస్' ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి ముగ్గురిని కాటేసింది. విజయనగరం, చిత్తూరు పల్నాడు జిల్లాల్లో ఈ వ్యాధి వ్యాప్తి ఉంది.'చిగ్గర్‌మైట్' కీటకాలు కుట్టడం వల్ల వచ్చేవ్యాధి. దీనిపై అవగాహన పెంచాల్సినఅవసరం ఉంది. ఈవ్యాధి గురించి రాష్ట్రప్రజలు కొత్తగా వింటున్నారు. అంటువ్యాధి కాదని డాక్టర్లు చెప్తున్నా ఈ వ్యాధి లక్షణాలు,జాగ్రత్తలు గురించి జనానికివిస్తృత పరిచయం చేయాల్సిన అవసరముంది. అధిక జ్వరం, చలి,తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులతోపాటు వంటిపై గోకుడుపుండ్లు వంటివి ఏర్పడతాయి. శీతాకాలపు పుండు బ్రహ్మరాక్షసిగామారకుండా, చలిప్రాంతాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవశ్యకం. ఈవ్యాధి అంటువ్యాధి కాదని శాస్త్ర జ్ఞులే వివరించాల్సి ఉంది. మరింత వ్యాపించకముందే వైద్యసిబ్బందికి అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

దిగజారడం ప్రారంభించనే కూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్. లాంగ్‌ఫెలో

మాటకు మాట ప్రతీకారం కాదు, మౌనమే దానికి సమాధానం.



ప్లినీ

## ప్రజావాక్కు



### సామాన్యులకే కష్టాలు

నేరాలు, ఘోరాలు చేసినవారు పట్టుబడినప్పుడు వారిని విచారించే సిబిఐ వారుగాని సిఐడిలేదా ఇతర పరిశోధనా సంస్థల వారిప్రశ్నలకు తెలియదు,గుర్తులేదు, మరచిపోయా అనే సమాధానాలు ఇస్తూ కాలం గుడిపేస్తున్నారు. ఇవి పచ్చి అబద్ధాలని అందరకు తెలుసు. వారికెంత ఆస్తి ఉన్నదో, కుటుంబ సభ్యుల పేర్లమీద ఎన్ని బ్యాంకుల్లో ఎంత సొమ్ము ఉన్నదో వారికి తెలియదా? ఏళ్ళ క్రితం ఎంత చదువు చదివారో,ఏ కాలేజిలలో, ఎంతవరకు చదివారో, ఏ హోదాలను అలంకరించారో, భార్య, పిల్లల బంధువుల స్నేహితుల పేర్లన్నీ గుర్తు ఉండవా? నేరాలు చేసినవవి మాత్రమే గుర్తుండవా? మన దేశంలో కోర్టులు చట్టాలు ఇటువంటి వారిని ఎందుకు శిక్షించలేవు? వీరు కార్లలోనూవారి వందిమాగధులమధ్య ఏభయమూ లేకుండాహుందాగా తలఎత్తుకుని తిరుగుతారు. సామాన్యులకే అన్ని కష్టాలు, భయాలు, అవమానాలు, శిక్షలు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పేదరికం లేని రాష్ట్రం

కేరళరాష్ట్రం దుర్భర పేదరికం లేని రాష్ట్రంగా మారడంలో సమిష్టి కృషి ఫలితం,వికేంద్రీకృత ప్రణాళికలు రూపకల్పన చేసింది. ముందు ప్రమాణాలు సెట్ చేసి ఆ ప్రమాణాలు అందుకోలేని కుటుంబాలను గుర్తించి కనీస అవసరాలు అందుకోలేని కుటుంబాలను ఫోకస్ చేసి వాళ్లకు ప్రభుత్వ పరమయిన సహాయం అందేలా చేయడం మూలంగా జీవన ప్రమాణ స్థాయిని అందుకునేల చేశారు. తద్వారా పేదరికం స్థాయిలను తగ్గించుకుంటు వచ్చి పేదరికం లేకుండా చేశారు. కేరళ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని ఆ దిశగా కృషి చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### వెనిజులాకు రష్యా అండ

అమెరికా పనామా నుండి మెక్సికో, కెనడా,ఉత్తర ధృవం వరకు భూభాగాలను ఆక్రమించి టెక్నెట్ సామ్రాజ్యాన్ని నిర్మించాలని చూస్తోంది. టెక్నెట్ సామ్రాజ్యం లో ప్రజా ప్రతినిధులు సాంకేతిక నైపుణ్యం ఆధారంగా నియమించబడతారు. ఈఆశయం కోసం వెనిజులా మీద దాడి చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వెనిజులాకు రష్యా అండగా ఉండే అవకాశం ఉంది.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### అభివృద్ధితో సంక్షేమం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ ఉదయ మార్గదర్శిని – అభివృద్ధి ద్వారా సంక్షేమానికి నిధులు రాష్ట్ర భవిష్యత్తు దిశను స్పష్టంగా చిత్రించే ఆలోచనగా నిలుస్తోంది. సంక్షేమకార్యక్రమాలను నిలకడగా కొనసాగించాలంటే రాష్ట్ర ఆదాయం పెరిగి,ఆర్థికవ్యవస్థ బలోపేతం కావాలన్న స్పష్టమైన భావన ఈ మార్గదర్శినిలో ప్రతిధ్వనిస్తోంది. గత కొన్నేళ్లుగా సంక్షేమ పథకాల విస్తరణతో రాష్ట్రంపై పడిన ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని, అభివృద్ధిని ప్రధానబలంగా మార్చుకోవాలన్న నిర్ణయం సమయోచితంగాభావించవచ్చు.ఈ మార్గదర్శిని రూపుదిద్దడంలో జాతీయ విధానసంస్థ,భారత నిర్వహణ పాఠశాల నిపుణులు పాల్గొనడం దీనికి శాస్త్రీయతను, ప్రామాణికతను జోడించింది. అభివృద్ధి ప్రణాళికలో వ్యవసాయం–పరిశ్రమలఅనుసంధానం,పెట్టుబడుల పెంపు,నైపుణ్యాభివృద్ధి, గ్రామీణప్రాంతాల ప్రగతి వంటి అంశాలు కీలకంగా పొందుపరిచారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### సరదా వెనుక దాగిన సవాళ్లు

ఆధునిక డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ గేమ్స్ అనేవి కోట్లాది యువతను ఆకర్షిస్తున్న వినోద వేదికలుగా మారాయి. పబ్జ్, ఫైర్,మిన్ క్రాఫ్ట్, వంటి గేమ్స్ కేవలం ఆటలు మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో మల్టీబిలియన్ డాలర్ల పరిశ్రమగా ఎదిగాయి. ఆధునిక గ్రాఫిక్స్, శబ్ద ప్రభావాలు, రివార్డ్స్, లీడర్ బోర్డ్స్ వంటిఅంశాలు యువతను మరింతగా ఆకట్టుకుంటున్నాయి.కానీవినోదం వెనుకదాగిఉన్న మానసిక,శారీరక, సామాజిక ప్రమాదాలను సమాజం సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ గేమ్స్ ప్రారంభంలో వినోదం కోసం ఆడినా, తరువాత అవి వ్యసనంగా మారుతున్నాయి.

-వెంకటరమణ, గిలకత్తుల

### తగ్గిన పేదరికం

భారత్‌లో పేదరికం భారీగా తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంకు గణాంకాలు పేర్కొన్నాయి.ఈ లెక్కలు చెప్పిన వారు పట్టణాల్లో గ్రామాల్లో సర్వేలు చేసే చెప్పారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోలేనివారు గంజి నీళ్లకు కష్టపడుతున్నారు. మన దేశం చాలా పేద దేశమని పూర్వ రిజర్వుబ్యాంకు గవర్నరు రఘురామ్ రాజన్ ఈ మధ్య నేఅన్నారు. ఈ పేదరికంలో రిటైరైన వారు కూడా ఉన్నారు.

- ఎం. రామారావు, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దు!

**మొత్తం సంక్షోభానికి మూలం ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యత లేకపోవడం. విద్యార్థులు ఇంతటి ఆర్థిక ఒత్తిడిలో చదువుతుంటే వారి విద్యా నాణ్యత ఎలా మెరుగుపడుతుంది? ఒక విద్యార్థి ఆలోచన మొత్తం రేపటి ఫీజుగురించి ఉంటే, అతని దృష్టి చదువుపై ఎలా ఉంటుంది? విద్యార్థులు అనిశ్చితిలో ఉన్న సమాజం అభివృద్ధిచెందదు. మన దేశం బలంగా ఎదగాలంటే మన యువతకు బలోపేతమైన విద్య, ఆర్థిక భద్రత అవసరం. కానీ ప్రస్తుతం జరుగుతున్నది దీని పూర్తిగా విరుద్ధం. ప్రభుత్వం ఏవైనా పథకాలు ప్రారంభించవచ్చు, ఏవైనా నూతన కార్యక్రమాలు ప్రకటించవచ్చు. కాని విద్యపై ఉండే పథకాల విషయంలో రాజకీయాలు చేయకూడదు. విద్యకు సంబంధించిన పథకాలు ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారినా, నిరంతరంగా కొనసాగాలి. ఒక విద్యార్థి చదువును మధ్యలో ఆపడం అంటే సమాజానికే నష్టం.**



మన్నారం నాగరాజు

రాజకీయ నాయకులు పదవులు, ప్రాభవం కోసం కాదని, సమాజ సేవ కోసం రావాలనే భావన ప్రతి ప్రజాస్వామ్య దేశానికీ పునాది. ఆ ధర్మాన్ని కార్యరూపంలో చూపించిన నాయకుల్లో ఒకరైన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన 'ఫీజు రీయింబర్స్మెంట్' పథకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక అమోఘమైన చరిత్రను సృష్టించింది. పేద, మధ్యతరగతి యువత చదువుకి డబ్బులే అడ్డుగా మారకూడదనే సంకల్పమే ఈ పథకానికి కారణం. ఆ సమయంలో వేలాది కుటుంబాలు పిల్లల ఉన్నత విద్యకోసం అప్పులు తీసుకుని, ఆర్థిక ఒత్తిడితో ఉన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చదవడం సామాన్యుడికి అంత సులభంకాదు. అటువంటి సమయంలో ఆనాటి ప్రభుత్వ నిర్ణయం ఒక సామాజిక విప్లవంలా మారింది. ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీలు ఏ కోర్సు అయినా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ధైర్యంగా చేరగలిగారు. చదువు మాత్రమే జీవితాన్ని మార్చగలదన్న నమ్మకాన్ని ఈ పథకం బలపరచింది.వేలాది మంది మొదటి తరం గ్రాడ్యుయేట్లు, ఇంజినీర్లు, వైద్యులు ఈ పథకం వల్ల సమాజంలో వెలుగు చూసారు. ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, ఆ కుటుంబం వెనుక ఉన్న తరాల భవిష్యత్తును ఈ పథకం మారుస్తుందని అనుభవం చూపింది. ఇక విద్య అనేది ప్రతి సమాజానికీ భవిష్యత్తును నిర్మించే మహత్తర సాధనం. ఒక పేద కుటుంబంపిల్లవాడు చదువుకుంటే కేవలం అతని వ్యక్తిగత జీవితం మాత్రమే మారదు, అతడి కుటుంబం, అతడి వంశం, అతడిగ్రామం, చివరకు సమాజమే ఒక మెట్టు ముందుకు చేరుతుంది. అందుకే విద్యపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి అనేది సాధారణ ఖర్చుగా చూడకూడదు. అది భవిష్యత్తుపై చేసేఅత్యంత విలువైన పెట్టుబడి. కానీ ఇటీవలి సంవత్సరాల్లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది.ప్రభుత్వం రీయింబర్స్మెంట్‌ను సమయానికి విడుదల చేయకపోవడం, బడ్జెట్ కేటాయింపులను తగ్గించడం, కొత్త నియమాలు పెట్టడం, కాలేజీలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడం. విద్యార్థుల భవిష్యత్తును నేరుగా ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే, పేద కుటుంబాల్లో చదువుతున్న చాలామంది విద్యార్థులు రీయింబర్స్మెంట్ ఆలస్యం వల్ల ప్రమాదకరమైన స్థితిలో నిలిచిపోయారు. కాలేజీలు ఫీజులు రాలేని కారణంగా వారిపై ఒత్తిడి పెడుతున్నాయి. 'రీయింబర్స్మెంట్ రాకపోతే మేము క్లాసుల్లోకి అనుమతించలేం' 'సెమిస్టర్ పరీక్షలకు మీరుఫీజు చెల్లించాలి' రీయింబర్స్మెంట్ వచ్చినప్పుడు మేము రీఫండ్ చేస్తాం' వంటి మాటలు విని విద్యార్థులు, వారి తల్లిదండ్రులురోజూ భయాందోళనల్లో ఉన్నారు. దీనివల్ల పేద పిల్లలు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యుదయ ఆశతో చదువుతున్న యువకులు, తమ చదువును కొనసాగించాలా? లేక ఇంటికి వెళ్లి ఏదైనా కార్మిక పని చేసి కుటుంబాన్ని ఆదుకోవాలా? అనే రెండు మార్గాల మధ్య చిక్కుకుపోతున్నారు.వాస్తవానికి ప్రైవేట్ కాలేజీల పరిస్థితి కూడా అంతే దారుణంగా ఉంది. రీయింబర్స్మెంట్ బకాయిలు 6 నెలలు, 1 సంవత్సరం, కొన్నిసార్లు 2 సంవత్సరాల వరకూ పెండింగ్‌లో ఉండటం వలన కాలేజీలు తమ సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితికి చేరాయి.ల్యాబ్ పరికరాల నిర్వహణ, హాస్టల్ సదుపాయాలు, విద్యార్థుల సేవా కార్యక్రమాలు అన్నీ బలహీనపడ్డాయి. ఉపాధ్యాయులు స్థిరమైన జీతం రాకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కొన్ని కాలేజీలు తాళాలు వేసిన ఉదాహరణలు కూడా ఉన్నాయి. కాలేజీలు మూసివేయబడడం అంటేవాటిలో చదువుతున్న వేలాది విద్యార్థులు అకస్మాత్తుగా వీధుల్లోకి రావడం. ఇవన్నీ చూస్తే రీయింబర్స్మెంట్ వ్యవస్థను నిలబెట్టడంలో ప్రభుత్వం ఎంత వైఫల్యం చెందిందో స్పష్టంగా తెలుస్తోంది. ఇంకా



అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే ఫీజు రీయింబర్స్మెంట్ పంపకాల్లో తీవ్ర గందరగోళం, నిబంధనలలో మార్పులు, సకాలంలో క్లియరెన్స్ లేకపోవడం వంటి వాటి వలన విద్యార్థులలో పెద్ద సంఖ్యలో డ్రాప్ అవడం ప్రారంభమైంది.ఒక విద్యార్థి మధ్యలో చదువు మానేస్తే అది వ్యక్తిగత పరాజయం కాదు, అది ఒక సామాజిక నష్టం. అతని కుటుంబం చేసిన త్యాగాలన్నీ వృధా అవుతాయి.అతని భవిష్యత్తు అనిశ్చితిలో పడుతుంది. ఉద్యోగాల్లో పోటీ భారీగా ఉన్న ఈ కాలంలో, ఒక డిగ్రీ ఆపేయడం అంటే అతని జీవితం పూర్తిగా వెనుకబడిపోవడం. కాని దురదృష్టకరం ఏమిటంటే, ఈ డ్రాప్ అవుతున్న యువతపై ఎవరు దృష్టి పెట్టడం లేదు.కనీసం ప్రభుత్వంతో పాటు,రాజకీయ నాయకులు కూడా స్పందించాల్సిన అవసరం ఉంది.ఇక విద్యార్థులు మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు."రీయింబర్స్మెంట్ డబ్బులు ఎప్పుడు వస్తాయి?" అనే ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పడం లేదు. అధికారులు ఒకరికి ఒకరు బదిలీ ఉంటూ, పత్రాలు ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కి మాత్రమే కదిలిపోతున్నాయి.కానీ ప్రభుత్వం పథకాన్ని కొనసాగిస్తున్నామని చెప్పినా, వాస్తవంలో ఆ పథకం ప్రాణాంతక స్థితిలోకి వెళ్లింది. విద్యార్థుల అభ్యాసం క్రమశిక్షణగా సాగాలంటే ఆర్థిక భారం ప్రభుత్వం భుజాన వేసుకోవాలి. కానీ ప్రభుత్వం కాలం గడుస్తున్న కొద్దీ విద్యపై పెట్టుబడిని తగ్గిస్తూ, పథకాలను బలహీనపరుస్తూ ఉంటే, ఎలా పేదలు ఉన్నత విద్య సాధిస్తారు? పైగా, ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు రీయింబర్స్మెంట్ ఆలస్యం వల్ల పరీక్షలు రాయకపోవడం, ఇంటికి వెళ్లిపోవడం, హాస్టల్‌లో బకాయిలతో అవమానకర పరిస్థితులు ఎదుర్కోవడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయి. ఒక ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే, ఆ ప్రభుత్వం భవిష్యత్తును పట్టించుకోకుండా ఉన్నట్టే. కాలేజీలు కూడా నేటి పరిస్థితుల్లో బలహీనపడ్డాయి. ఒక్కో విద్యార్థి ఫీజు రీయింబర్స్మెంట్ 35,000 నుంచి 70,000 వరకు ఉన్నప్పటికీ, కాలేజీలు సంవత్సరాల తరబడి ఆ డబ్బుల కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రైవేట్ కాలేజీలు వాణిజ్య వ్యాపారాలుగాకనిపించినా, వాటిలో నడుస్తున్న అధ్యాపకులు, సిబ్బంది కూడా కుటుంబాలు ఉన్న మనుషులే. వారికి వేతనాలు రాకపోతే ఆ కుటుంబాల పరిస్థితి కూడా అలాగే దెబ్బతింటుంది. ఈ మొత్తం సంక్షోభానికి మూలం ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యత లేకపోవడం. విద్యార్థులు ఇంతటి ఆర్థిక ఒత్తిడిలో చదువుతుంటే వారి విద్యా నాణ్యత ఎలా మెరుగుపడుతుంది? ఒక విద్యార్థి ఆలోచన మొత్తం రేపటి ఫీజుగురించి ఉంటే,అతని దృష్టి చదువుపై ఎలా ఉంటుంది? విద్యార్థులు అనిశ్చితిలో ఉన్న సమాజం అభివృద్ధి చెందదు. మన దేశం బలంగా ఎదగాలంటే మన యువతకు బలోపేతమైన విద్య,ఆర్థిక భద్రత అవసరం. కానీ ప్రస్తుతం జరుగుతున్నది దీని పూర్తిగా విరుద్ధం. ప్రభుత్వం ఏవైనా పథకాలు ప్రారంభించవచ్చు, ఏవైనా నూతన కార్యక్రమాలు ప్రకటించవచ్చు. కాని విద్యపై ఉండే పథకాల విషయంలో రాజకీయాలు చేయకూడదు.విద్యకు సంబంధించిన పథకాలు ప్రభుత్వాలు మారినా, పార్టీలు మారినా, నిరంతరంగా కొనసాగాలి. ఒక విద్యార్థి చదువును మధ్యలో ఆపడం అంటే సమాజానికే నష్టం. విద్యార్థి తన సమయాన్ని కోల్పోతాడు, కుటుంబం తన ఆశను కోల్పోతుంది, రాష్ట్రం తన నైపుణ్యాన్ని కోల్పోతుంది. అయినప్పటికీ ఈ దశలో రాజకీయ నాయకుల నిశ్శబ్దం ఎంతో బాధాకరం. ప్రస్తుతం అత్యవసరం ఏమిటంటే రీయింబర్స్మెంట్ బకాయిలన్నిటినీ వెంటనే క్లియర్ చేయటం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను మరింత పారదర్శకంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యం జరుగుతున్నది. రాష్ట్రంలో 1,800 ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న 14 లక్షల మంది విద్యార్థులకు రూ.8,042 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, రూ.1,924 కోట్ల స్కాలర్షిప్పు పెండింగ్లో ఉన్నాయి. ఈ నిధులు చెల్లించకపోవడంతో విద్యార్థులతో పాటు కళాశాల యాజమాన్యాలు, వాటిలో పనిచేస్తున్న 2.5 లక్షల మంది ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యా సంస్థల్లో అక్రమాలు ఉంటే చర్యలు తీసుకోవాలి కానీ బకాయిలను ఆపడం సరికాదు. ఇక తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లోఉంది అని ముఖ్యమంత్రి ఒక వేదికపై చెప్పారు కానీ నాయకులు తమ జీతాలు పెంచుకున్నారు. ఒక పథకం బలహీనపడితే అది పదివేల భవిష్యత్తులను దెబ్బతీస్తుంది. అందుకే విద్యార్థుల కోసం, సమాజం కోసం, రాబోయే తరాల కోసం, ప్రభుత్వం ఇప్పటికైనా తన బాధ్యతను గ్రహించి, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పునర్జీవితం చేయాలి. ●

# పంటలకు ధరల స్థిరీకరణ నిధి అవసరం

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్లో నేడు మొక్కజొన్న రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారు. సేద్యపు ఖర్చులు పెరగడం, పండించిన పంటకు న్యాయమైన ధర లభించక, మద్దతుధర అలంకార ప్రాయంగా మారడం,దళారుల దోపిడీకి గురై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రపంచంలో మొక్కజొన్ననుఅత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాలు అమెరికా,మెక్సికో, బ్రెజిల్, చైనాలు. అమెరికా 9కోట్ల,60లక్షల ఎకరాల సాగు ద్వారా 360 మిలియన్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి చేస్తూ మొదటి స్థానంలో ఉంది. అమెరికా ఆర్థికవ్యవస్థలో మొక్కజొన్న ఉత్పత్తి ముఖ్యమైన పాత్రపోషిస్తున్నది.ప్రపంచ ఎగుమతుల్లో అమెరికా వాటానే 50శాతంగా ఉంది. అమెరికా పాలకులు 1930 నుంచి మొక్కజొన్న ఉత్పత్తికి మద్దతు ఇస్తున్నారు. గత 20 సంవత్సరాల్లో సబ్సిడీ సగటు వార్షిక వ్యయం 47లక్షల డాలర్లు. ప్రతిసంవత్సరం అమెరికా రైతు 61 వేల డాలర్ల సబ్సిడీ పొందుతున్నాడు. భారత రైతులకు కేవలం 282 డాలర్లు మాత్రమే సబ్సిడీ లభిస్తున్నది. అమెరికాలో మొక్కజొన్న దిగుబడి హెక్టార్‌కు 11 టన్నులు కాగా, భారత్‌లో 2 టన్నుల 540 కిలోలు మాత్రమే. నేడు భారత దేశంలో 9.89 మిలియన్ల హెక్టార్ల మొక్కజొన్న సాగు ద్వారా ప్రపంచ విస్తీర్ణంలో 4వ స్థానంలోఉంది. ఉత్పత్తి42.3 మిలియన్ టన్నులు. సగటు దిగుబడి ఎకరాకు 20క్వింటాళ్లు. దిగుబడుల్లో చాలా వెనుకబడి ఉంది. అందుకు కారణం దేశ వాతావరణానికి అనుకూలమైన నాణ్యమైన విత్తనాలు దేశ రైతులకు అందకపోవడమే. ఆంధ్రప్రదేశ్‌లో ఈసంవత్సరం 1.42 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. దేశంలో మొక్కజొన్న సాగులో తెలంగాణ5వ, ఆంధ్రప్రదేశ్7వస్థానంలోఉన్నాయి. ఏపీ ఎకరా సేద్యపు ఖర్చు30 నుండి 35 వేలు. కౌలు రైతులు అదనంగా మరో 13వేలు కౌలు చెల్లించాలి. సగటు దిగుబడి 25 క్వింటాళ్లు. కొందరి రైతులకు 35 క్వింటాళ్ల దాకా దిగుబడి వస్తున్నది. కేంద్రం ప్రకటించిన మద్దతుధర 2,400 రూపాయలు. ఈ ధర రైతులకు అంతప్రయోజనం



గాలేదు. ఏపీ రైతులకు మద్దతు ధర లభించక నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలు లేకపోవడంవల్ల ప్రైవేట్ మార్కెట్‌లో లభిస్తున్న ధర 1600 రూపాయలు మాత్రమే. కొన్నిప్రాంతాల్లో 1450 మాత్రమే ధర దక్కుతున్నది. ఫలితంగా రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రాకనష్టపోతున్నాడు.రైతాంగం గిట్టుబాటు ధర లభించక నష్టపోయి అప్పుల పాలౌతుంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకోవాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. దేశ రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నను కొనుగోళ్లు చేయకుండా 5 లక్షల టన్నుల మొక్కజొన్నను మోడీప్రభుత్వం అమెరికా నుండి దిగుమతి చేసుకుంటూ భారత రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టింది. అమెరికా మొక్కజొన్నను భారత్ దిగుమతి చేసుకోవాలని మోడీని ట్రంప్ బెదిరించడం, ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన చర్చల్లో మా మొక్కజొన్న కొనరా అని అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్లుట్నిక్ భారత ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, అందుకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం మొక్కజొన్న దిగుమతిపై15శాతంగా ఉన్న సుంకాన్ని కూడా తొలగించి మరీ దిగుమతి ఒప్పందం చేసుకోవడం భారత ప్రభుత్వంపై అమెరికా ఆధిపత్యానికి నిదర్శనం.కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్రప్రభుత్వానికి పంటల కొనుగోళ్ల బాధ్యత ఉంది. గిట్టుబాటు ధర పంటలకు లభించనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలి. అందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి. దాని ద్వారా పంటలు కొనుగోళ్లు చేయాలి. నేడు పత్తిరైతులను ఆ విధంగా ఆదుకోవాలి. అలాంటి చర్యలు చంద్రబాబు ప్రభుత్వం చేపట్టలేదు. వైసీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధికి 3వేల కోట్లు కేటాయిస్తే, కూటమి ప్రభుత్వం 300 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ మొత్తంతో పంటల కొనుగోళ్లు ఎలా సాధ్యం. కూటమి ప్రభుత్వం మొక్కజొన్న రైతులనే కాదు, ఏ పంట రైతులను ఆదుకోవటం లేదు. ఏ పంటకు గిట్టుబాటు ధరలభించడంలేదు. మొక్కజొన్న కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ, మద్దతు ధర చెల్లించి ప్రభుత్వసంస్థలే రైతులవద్ద ఉన్న మొక్కజొన్నను కొనుగోళ్లు చేయాలని, దళారుల, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీని అరికట్టాలని,మొక్కజొన్న దిగుమతులను ఆపాలని ఉద్యమించడమే మొక్కజొన్న నేటిరైతుల తక్షణ కర్తవ్యం. ●

# ఇచ్చిన హామీలను నెరవేర్చేదెప్పుడు?

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని 2024 సంవత్సరం, ఏప్రిల్ 25వతేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లు ఉమ్మడిగా పాల్గొన్న రాజంపేట బహిరంగ సభలో ఒకే వేదిక నుండి ఉమ్మడిగా హామీ ఇవ్వడం గమనార్హం.అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గతంలో తాము ఇరువురూ ఒకే వేదిక నుండి రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని ఇచ్చిన పాలనా పరమైన హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే రాజంపేట, కోడూరు ప్రజలకు మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తూ ఉంది. చారిత్రాత్మకంగా, మౌలికవసతులపరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. ఒకవిధంగా చెప్పాలంటే రాజంపేటను జిల్లా కేంద్రం చేయకుండా గత పాలకులు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. గతంలో వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి హోదాలో స్వయంగా ప్రకటించి,అందుకు సంబంధించిన జి.ఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలించడం ఆశ్చర్యకరం. దానికి ప్రతిగా రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని ఆసమయంలో వై.సి.పి ప్రజా ప్రతినిధులు రాజంపేట. రైల్వే కోడూరు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ జిల్లా కేంద్రం కూడా అప్పట్లో సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసి అప్పటి వై.సి.పి ప్రభుత్వం రాజంపేట, రైల్వే కోడూరు ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై 2.26 టి.యం.సి ల సామర్థ్యంతో 10




వేల ఎకరాలకు పైగా సాగునీరు, రాజంపేట మున్సిపాలిటీతో పాటూ 18 గ్రామాలకు త్రాగునీరు ఇచ్చే అన్నమయ్య ప్రాజెక్టు 1976లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుచేత శంఖుస్థాపన చేయబడి 2001లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో పూర్తి చేయబడింది. 2020సంవత్సరం, నవంబరులో అకస్మాత్తుగా అన్నమయ్య ప్రాజెక్టు అప్పటి వర్షాలకు కొట్టుకుపోయింది. కానీ దానిని పునః నిర్మించేందుకు గత ప్రభుత్వంనామ మాత్రపు ప్రయత్నం కూడా చేయకపోవడం దురదృష్టకరం. వాస్తవంగా రాజంపేట నియోజక వర్గం అన్ని విధాలుగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమనడంలో ఎటువంటి సందేహం లేదు. బ్రిటీషు వారి కాలం నుంచే రాజంపేటలో సబ్ కలెక్టర్ కార్యాలయం నెలకొని ఉంది. రాజంపేట నియోజక వర్గంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న సిద్ధవటంలో గతంలోనే నవాబుల పాలనలో 1807 నుంచి 1812 వరకు జిల్లా కేంద్రం ఉండేది. వర్షాలు వచ్చినప్పుడు పెన్నా నది పొంగుతూ ఉండడంతో సిద్ధవటం నుంచి జిల్లా కేంద్రాన్ని అప్పట్లో కడపకు మార్చడం జరిగింది. క్రీ.శ 1303 లో రాజులు సిద్ధవటంలో బలమైన కోటను నిర్మించుకుని అక్కడి నుంచి సుదీర్ఘ కాలం పరిపాలించినట్లు చరిత్ర తేటతెల్లం చేస్తూఉంది. సిద్ధవటాన్ని దక్షిణ కాశీ ముఖ ద్వారం అని కూడా పిలుస్తారు. రాజంపేట నియోజక వర్గంలోని ఒంటిమిట్ట కూడా ఎంతో చారిత్రాత్మక, ఆధ్యాత్మిక నేపథ్యాన్ని కలిగి ఉండడం గమనార్హం. 1408 నుంచి 1503 వరకు అన్నమయ్య తిరగాడిన రాజంపేటను కాదని అదే అన్న మయ్య పేరుతో గత పాలకులు రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం రాజకీయ విశ్లేషకులను, మేధావులను, చరిత్రకారు లను విస్మయానికి గురిచేసింది. రాజంపేటలో ఇప్పటికి ప్పుడు జిల్లా కేంద్రం నెలకొల్పేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయి.చరిత్రను, సదుపాయాలను, నైసర్గికతను విస్మరించి సుదూర ప్రాంతా న్ని జిల్లా కేంద్రం చేసిన గత పాలకుల తప్పును సరిదిద్ది గత ఎన్నికల సమయంలో తాము ఒకే వేదికపై నుంచి రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని ఇచ్చిన ఉమ్మడిహామీని నిలబెట్టుకోవలసిన బాధ్యత కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై ఉందనేది నిర్వివాద అంశం. ●

# అమెరికాలో హెల్త్‌కేర్ స్కామ్..

## భారతీయుడికి రెండేళ్లు జైలు

**వాషింగ్టన్, డిసెంబర్ 3:** అమెరికాలో భారత సంతతికి చెందిన వ్యక్తి రూ.10 కోట్లకు పైగా హెల్త్‌కేర్ కుంభకోణానికి పాల్పడ్డాడు. ఒక డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా జరిగిన ఈ మోసానికి గాను కోర్టు నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు యూఎస్ అటార్నీ చార్లెస్ నైల్ ఫ్లోయిడ్ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా అటార్నీ మాట్లాడుతూ ఈ మెడికేర్ నిధులు ముఖ్యమైన వైద్య సంరక్షణ కోసం వినియోగించాల్సి ఉండగా, వాటిని పక్కదారి పట్టిస్తున్నారన్నారు. దీనివల్ల ప్రభుత్వంతో పాటు పన్ను చెల్లించేవారికి ఎక్కువ నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహ్మద్ ఆసిఫ్ ఈ యేడాది ఏప్రిల్‌లో చికాగో ఓహేర్ ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కుతుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడు వాషింగ్టన్‌లో ఓ డయాగ్నస్టిక్ టెస్టింగ్ లాబోరేటరీ ద్వారా ఈ మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. వృద్ధులు, పేదలకు చికిత్స అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికేర్ వ్యవస్థను అతడు పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. ఆసిఫ్ మరికొందరితో కలిసి కొవిడ్ నిర్ధారణతో సహా ఇతర శ్వాసకోశ సమస్యలకు పరీక్షలు చేయకుండానే నకిలీ బిల్లులు తయారుచేసినట్లు ప్రాసిక్యూటర్లు తెలిపారు. కోర్టు వివరాల ప్రకారం ఓ ల్యాబ్‌ను 2021లో ఏర్పాటు చేశారు. దీని మెడికల్ లైసెన్స్ 2023లో పూర్తవగా ఫిర్యాదుల నేపథ్యంలో 2025లో దీన్ని మూసివేశారు. ఈ ల్యాబ్‌కు మెడికేర్ డైరెక్టర్‌గా ఆసిఫ్ ఉన్నాడు. అనేకమంది తాము ఎన్నడూ చేయించుకోని పరీక్షలకు కూడా ఛార్జీలు విధించినట్లు ఆరోపణలు చేశారు. కొన్నిసార్లు చనిపోయిన వ్యక్తుల పేర్ల మీద కూడా ఛార్జీలు విధించినట్లు ఆరోపణలు చేశారు. చనిపోయిన వ్యక్తుల పేర్ల మీద కూడా పరీక్షలు నిర్వహించినట్లు బిల్లులు రూపొందించినట్లు వెల్లడైంది. ఈ కంపెనీ ఆర్థిక లావాదేవీలను ఆసిఫ్ నిర్వహించేవాడని అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కూడా మోసాన్ని అంగీకరించిన నేపథ్యంలో తాజాగా జైలు శిక్ష పడింది. ఈ జైలు శిక్ష పూర్తయిన అనంతరం నిందితుడిని దేశం నుంచి బహిష్కరించే అవకాశాలు ఉన్నాయి.

## ‘ఆరావళి’ సవరణలు డెత్ వారంట్ లాంటిదే!

### కేంద్రంపై సోనియా ఆగ్రహం



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఆరావళి పర్వత శ్రేణికి సంబంధించి కేంద్ర పర్యాటక శాఖ నూతన మార్పులు తీసుకువచ్చింది. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ ఆరావళి పర్వతాల విషయంలో సవరణలు చేసింది. దీనిపై ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంట్ లాంటివని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థకు రాసిన కథనంలో ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటిలోని కొన్ని అంశాలను కాంగ్రెస్ సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంది. గుజరాత్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ పర్వతాలకు దేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంలో కీలక స్థానం ఉందని ఆమె అన్నారు. అక్రమ మైనింగ్ కారణంగా ఇప్పటికే వాటి సహజ సంపద తరిగిపోతుండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం వాటికి డెత్ వారెంట్ ఇచ్చిందని అన్నారు. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించడం మైనింగ్ మాఫియాకు బహిరంగ ఆహ్వానం పలకడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణం పట్ల ప్రభుత్వ నిరక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ఇది వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నూతన విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## విమాన ప్రయాణాలకోసం ఎంపి సర్కారు భారీ వ్యయం!

**భోపాల్, డిసెంబరు 3:** విమానాలు, హెలికాప్టర్లలో ప్రయాణం కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తున్నది. విమానయాన బిల్లు రోజుకు రూ.21 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మండిపడింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతాప్ గ్రేవాల్, పంకజ్ ఉపాధ్యాయ్ లేవనెత్తిన ప్రశ్నలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2021 జనవరి నుంచి 2025 నవంబర్ వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.290 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రైవేట్ వైమానిక ఆపరేటర్లకు అత్యధికంగా రూ. 90.7 కోట్లు చెల్లించింది. జనవరి 2024 నుంచి నవంబర్ 2025 వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.143 కోట్లు ఖర్చు చేసింది. సుమారు 23 నెలల్లో నెలకు దాదాపు రూ. 6.2 కోట్లు లేదా రోజుకు సగటున రూ. 2021 లక్షలు వ్యయం చేసింది. దీనికి ముందు మూడు ఏళ్లల్లో 2021 జనవరి నుంచి 2023 డిసెంబర్ వరకు ప్రభుత్వం రూ.147 కోట్లు ఖర్చు చేసింది. అంటే నెలకు దాదాపు రూ. 4.1 కోట్లు లేదా రోజుకు సగటున రూ.13 నుంచి రూ.14 లక్షలు వ్యయమైంది. మరోవైపు 2019లో మధ్యప్రదేశ్ రాష్ట్ర విమానాల అద్దె వ్యయం ఏటా రూ.1.63 కోట్లు ఉన్నది. అయితే 2025 నాటికి అది రూ.90.7 కోట్లకుపైగా పెరిగిందని సీఎం మోహన్ యాదవ్ అంగీకరించారు. కోవిడ్ తర్వాత పర్యాటకంతోపాటు విమానాల డిమాండ్ పెరగడం, లోక్‌సభ ఎన్నికలు, ఇంధనంతోపాటు నిర్వహణ ఖర్చులు తీవ్రంగా పెరుగడం వంటి కారణాల వల్ల అద్దె రేట్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. దీంతో ప్రైవేట్ విమానం, హెలికాప్టర్ ఛార్జీలు 20నుంచి30 శాతం పెరిగాయి. 2022-23లో గంటకు రూ.4.45 లక్షలుగా ఉన్న ధరలు 2024లో రూ.5.70 లక్షలకు పెరిగాయి. కొన్ని సంస్థల హెలికాప్టర్ ధరలు గంటకు రూ.5.29 లక్షలకు చేరుకున్నాయి. 2021 మేలో కూలిపోయిన ఆ రాష్ట్ర ప్రభుత్వ విమానం గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో నిలిచిపోయింది.

## చాయ్‌వాలా మోడీ వీడియోవైరల్!

### కాంగ్రెస్‌పై ధ్వజమెత్తిన బిజెపి



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ నాయకురాలు ఒకరు షేర్ చేసిన వీడియో రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. కాంగ్రెస్ నేత రాగిణి నాయక్, ప్రధాని మోదీని చాయ్ వాలాగా చిత్రీకరిస్తూ రూపొందించిన ఒక ఏఐ జనరేటెడ్ వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో ప్రధాని మోదీ ఒక చేతిలో టీ కెటిల్, మరో చేతిలో కప్పులు పట్టుకుని టీ అమ్ము తున్న ట్లుగా ఉంది. ఈ వీడియో క్షణాల్లో వైరల్‌గా మారింది.

దీనిపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ చర్య సిగ్గుచేటని, ఇది ప్రధాని మోదీని ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. గతంలో కూడా చాయ్‌వాలా అంటూ కాంగ్రెస్ చేసిన విమర్శలను ప్రధాని మోదీ అనుకూలంగా మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ఏఐ టెక్నాలజీతో వీడియోను సృష్టించడంపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.

# సంచార్ సాథీపై కేంద్రం యుటర్న్

- ఆ యాప్ వ్యక్తిగత గోప్యతకు భంగం - పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన
- ప్రిఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని జ్యోతిరాదిత్య వివరణ - మాస్కులతో పార్లమెంటుకు ఎంపిలు - రేణుకాచౌదరిపై ప్రివిలేజ్ మోషన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు పార్లమెంట్‌లో దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. బుధవారం పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. సైబర్ సెక్యూరిటీ యాప్‌ను కొత్త డివైస్‌లను ప్రీలోడ్ చేయాలని స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో వస్తున్న ఆరోపణలకు మంత్రి ఈ మేరకు లోక్‌సభలో ప్రకటన చేశారు. "సంచార్ సాథీ సేఫ్టీ యాప్‌తో స్నూపింగ్ జరగదు" అని సింధియా స్పష్టంచేశారు. యాప్ ప్రీఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని ప్రజల రక్షణ కోసమే ఆ యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు వారికే అధికారాన్ని ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలని నవంబర్ 28వ తేదీన కేంద్ర ప్రభుత్వం టెక్ కంపెనీలకు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది.

**మాస్కులతో పార్లమెంట్‌కు ఎంపిలు:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400గా నమోదవుతోంది. దీంతో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై ఎంపిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు గ్యాస్ మాస్కులు ధరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు హాజరయ్యారు.

**కొత్త కార్మిక చట్టాలపై ఆందోళన:** మరోవైపు కొత్త కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ పార్లమెంట్ ఆవరణలో విపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. లోక్‌సభలో కొత్త లేబర్ చట్టాలపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ నేత మాణిక్యం ఠాకూర్ వాయిదా తీర్మానం అందజేశారు. ఇటీవల కేంద్ర సర్కారు నాలుగు లేబర్ కోడ్‌లను ప్రకటించింది. కోడ్ ఆఫ్ వేజెస్ 2019, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ 2020, కోడ్ ఆన్ సోషల్ సెక్యూర్టీ 2020, ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్, వర్కింగ్ కండీషన్స్ కోడ్‌ను అమలు చేయనున్నారు. నవంబర్ 21వ తేదీ నుంచి కొత్త కార్మిక చట్టాలను అమలులోకి తెచ్చారు. పార్లమెంట్ ఆవరణలో బ్యానర్, ప్లకార్డులు చేతబూని నిరసన చేపట్టారు. కార్పొరేట్ జంగిల్ రాజ్‌కు నో చెప్పాలని ఆ బ్యానర్‌లో డిమాండ్ చేశారు.

**ఫేక్ న్యూస్ ప్రజాస్వామ్యానికి ముప్పు:** నకిలీ వార్తలు (ఫేక్ న్యూస్) ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై తప్పుడు సమాచారం, ఎఐ ఆధారిత డీప్‌ఫేక్‌లపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఎఐ ఆధారిత డీప్‌ఫేక్‌లను కట్టడి చేయడానికి బలమైన చట్టపరమైన చట్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

లోక్‌సభలో డీప్‌ఫేక్‌లపై సభ్యులడిగిన ప్రశ్నలకు అశ్వినీ వైష్ణవ్ సమాధానమిస్తూ, తాజాగా తెచ్చిన కొత్త నిబంధనలు అమలు చేస్తున్నామని, నోటిఫికేషన్ వచ్చిన 36 గంటల్లోపు కంటెంట్ తొలిగించాలి. లేదంటే కఠిన చర్యలుంటాయని కేంద్ర మంత్రి వివరించారు.

**రేణుకాచౌదరిపై ప్రివిలేజ్ మోషన్:** పార్లమెంట్ ఆవరణలో కుక్కను తీసుకురావడమే కాక, పార్లమెంట్ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిజెపి ఎంపి షెహ్‌జాద్ పూనావాలా రాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై ప్రత్యేక హక్కుల తీర్మానం ప్రస్తుతం పరిశీలనలో ఉందని రాజ్యసభ ఛైర్మన్ వివి రాధాకృష్ణన్ తెలిపారు. ప్రివిలేజ్ మోషన్‌పై రేణుకాచౌదరి స్పందిస్తూ, తానేమీ పార్లమెంట్ సభ్యులను కించపరచలేదని వ్యాఖ్యానించారు.

## మృతుల కుటుంబంలోని 13 యేళ్ల బాలుడితో హంతకుడికి మరణశిక్ష అమలు

### అఫ్ఘాన్‌లో కొనసాగుతున్న తాలిబన్ల ఉరితీతలు



**కాబూల్, డిసెంబరు 3:** ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల పాలనలో అనాగరిక, ఆటవిక న్యాయం మరోసారి బయటపడింది. ఒకే కుటుంబంలో 13 మందిని దారుణంగా హత్య చేసిన వ్యక్తికి, మృతుల కుటుంబానికి చెందిన 13 ఏళ్ల బాలుడి చేత మరణశిక్షను అమలు చేయించారు. కోస్త్ ప్రావిన్స్‌లోని ఓ క్రీడా మైదానంలో సుమారు 80,000 మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ బహిరంగ శిక్షను అమలు చేయడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. మంగళ్ అనే వ్యక్తి సుమారు 10 నెలల క్రితం అబ్దుల్ రెహమాన్‌తో పాటు అతని కుటుంబంలోని 13 మందిని, అందులో తొమ్మిది మంది పిల్లలను హత్య చేశాడు. ఈ కేసులో దోషిగా తేలిన మంగళ్‌కు తాలిబన్ల సుప్రీంకోర్టు "కిసాస్" (ప్రతీకారం) చట్టం కింద మరణశిక్ష విధించింది. ఈ శిక్షను అమలు చేసేందుకు అధికారులు ప్రజలను బహిరంగంగా ఆహ్వానించారు. శిక్ష అమలుకు ముందు, దోషిని క్షమించే అవకాశం ఉందా అని ఆ 13 ఏళ్ల బాలుడిని అడిగారు. అయితే, అందుకు ఆ బాలుడు నిరాకరించడంతో అతని చేతికే తుపాకీ ఇచ్చి దోషిని కాల్చి చంపమని ఆదేశించారు. 2021లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇలా న్యాయవ్యవస్థ ద్వారా మరణశిక్ష అమలు చేయడం ఇది 11వ సారి. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి తీవ్రంగా స్పందించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని మానవ హక్కుల ప్రత్యేక ప్రతినిధి రిచర్డ్ బెన్నెట్ ఈ చర్యను అమానవీయమైన, క్రూరమైన శిక్ష అని అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఇలాంటి వాటిని తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. తాలిబన్లు షరియా చట్టం పేరుతో బహిరంగ ఉరిశిక్షలు, కొరడా దెబ్బలు వంటి కఠిన శిక్షలను తిరిగి ప్రవేశపెట్టడంపై మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## రూ.53 లక్షల వాచ్‌తో

### సిద్ధరామయ్య మరోసారి వైరల్



**బెంగళూరు,డిసెంబరు 3:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి తన ఖరీదైన వాచ్ కారణంగా మళ్లీ వార్తల్లో నిలిచారు. తనను తాను సోషలిస్టు నేతగా అభివర్ణించుకునే ఆయన, తాజాగా రూ. 43 లక్షలకు పైగా విలువైన వాచ్ ధరించి కనిపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గతంలో హుబ్లో వాచ్‌తో తీవ్ర వివాదంలో చిక్కుకున్న ఆయన, ఇప్పుడు మరోసారి అదే తరహా విమర్శలను ఎదుర్కొంటున్నారు. డికె ఇంట్లో జరిగిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరి చేతులకు కార్టియర్ బ్రాండ్ వాచ్‌లు ఉండగా, అందరి దృష్టి సిద్ధరామయ్య ధరించిన వాచ్‌పైనే పడింది. ఆయన చేతికి ఉన్నది శాంటోస్ డి కార్టియర్ మోడల్ అని, దాని ధర రూ. 43 లక్షల 20 వేలు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పూర్తిగా 18 క్యారెట్ల రోజ్ గోల్డ్‌తో తయారు చేసిన అత్యంత ఖరీదైన మోడల్. ఇదే తరహాలో 2016లోనూ సిద్ధరామయ్య తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. అప్పట్లో ఆయన రూ. 50 నుంచి 70 లక్షల విలువైన వజ్రాలు పొదిగిన హుబ్లో వాచ్ ధరించడంపై ప్రతిపక్షాలు దుమారం రేపాయి. పేదల పక్షపాతిగా చెప్పుకునే నేత ఇంతటి ఖరీదైన వస్తువులు ఎలా వాడతారని నిలదీశాయి. ఆ సమయంలో సిద్ధరామయ్య స్పందిస్తూ.. ఆ వాచ్‌ను దుబాయ్‌లో ఉండే తన స్నేహితుడైన ఒక ఎన్నారై డాక్టర్ బహుమతిగా ఇచ్చారని, అది సెకండ్ హ్యాండ్ వాచ్ అని వివరణ ఇచ్చారు.

## భారత్‌తో యుద్ధానికి ఆసిమ్ మునీర్ తహతహ!



**రావల్పిండి, డిసెంబరు 3:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్, ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఆసిమ్ మునీర్ భారత్‌తో యుద్ధం చేయాలని తహతహలాడుతుంటే, తన సోదరుడు ఇమ్రాన్ ఖాన్ మాత్రం పొరుగు దేశంతో స్నేహాన్ని కోరుకుంటారని ఆమె అన్నారు. ఒక ఆంగ్ల ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఆసిమ్ మునీర్ ఛాందసవాద ఇస్లామిస్ట్. అందుకే ఇస్లాంను విశ్వసించని వారితో యుద్ధం చేయాలని ఆయన కోరుకుంటున్నారు. ఇమ్రాన్ ఖాన్ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి భారత్‌తో, చివరికి బీజేపీతో కూడా స్నేహం చేయడానికి ప్రయత్నిస్తారు. కానీ, మునీర్ లాంటి వ్యక్తి ఉన్నప్పుడు భారత్‌తో యుద్ధం తప్పదని అలీమా స్పష్టం చేశారు. ఈ ఏడాది మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిన విషయం తెలిసిందే. గతంలో ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు, ఆయన భార్య బుష్రా బీబీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణకు అప్పటి ఐఎస్ఐ చీఫ్‌గా ఉన్న మునీర్ ఆసక్తి చూపారు. దీంతో ఆగ్రహించిన ఇమ్రాన్, మునీర్‌ను ఎనిమిది నెలల్లోనే ఆ పదవి నుంచి తొలగించారు. అప్పటి నుంచి వారి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి రావల్పిండిలోని అదియాలా జైల్లో ఉన్నారు. ఇటీవల ఆయన మరో సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్ జైల్లో కలిసి, తన సోదరుడిని మానసికంగా హింసిస్తున్నారని ఆరోపించారు.

## బెంగాల్ ‘సర్’పై ప్రధానిమోడీ బిజెపి ఎంపిలకు మార్గనిర్దేశనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పశ్చిమబెంగాల్ లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీల కు ప్రధాని నరేంద్రమోడీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోడీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు.

## సంక్షిప్తంగా..

### వలసలపై ఆంక్షలు విధిస్తే సొంత ప్రయోజనాలకు దెబ్బ : జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగ శాఖ మంత్రి జైశం కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, నైపు ణ్యం కలిగిన ఉద్యోగుల రాక పోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. ఢిల్లీలో ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్లే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాక పోకలకు, ఈ సంక్షోభానికి ఎటు వంటి సంబంధం లేదు. వల సలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపా రాలను విదేశాలకు విస్తరించాయి.

### గాజాలో పెళ్లి సందడి.. పెద్దఎత్తున సామూహిక వివాహాలు



**గాజా, డిసెంబర్ 3:** గాజా రెండేళ్లపాటు బాంబ్ దాడులతో దద్దరిల్లింది. భీకర దాడులతో గాజా కకావికలం అయింది. ఇటీవల గాజా, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం జరగడంతో ప్రస్తుతం ప్రశాంతంగా ఉంది. దీంతో ఎప్పు డెప్పుడా అంటూ ఎదురుచూసిన జంటలన్నీ ఒకేసారి వివాహ బంధంలోకి అడుపెట్టాయి. పెద్ద ఎత్తున సామూహిక వివాహాలు జరిగాయి. దీంతో గాజాలో సందడి వాతవరణం నెలకొంది. గాజాలో 54 జంటలు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాయి. గాజాలోని ఖాన్ యూనిస్‌లోని హమద్‌నగర్‌లో జరిగిన వేడుకలో 54 పాలస్తీనా జంటలు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ వేడుక సందడి సందడిగా సాగింది. గాజాలో 2 మిలియన్ల మంది నివాసం ఉంటున్నారు. యుద్ధం కారణంగా అనేక మంది నిరాశ్రయలయ్యారు. ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడులతో భవనాలు నేలమట్టం అయ్యాయి. యుద్ధ సమయంలో బంధువుల ఇళ్లకు వెళ్లి తలదాచుకున్నారు.

### పాక్ ఐఎస్ఐకి గూఢచర్యం కేసులో లాయర్ అరెస్ట్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపై హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన న్యాయవాది రిజ్వాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు డబ్బులు తీసుకోవడానికి ఏడుసార్లు అమృత్‌సర్ వెళ్లినట్లు తేలింది. ఈ విషయం పోలీసుల అదుపులో ఉన్న రిజ్వాన్ స్నేహితుడు ముషారఫ్ అలియాస్ పర్వేజ్ ద్వారా తేలింది. మూడేళ్ల క్రితం సోహ్నా కోర్టులో రిజ్వాన్, ముషారఫ్‌కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి వారిద్దరూ మంచి స్నేహతులయ్యారు. ఆ తర్వాత ఇద్దరూ వృత్తిరీత్యా వేరువేరు ప్రాంతాలకు వెళ్లిపోయారు. ముషారఫ్ ప్రాక్టీస్ కోసం నుహ్ కోర్టుకు వెళ్లగా.. రిజ్వాన్ గురుగ్రామ్ కోర్టుకు వెళ్లాడు. అయినప్పటికీ తరచూ కలుసుకునే వాళ్లు. అయితే, రిజ్వాన్ తరచూ అమృత్‌సర్ వెళ్లేవాడని ముషారఫ్ పోలీసులకు తెలిపాడు. ఈ జులైలో అతడితో కలిసి తాను కూడా అమృత్‌సర్ వెళ్లినట్లు చెప్పాడు.


### నాన్‌ఏసి ప్యాసింజర్లకు జనవరి నుంచి బెడ్‌రోల్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రైలుప్రయాణం మరింత సౌకర్యంగా ఉండేందుకువీలుగా రైల్వే మంత్రిత్వశాఖ కొత్త కొత్తవసతులు కల్పిస్తోంది. నాన్ ఎసి స్లీపర్‌కోచ్‌లోప్రయాణించేవారికి కూడా బెడ్‌షీట్లు, దిండ్లు అందించనున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. ఈ సౌకర్యం ఇప్పటివరకూ ఫస్ట్, సెకండ్, థర్డ్ ఎసి కోచ్‌లలో మాత్రమే లభించేంది. గరీబ్‌రథ్ వంటి కొన్ని ప్రత్యేక రైళ్లలో బెడ్‌రోల్‌కావాలంటే అదనంగా రూ.25 చెల్లించాల్సి ఉంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. బెడ్‌రోల్స్‌లో రెండు దిండ్లు, రెండు బెడ్‌షీట్లు, ఒక దుప్పటి, ఒక టవల్ ఉంటాయి. స్లీపర్ క్లాస్ బెడ్‌రోల్స్ కొన్ని రైళ్లకే ఉండేది. అలాంటిది 2023-24 చలికాలం నుంచి నాన్‌ఏసి స్లీపర్‌ప్రయాణీకులకు అద్దెకు బెడ్‌షీట్లు ఇస్తోంది.

ప్రయాణీకులనుంచి మంచి స్పందన కూడా లభించిందన్నారు.

అదనంగా అద్దెఛార్జి 50 మాత్రమే తీసుకుంటారని తెలిపారు. 2026 జనవరి ఒకటినుంచి ఈ సౌకర్యం తొలుత చెన్నై డివిజన్ దక్షిణరైల్వేలో ప్రారంభిస్తారు.

## కేబినెట్‌మీట్‌లో నిద్రపోయిన అమెరికా అధ్యక్షుడు!



**వాషింగ్టన్, డిసెంబరు 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన ఆరోగ్యం విషయంలో వార్తల్లో నిలిచారు. నిన్న వైట్‌హౌస్‌లో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్ సమావేశంలో ఆయన నిద్రమత్తులో జోగుతున్నట్లు కనిపించడం చర్చనీయాంశంగా మారింది. తాను 25 ఏళ్ల క్రితం కన్నా ఎంతో చురుగ్గా ఉన్నానని మీడియా ముందు ప్రకటించిన కొద్దిసేపటికే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశం ప్రారంభంలో తన ఆరోగ్యంపై వస్తున్న కథనాలను ట్రంప్ తీవ్రంగా ఖండించారు. అయితే, మీటింగ్ మొదలైన 15 నిమిషాల నుంచే ఆయన కళ్లు మూతలు పడుతున్నట్లు కనిపించారు. పలువురు క్యాబినెట్ మంత్రులు తమ శాఖల పనితీరును వివరిస్తుండగా, ట్రంప్ పలుమార్లు 10 నుంచి 15 సెకన్ల పాటు కళ్లు మూసుకుని కునుకు తీస్తున్నట్లు వీడియో ఫుటేజీలో రికార్డయింది. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆయన పక్కనే కూర్చుని మాట్లాడుతున్నప్పుడు కూడా ట్రంప్ నిద్రమత్తులోనే ఉన్నారు. అయితే, ఈ ఆరోపణలను వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తోసిపుచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ సమావేశాన్ని ఎంతో శ్రద్ధగా వింటున్నారని, మొత్తం మీటింగ్‌ను ఆయనే నడిపించారని ఆమె స్పష్టం చేశారు. సమావేశం చివర్లో విలేకరుల ప్రశ్నలకు ఆయన దీటుగా సమాధానాలు చెప్పడమే ఇందుకు నిదర్శనమని ఆమె అన్నారు. ఇటీవలి కాలంలో 79 ఏళ్ల ట్రంప్ ఆరోగ్యంపై తరచూ వార్తలు వస్తున్నాయి. ఆయన క్రానిక్ వీనస్ ఇన్సఫిషియన్సీ అనే రక్తనాళాల సమస్యతో బాధపడుతున్నట్లు వైట్‌హౌస్ గతంలో వెల్లడించింది. అయితే, అక్టోబర్‌లో జరిపిన వైద్య పరీక్షల అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారన్నారు.

4-12Pg6exHMNWJQE.qxd:4-12Pg6exHMNWJQE.qxd 1/1/02 5:45 AM Page 1



## పార్లమెంటులో ప్రధాని వ్యాఖ్యలు సరికాదు

**సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ**

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతిపక్షాలను పార్లమెంట్ సమావేశాల వేదికగా ప్రధాని మోడీ కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యల్ని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తప్పుబట్టారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తితే అది ఎందుకు డ్రామా అవుతుందో మోడీ సమాధానం చెప్పాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 ఏళ్లలో మోడీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ గణనీయంగా తగ్గిందన్నారు. 2014లో రూ.60 ఉంటే అది ప్రస్తుతం రూ.90.13కు చేరుకుందని తెలిపారు. రూ.55 లక్షల కోట్ల అప్పును రూ.200 లక్షల కోట్లకు పెంచారని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేకపోతున్నారని పేర్కొన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మాజీ మంత్రి థామస్ ఐజాక్‌పై అక్రమ కేసులు బనాయించారన్నారు. కేవలం అప్రజాస్వామిక విధానాలతో మోడీ ప్రభుత్వాన్ని నడపగలనని భావిస్తున్నారన్నారు. ఇందుకు ఆయన తగిన మూల్యం చెల్లిస్తారన్నారు.

### మెగా పేరెంట్, టీచర్ సమావేశాల్లో టిడిపి కార్యకర్తలేంటి?

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5న పాఠశాలల్లో జరగనున్న మెగా పేరెంట్, టీచర్ సమావేశాల్లో పాల్గొనాలని టిడిపి కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. అధికారిక కార్యక్రమాల్లో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనాలని చెప్పడం పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు తేడా లేకుండా చేయడమేనన్నారు. పాఠశాల అకడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైంది కాదని, విద్యా కమిటీలు, తల్లిదండ్రులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలని కోరారు. బయట వ్యక్తులు, విద్యార్థి సంఘాలు విద్యా సంస్థల్లోకి ప్రవేశించరాదని, ఒకపక్క జిఓ ఇచ్చి మరోపక్కన తమ పార్టీ కార్యకర్తలను విద్యా సంస్థల్లో జరిగే సమావేశాల్లో పాల్గొనాలని చెప్పడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని వెల్లడిస్తోందని విమర్శించారు. విద్యాసంస్థల్లో బయట వ్యక్తులనే పేరుతో విద్యార్థి సంఘాలను నిషేదిస్తూ జిఓ జారీ చేయడాన్ని రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులందరూ నిరశించినా ప్రభుత్వం తన మొండివైఖరి కొనసాగిస్తోందని వివరించారు.

### విద్య, వైద్యం ప్రైవేటీకరణతో వ్యవస్థ చిద్రం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

విజయవాడ, డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి: విద్యా, వైద్య రంగాల ప్రైవేటీకరణతో వ్యవస్థ చిద్రం అవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటుకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం తెరతీసింది. రాష్ట్రంలో విద్యారంగాన్ని శాసించే స్థాయికి శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ యూనివర్సిటీలు చేరుకున్నాయి. పిపిపి పద్ధతిలో 10 మెడికల్ కాలేజీలతోపాటు తొలివిడతగా 4 బోధనాసుపత్రులను ప్రైవేటుకు అప్పగించేందుకు చంద్రబాబు సర్కార్ రంగం సిద్ధం చేసింది. ప్రభుత్వ భూమి, వనరులు, భవనాల నిర్మాణం, సిబ్బంది నియామకం, జీతాల చెల్లింపు వంటి వందల కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటు శక్తులకు అప్పగిస్తున్నది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 107, 108లను రద్దు చేయాలి. పిపిపి విధానానికి స్వస్తిపలికి మెడికల్ కాలేజీలను, బోధన ఆసుపత్రులను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని కోరారు.

### పిటిఎంలను టిడిపి ప్రచార కేంద్రాలుగా మార్చొద్దు: ఎస్‌ఎఫ్ఐ

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి: మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ (పిటిఎం)లను టిడిపి ప్రచార కేంద్రాలుగా మార్చొద్దని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ సమావేశాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని ఆదేశించడాన్ని తీవ్రంగా వ్యతి రేకిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.రామ్మోహన్‌రావు, కె.ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సమస్యలు విద్యారంగ అభివృద్ధి చర్చించే వేదికగా ఉండాలని, రాజకీయ వేదికగా ఉండకూడదని సూచించారు. విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదని ఒకవైపు సర్క్యులర్‌ను విడుదల చేసిన కూటమి ప్రభుత్వం.. మరోవైపు నేరుగా పాఠశాలల సమావేశాలకు పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆదేశించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒకవైపు విద్యాసంస్థల్లోకి రాజకీయ ప్రసంగాలు, కార్యకలాపాలు, జెండాలు వద్దని చెప్తూనే వారి పార్టీ కార్యకర్తలతో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని అనుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఈ నెల 5న జరిగే పిటిఎం సమావేశాలకు విద్యార్థి సంఘాలకు అనుమతులిచ్చి, విద్యార్థి సమస్యలు, అకడమిక్, మౌలిక సదుపాయాలపై చర్చించాలని కోరారు. ఈ సమావేశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. విద్యారంగంలో సమస్యలు గాలికొదిలేసి ఇప్పుడు అది కప్పిపుచ్చేందుకు పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో ఆలయ పౌరోహితులు అర్ధగిరి ప్రసాద్ పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే జ్వాలాతోరణానికి సంబందించిన పూజలు బుధవారం ఉదయం ఆలయంలోని నంది మండపం ఎదురుగా నిర్వహించారు. ఓ వైపు అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు అభిషేక గురుకుల్ వరదా గురుకుల్, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయంమేరకు పెద్దనంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన తాటి మానుకు పూజలు జరిపారు. ఇక్కడ కలశస్థాపన గావించారు. పౌరోహి తులు వేద మంత్రాలను పఠిస్తుండగా అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినానాథన్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, అభిషేక గురుకుల్స్ వరదగురుకుల్, నిరంజన్ గురుకుల్, దండ నాయకుడు డాక్టరనఅచ్చితా గురుకుల్ పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, ఆలయ డిప్యూటి కార్యనిర్వహణాధికారి ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ పాల్గొన్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షించారు.

## దక్షిణకైలాసంలో 'గంగజాతర' సంబరాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త: పుణ్యక్షేత్రంగా, శైవక్షేత్రంగా ప్రసిద్ధిపొందిన దక్షిణకైలాసమైన శ్రీకాళహస్తిలో ప్రతినెలా ఓ ధార్మిక కార్యక్రమం ప్రత్యేకతగా సాగుతోంది. ఈ ఏడాది జాతరకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఉంది. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సారథ్యంలో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు. దేశంలోనే మంచు కాలం జాతర నిర్వహించే ఒకే ఒక ప్రాంతం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమంలోను దేవస్థానం భాగస్వామ్యం ఉంటోంది. మంచుకాలంలో పండుగ నెల ధనుర్మాసం ప్రారంభానికి ముందు నిర్వహించే ఏడు గంగమ్మల జాతర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఏ ఏడాదికాఏడాది జాతర సంబరాల్లో నిర్వాహకులు ప్రత్యేకతను ఆపాదిస్తున్నారు యువకమిటీల సారథ్యంలో నిర్వహించే జాతరకు యువకులు అలంకారాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈఏడాది కూడా యువకమిటీలు చొరవచూపి భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. పదిహేను రోజులుగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అమ్మవార్లకు బంగారు వెండినగలను కూడా తయారుచేస్తున్నారు. ఏడు గంగమ్మలకు సారెను అందించేందుకు మేళతాళాలు మంగళ వాయిద్యాలు ఏర్పాటు చేస్తున్నారు. సారెను అందించేందుకు ముత్యాలమ్మగుడివీధిలో మామిడి తోరణాలు, అరటిచెట్లతో ఇరువైపులా ముస్తాబులు చేశారు.

**పెండ్లిమండపం కమిటీ ఏర్పాట్లు**

శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న ఏడుగంగమ్మల జాతరలో పెండ్లిమండపం గంగమ్మ కమిటీ యువకులు తమదైనశైలిలో ఏర్పాట్లతో పాటు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. సప్పరాల విషయంలో ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఆదివారం రాత్రి చాటింపుకు సన్నాహాలు చేపట్టారు. ఈ నెల 9న మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏడు ప్రాంతాల్లోని గంగమ్మలను ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడుగంగమ్మల ఆలయం వద్దకు చేర్చి అక్కడ పసుపుముద్దలతో అమ్మవారిని తయారుచేసి దీపం వెలిగించి బలి ఇవ్వడం ఆనవాయితీ. అయితే సప్పరాల విషయంలో ఎవరికి వారు ప్రత్యేకతను చోటు చేసుకుంది. రక రకాల సప్పరాను రూపకల్పనకు రూపొందిస్తున్నారు.

## భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ పూర్తి చేయండి

**రైల్వే మంత్రికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



ఏలూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త: హైదరాబాద్, విశాఖ మధ్య దాదాపు 150 కిలోమీటర్ల దూరం తగ్గించి, నాలుగు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలు, మూడు ఎస్టి అసెంబ్లీ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ వెళ్లే అత్యంత ముఖ్యమైన భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ పనులను త్వరగా చేపట్టాల్సిందిగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ, భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్‌కు సంబంధించి డీపీఆర్ సిద్ధమైందని అధికారులు చెబుతున్నారని, దానిపై త్వరగానే నిర్ణయం తీసుకొని పనులు వెంటనే మొదలుపెట్టే విధంగా రైల్వే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఒక లేఖను కేంద్ర మంత్రికి అందించారు. ఈ రైల్వే లైన్ కోసం అవసరమైన భూమిని ఉచితంగా అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పిన ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఆర్థిక వనరులు తక్కువగా ఉన్న కారణంగా 100 శాతం రైల్వే నిధులతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని గతంలోనే కోరిన విషయాన్ని కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన లేఖలో గుర్తుచేశారు. అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే మంజూరైన 11 ఆర్వోబీ/ ఆర్యూబీల పనులను కూడా త్వరగా మొదలు పెట్టాలని కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మరో లేఖ అందించారు. ప్రాధాన్యత ప్రాతిపదికన ఈ ఆర్వోబీల పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాల్సిందిగా తన లేఖలలో కేంద్ర రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## స్వాంతన కింద రూ.5 కోట్లతో నిధి

**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

సచివాలయం, డిసెంబరు 3 ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలు, సాంఘీక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి భరోసాగా స్వాంతన పథకం కింద కూటమి ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు విద్యార్థులు కుటుంబాలకు స్వాంతన చెక్కులను బుధవారం అమరావతి తాడేపల్లిలోని ఏపి ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యాలయంలో మంత్రి అందజేశారు. పల్నాడు జిల్లా ఆర్కేపురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం 10వ తరగతి విద్యార్థి టి.నిహారిక, ప్రకాశం జిల్లా రాచర్ల గురుకులం 10వ తరగతి విద్యార్థిని కొఠారి కర్ణ, బాపట్ల జిల్లా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం 7వ తరగతి విద్యార్థిని బి.శ్వేత ఇటీవల దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించారు. బుధవారం వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు మంత్రి డాక్టర్ స్వామి ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి రూ.3లక్షల చొప్పున మొత్తం రూ.9లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో రూ.5 కోట్ల నిధులు కేటాయించి స్వాంతన పథకం తీసుకొచ్చాం. అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించి భరోసానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ బి.లావణ్య వేణి, ఏపి ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ అడిషనల్ సెక్రటరీ సునీల్‌రాజ్ కుమార్, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ భవన్‌లో నాగాలాండ్, అసోం ఆవిర్భావ దినోత్సవాలు

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో నిర్వహించిన నాగాలాండ్, అసోం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, నాగాలాండ్ పచ్చని కొండలు, దట్టమైన అడవులు, అద్భుతమైన లోయలతో నిండి ఉందని, నాగాలాండ్ పండుగలకు ప్రసిద్ధి అని, అక్కడ ప్రతి గిరిజన తెగకు వారి స్వంత పండుగలు, ఆచారాలు ఉన్నాయని అన్నారు. అసోం సంవత్సరంలో మూడుసార్లు జరుపుకునే రంగురంగుల బిహు పండుగను గుర్తుకు తెస్తుందని, ఆ రాష్ట్రం ఆధ్యాత్మిక అనుభవాల అద్భుత భూమి అని, ముఖ్యంగా కామాఖ్య ఆలయం దీనికి ప్రత్యేక కేంద్రంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నాగాలాండ్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, అసోం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య వీడియో సందేశాలతో ప్రారంభమైంది, తరువాత ఐకాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నాగాలాండ్, అసోం జానపద నృత్యాలు జరిగాయి. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంత రాము, పి.ఎస్. సూర్యప్రకాష్, జాయింట్ సెక్రటరీ, లోక్ భవన్ అధికారులు, నాగాలాండ్, అసోం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంధుల క్రికెట్ టీమ్‌కు సిఎస్ అభినందనలు

సచివాలయం, డిసెంబరు 3 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ అంధుల క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను కలసింది. ఇటీవల అంధ మహిళల ప్రపంచ క్రికెట్ కప్ గెలుచుకున్న ఈ బృందం టీమ్ కెప్టెన్ దీపిక, టీమ్ సభ్యురాలు కరుణకుమారి నేతృత్వంలో సిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా అంధుల క్రికెట్ టీమ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన అంధులైన క్రికెటర్లను ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. సిఎస్‌ను కలసిన వారిలో ఏపి క్రికెట్ బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్న శరత్‌బాబు, కార్యదర్శి జి.రవీందర్, కోచ్ మరియు ట్రెజరర్ అర్జున అవార్డు గ్రహీత అజయ్‌కుమార్ రెడ్డి, టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ ఇండియా కెప్టెన్ దీపిక టిసి, టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ స్టార్ ప్లేయర్ కరుణకుమారి, టీం ఇండియా మేనేజర్ శిఖా శెట్టి, బోర్డు మేనేజ్ కె.కీర్తన, మెడికల్ హెడ్ డాక్టర్ జింకా లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీనారాయణ్ కుర్రా తదితరులు పాల్గొన్నారు.





## సాంకేతికతతో రైతన్నకు మూడు రెట్ల ఆదాయం

● రైతును రాజు చేసేలా ప్రభుత్వ ప్రణాళిక ● 3 మండలాల విలీనానికి సూత్రప్రాయ అంగీకారం: గంటా

ఆనందపురం, డిసెంబరు 3 ప్రభాతవార్త: సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికను జోడించడం ద్వారా రైతులు మూడు రెట్ల ఆదాయాన్ని ఆర్జించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బోని గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్యపరంగా డిమాండ్ ఉన్న పంటల ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. చక్కని ఆరోగ్యాన్ని అందించే మిల్లెట్ వంటలు తనకు ఎంతగానో నచ్చాయన్నారు. పంటలతో పాటు పువ్వులు వంటివి నిల్వ చేసుకోవడానికి రైతులు సొసైటీగా ఏర్పడితే, కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం ద్వారా వారికి సహకరించడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయని తెలియజేశారు. ఇనాం భూముల్లో తరాలుగా వ్యవసాయ చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్, మున్సిపల్ మంత్రి నారాయణ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని ప్రకటించారు. రైతుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చిత్రపటానికి గంటా సహా కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, వ్యవసాయ శాఖ ఏడీ చంద్రశేఖర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, బి.ఆర్.బి.నాయుడు, కోరాడ రమణ, ఎస్. సత్యవరప్రసాద్, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, కురుమిన లీలావతి, గండ్రెడ్డి స్వామినాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, కొప్పల రమేష్, ఎం.శివాజీ, రామరాజు, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, మజ్జి నందీష్, మొకర అప్పలనాయుడు, చందవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రం చేయండి



రాజంపేట, డిసెంబరు 3 ప్రభాతవార్త: రాజంపేట జిల్లా కేంద్రం ఆకాంక్ష మరోసారి ప్రజల నుంచి బద్దలైంది. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జెఎసి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన రాజంపేట ర్యాలీకి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వైసిపి అన్ని రాజకీయ పక్షాలు ఏకమయ్యాయి. ఉద్యమం ఊపొందుకుంది. రాజకీయ పక్షాలు ఊహించిన దానికంటే ప్రజల్లో జిల్లా కేంద్రం కావాలనే ప్రగాఢమైన ఆకాంక్ష మరోసారి ఉద్యమంలో బయటపడింది. రాజంపేట జిల్లా కేంద్ర మనోభావాలను ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాజంపేట సబ్ కలెక్టర్ భావనాను కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు వేలాదిగా అన్నమయ్య జిల్లా రాజంపేట పాత బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జేఏసీ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాజంపేటలో జిల్లా కేంద్రం చేయాలని రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజలు కోరుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబును కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తో చంద్రబాబు నాయుడు కలిసి కోరమన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిస్టిక్ కూడా తీసుకుపోయి సీఎం డిప్యూటీ సీఎంలను జిల్లా కేంద్రం విషయంలో హామీ ఇచ్చేలా ఒప్పిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట రైల్వే కోడూరు బద్వేల్ నియోజకవర్గం కలిపి రాజంపేట కేంద్రంగా జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రంగా ఉందని, డివిజన్ కేంద్రంగా ఉందని అటు రైలు సౌకర్యం కేవలం, 50 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల దూరంలో రెండు విమానాశ్రయాలు, జాతీయ రహదారి ఉందని ప్రజలు ఎప్పటినుంచో జిల్లా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పాలకులు ఇది గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, జనసేన, టిడిపి, బిజెపి, సిపిఐ, సిపిఎం నేతలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

### చేయని నేరానికి బాధ్యుడ్ని చేశారని బాలుడి ఆత్మహత్యాయత్నం

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లాలో ఘోరం చోటు చేసుకుంది. చేయని నేరానికి బాధ్యున్ని చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురై 15 ఏళ్ళ బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పామర్రు మండలం యడదిబ్బ గ్రామంలో కైలే యశ్వంత్(15) విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. దొంగతనం ఆరోపణతో యశ్వంత్ ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడు. తమ ఇంట్లో రూ.1500 కాజేసాడంటూ పొరుగింట్లో ఉండే వాళ్లు బాలుడిపై ఆరోపణలు చేశారు. తమ ఇంట్లో ఏది పోయిన నీదే బాధ్యత అంటూ బాలుడికి బెదిరించినట్లు సమాచారం. పొరుగింటి వారి బెదిరింపులతో యశ్వంత్ భయాందోళనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో యశ్వంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. బాలుడు జమీదగ్గుమిల్లి హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. యశ్వంత్ భౌతిక కాయాన్ని చూసి తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### శబరిమలకెళ్లి వస్తూ.. రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకులు మృతి

**మృతులు తిరుపతి జిల్లా వాసులు**

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 3 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుని శబరిమలైలో అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని కారణి గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కారు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు... కారణి గ్రామానికి చెందిన గురిజాల వేణు(49) కుమారుడు గురజాల నరేష్(30), చాతుర్య(9) వరదయ్యపాళెం మండలం గోవర్ధనపురం గ్రామానికి చెందిన మునితేజ అయ్యప్ప దీక్ష మాల వేసుకుని స్వామి దర్శనం కోసం కారులో బయలుదేరి శబరిమలై చేరుకుని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని మంగళవారం తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గ మధ్యలో కేరళలోని తేని టౌన్ సమీపంలో కారు అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొనడంతో పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది. సంఘటనలో కారు డ్రైవింగ్ చేస్తున్న నరేష్, పక్కనే ఉన్న వేణుకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వీరితో పాటు ప్రయాణిస్తున్న మునితేజ, చాతుర్యకు గాయాలయ్యాయి. తేని టౌన్‌లోని ఆస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వ హించి, గురువారం కారుని గ్రామానికి మృతదేహాలు వస్తాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## అన్నదాత సుఖీభవ కింద రూ.213 కోట్లు పంపిణి



జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త: ప్రభాతవార్త: పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో రైతన్నా... మీకోసం వర్క్ షాప్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పనవీడు రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనతో రైతులకు అవగాహన కలిగించడం రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మరింత విస్తీర్ణంలో ప్రకృతి సాగుచేసేలా రైతులలో అవగాహన పెంచాలని వ్యవసాయాధికారులు కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించడమే కాక అన్నదాత సుఖీభవ పథకం కింద రెండు విడతలలో లక్షా 60 వేల 968 మంది రైతులకు 213.31 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రైతులను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులతో పాటు అధికారులు తిలగించారు. జిల్లా వ్యవసాయాధికారి హాబీబ్ భాషా, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఓ, ఏడిఏ అనిల కుమారి, ఎంఏఓ షేక్ ఇమామిఖాసిమ్, ఏరువాక కేంద్రం ఏలూరు శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు, పెద్దపాడు మండల నాయకులు రవి, గుప్తా అనిల్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

4-12P g7exHMNWJQE.qxd:4-12P g7exHMNWJQE.qxd 1/1/02 5:48 AM Page 1



## రక్షణ, విద్యాశాఖల రోజువారి ఆహారంలో
# రొయ్యలు, చేపలను చేర్చాలి!

### - రాజ్యసభలో ఎంపి పాక సత్యనారాయణ



భీమవరం, డిసెంబరు 3 ప్రభాతవార్త: ఆక్వా ఉత్పత్తులకు అంతర్జాతీయ ఎగుమతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో ఆత్మనిర్భర్ భారత్ పథకంలో మన రొయ్యలను స్థానిక వినియోగానికి ప్రోత్సాహం కల్పించాలి... దీనివలన ఆక్వారైతులు ఎగుమతుల సంక్షోభాలను అధిగమించటానికి వీలుంటుంది అని రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ చెప్పారు. రాజ్యసభ సమావేశాలలో బుధవారం సాయంత్రం ఆక్వా రైతుల సమస్యలపై ప్రసంగించారు. ముఖ్యంగా రొయ్యలు చేపల ఎగుమతులకు ఉన్న అవరోధాలను అధిగమించడానికి ఆయన కొన్ని సూచనలు చేశారు. ప్రస్తుతం మన ఆక్వా మార్కెట్ అంతర్జాతీయంగా 75 శాతం వాటాతో గ్లోబల్ లీడర్‌గా ఉందన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 70శాతం వాటా ఉందన్నారు. కొంతకాలంగా మన వ్యాపారంపై అమెరికా వాణిజ్య ఆంక్షలు విధించిన నేపథ్యంలో అంతర్జాతీయంగా మన ఆక్వా ఎగుమతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో మన ఆక్వా ఉత్పత్తులకు డొమెస్టిక్ వినియోగం పెంచడం ద్వారా ఈ రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రోజువారి ఆహారంలో ఆక్వా ఉత్పత్తుల తినడం చాలా ఆరోగ్యకరమన్నారు. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి మంచి ప్రోటీన్ అందుతుందన్నారు. రోగ నిరోధక శక్తి కూడా ఉంటుందని చెప్పారు. అందువలన ప్రధానంగా రక్షణ శాఖలో సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ లాంటి డిఫెన్స్ విభాగంలో ఉన్న క్యాంటీన్లకు ఈ ఆక్వా ఉత్పత్తులను చేర్చాలని, దీనికి సంబంధించి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే విద్య శాఖకు సంబంధించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకానికి, అంగన్వాడి విద్యార్థులకు పోషక ఆహారంలో భాగంగా ఆక్వా ఉత్పత్తులను అందించవచ్చు అన్నారు. ఆక్వా ఉత్పత్తుల వినియోగం వలన వారిలో ఆరోగ్య పరిస్థితిలు బాగా మెరుగు పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి మన దేశ సైనికులకు, విద్యార్థులకు ఆహారంలో ఆక్వా ఉత్పత్తులను చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకుంటే దేశంలోనే అత్యధిక ఆక్వా సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుందన్నారు. మరొక వైపు అంతర్జాతీయంగా ఆక్వా ఎగుమతుల సంక్షోభాన్ని కూడా ఎదుర్కోవటానికి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పాక సత్యనారాయణ వివరించారు.



## ఉద్యోగులకు, పెన్షనర్లకు హెల్త్ కార్డులపై
# మెరుగైన వైద్యం అందించాలి

### - ఎపి ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్


భీమవరం, డిసెంబరు 3 ప్రభాతవార్త: గత ప్రభుత్వంలో చట్టపరంగా ఉద్యోగులు పొందాల్సిన బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం దశలవారీగా చెల్లించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం చేపట్టిన ఆందోళన కార్యక్రమాలే కారణమని ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సంఘం అడ్ హక్ కమిటీ ఏర్పాటు కార్యక్రమం భీమవరం త్యాగరాజ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న విద్యాసాగర్ మాట్లాడుతూ తక్షణమే 12వ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డ్స్ సరిగా వినియోగం లోకి రావటం లేదని దీని వలన ఉద్యోగ వర్గం తీవ్రంగా నష్టపోతున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం 10,280 మందికి క్రమబద్ధీకరణ చేస్తామని కేవలం 2,800 ఉద్యోగులనే క్రమబద్ధీకరణ చేసారని, మిగతా వారిని కూడా క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ, వార్డ్ సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పెన్షనర్లకు గత ప్రభుత్వం తొలగించిన అడిషనల్ క్వాంటామ్ ఆఫ్ పెన్షన్ తగ్గించారని దాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు. ముఖ్యఅతిథి పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని సభకి హామీ ఇచ్చారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా అడ్ హక్ కమిటీ ప్రకటించారు. చైర్మన్‌గా ఉదిసి వెంకట పాండురంగారావు, పోతన సుకుమార్ ఫైనాన్స్ మెంబర్‌గా అల్లూరి శ్రీనివాస రాజు, మెంబర్స్‌గా ఎంఆర్‌కె రాజు, దేవాబత్తుల నాగదేవి ఇంజేటి రమేష్, సుంకర వెంకటేష్‌లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనుమరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు శివప్రసాద్, రాంప్రసాద్, జెఏసి నాయకులు ఆర్ఎస్ హరనాథ్, రాష్ట్ర ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణారెడ్డి, రాష్ట్ర విమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు తోట కుసుమ కుమారి పాల్గొన్నారు.



## హెచ్‌ఓడి టవర్ల నిర్మాణ కార్మికులకు శిక్షణ

గుంటూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజారాజధాని అమరావతిలో ఎపి సిఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హెచ్‌ఓడీ టవర్ల 1, 2 ప్రాజెక్ట్‌లో వర్క్ అట్ హైట్, ఫాల్ ఫ్రమ్ హైట్ రెస్క్యూ ఆపరేషన్ స్కాఫోల్డింగ్ సేఫ్టీ ట్రైనింగ్, మాక్ డ్రిల్‌ను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్‌డీఏ) విజయవంతంగా నిర్వహించింది. భవన నిర్మాణ పనులలో భాగంగా అత్యంత ఎత్తులో నిర్వహించే నిర్మాణ కార్యక్రమాలలో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, కార్మికులలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని ప్రముఖ భద్రతా సంస్థ అయిన కరం సేఫ్ సహకారంతో, హెచ్‌ఓడీ టవర్లు 1, 2 నిర్మాణ కాంట్రాక్టర్ షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరంజాల మీద ఎత్తులో పనులు చేసే సందర్భాలలో అనుసరించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే పద్ధతులపై కార్మికులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీ సిఆర్‌డీఏ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, సిఆర్‌డీఏ సీనియర్ ఓహెచ్ఎస్ అధికారి గుడివాడ గోపీకృష్ణ, సీనియర్ లేబర్ ఓహెచ్ఎస్ మేనేజర్లు బోయ శ్రీధర్‌రెడ్డి, పీజీఎంసీ ప్రతినిధులు, కాంట్రాక్టర్ సిబ్బంది, కార్మిక బృందం పాల్గొని కార్యక్రమం సాఫీగా సాగేలా సమన్వయం చేశారు.

# ఉక్కు కార్మికులు ఉక్కిరి బిక్కిరి




- ఉద్యోగాల కోత... వేతనాలపై కత్తి
- యాజమాన్యం దౌర్జన్యం... ప్రభుత్వాల నిశ్శబ్దం
- తుగ్లక్ నిర్ణయాలు... కార్మికులు ఆగ్రహం

గాజువాక, డిసెంబరు 3 ప్రభాతవార్త: విశాఖస్టీల్ ప్లాంట్‌లో కార్మికులపై అన్యాయాలు, యాజమాన్యం చేస్తున్న అడ్డదారులు మళ్లీ తీవ్రంగా చర్చనీయాంశంగా మారాయి. ఉక్కు యాజమాన్యం తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాలతో కార్మికుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. ఉత్పత్తి పేరుతో వేతనాలను ముడిపెట్టడం, కార్మికుల తొలగింపులను న్యాయంగా చూపించే ప్రయత్నాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పూర్తిస్థాయి నిరక్ష్యం ఇవన్నీ కలిసి వేలాది కుటుంబాలను వీధి బాట పట్టిస్తున్నాయని కార్మిక సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. 64 గ్రామాలు, 26 వేల ఎకరాలు, 32 మంది ప్రాణ త్యాగం... విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పడ్డ విశాఖ ఉక్కు కర్మాగారం నేడు ప్రైవేటికరణ దిశగా అడుగులు వేయడం దారుణమని కార్మికలోకం అగ్గిమీద గుగ్గిళమవుతుంది.

ఉక్కు కర్మాగారంలో గణాంకాల ప్రకారం.. ఎమ్ఎమ్ డిపార్ట్మెంట్, మార్కెటింగ్, రోలింగ్ మిల్స్ ఎస్ఎమ్ఎస్, బ్లాస్ట్ ఫర్నేసు, సింటర్ ప్లాంట్, సీవో, సీసీపీలలో తొలుత అధికారులు, ఉద్యోగులు 18 వేల మంది ఉండే వారు. ప్రస్తుతం 9వేల 5వందల మంది ఉన్నారు. ఉద్యోగ విరమణ, స్వచంద ఉద్యోగ విరమణ చేసిన తరువాత 8 వేల 5 వందమంది ఉన్నారు. ఇక కాంట్రాక్టు కార్మికులైతే మొదట 15వేల మంది ఒప్పంద కార్మికులు ఉండేవారు. ఆ తరువాత ఉక్కు యాజమాన్యం వివిధ కారణాల చేత సుమారు 6వేల 5 వందల మందిని విధుల నుంచి తొలగించారు. తాజాగా గత సోమవారం 450 మందిని తొలగించింది. మరో 200 మందిని ఈ నెల చివరన తొలగించేందుకు ప్రయత్నిస్తుంది. దీంతో 7వేల నుంచి 8వేల మంది మిగిలిన పరిస్థితి. ఉత్పత్తి తగ్గిందనే పేరుతో కార్మికులపై మొత్తం భారం మోపుతూ, వ్యయాలు తగ్గించాలనే నెపంతో కార్మిక జీవితాలను పణంగా పెడుతోందని కార్మిక సంఘాల తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఉత్పత్తి ఆధారంగా వేతనాల చెల్లింపు కార్మికులపై శిక్ష విధానమేనని, ఉత్పత్తి తగ్గితే వేతనం కూడా తగ్గాలనే తాజా విధానం పై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నెలనెలా స్థిరత్వం లేని జీతాలు వస్తున్నాయనీ, దాంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక క్లేశాలు అనుభవిస్తున్నాయని కార్మికులు చెబుతున్నారు. ఉత్పత్తి యాజమాన్యం ప్లాన్ తప్పిదాల వల్ల తగ్గినా, శిక్ష మాత్రం కార్మికులకే ఎందుకు? అని ప్రశ్నిస్తున్నారు. సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం, పనిస్థలాల్లో కనీస భద్రతా చర్యలు పాటించకపోవడం వల్ల గతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అయినా యాజమాన్యం అసలు పట్టించుకోవడం లేదని యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్పత్తి పేరుతో ప్రాణాలు తీసుకోవడమే యాజమాన్యం లక్ష్యం అయిపోయింది" అని వారు మండిపడుతున్నారు.

### యాజమాన్యం దౌర్జన్యం.. ప్రభుత్వాల నిశ్శబ్దం

ఉక్కు యాజమాన్యం తుగ్లక్ నిర్ణయాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు, ఉక్కు ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు భరోసా ఇస్తామనిమొత్తం మీద కార్మికులకు ఉపశమనం కల్పిస్తామని ఘనంగా హామీలు ఇచ్చింది. కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే అవన్నీ మరుగున పడ్డాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్వాసితులు ఇప్పటికీ శాశ్వత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఉక్కు యాజమాన్యం నిర్ణయాలపై ఎవరు నోరు మెదపటం లేదని, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు అవిరైపోయాయని కార్మిక సంఘాలు వాపోతున్నాయి. తొలగింపులతో వేలాది కాంట్రాక్టు కార్మికులు కుటుంబాలతో కలిసి అక్షరాలా రోడ్డున పడ్డారు. అయినా యాజమాన్యం స్పందించకపోవడమే గాక, పరిష్కారం కోసం కనీస సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా ఎటూ వెళ్లని పరిస్థితిని సృష్టించిందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి.

### కార్మికుల్లో ఆగ్రహం...

కార్మిక సంఘాలు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో, అధికారులతో భేటీ అయ్యేందుకు ప్రయత్నించినా స్పందన ఏమీ రాలేదని నాయకులు చెబుతున్నారు. ఉక్కు కార్మికుల వేదనను అధికార యంత్రాంగం పూర్తిగా పట్టించుకోవడం లేదన్న భావన కార్మికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ఈ అన్యాయాలపై స్టీల్ ప్లాంట్ పరిసరాల్లో రోజూ నిరసనలు, రచ్చబండ కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని ప్లాంట్ పరిస్థితిని పరిశీలించి, కార్మికులకు న్యాయం చేయాలంటూ యూనియన్లు హెచ్చరిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఉక్కు ప్లాంట్ వద్ద భారీ ఉద్యమాలకు మేము సిద్ధం అని కార్మిక నాయకులు ధ్వజమెత్తుతున్నారు.

# గ్రీవెన్స్‌లో ఫిర్యాదులపై సత్వరమే చర్యలుండాలి

- అర్థరహితంగా పరిష్కరించరాదు
- గ్రీవెన్స్‌పై సిఎం ప్రత్యేక దృష్టి పెట్టారు
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం, డిసెంబరు 3 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పి ప్రజల్ని కోరడం జరిగిందని, దాని మీద ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో అర్జీలు, దరఖాస్తులు ఇవ్వడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఫిర్యాదులపై నిర్ణీతకాలంలో స్పందించిన అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడవు అని ఆయన అన్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారాలకు సంబంధించి అనంతపురం లోని జిల్లా కలెక్టరేట్లో బుధవారం మంత్రి జిల్లా అధికారులతో కలెక్టర్ ఆనంద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు పిజిఆర్ఎస్ ద్వారా దాదాపు 50,000 పైగా అర్జీలు రావడం జరిగిందని, అందులో 35,000 దాకా ఇప్పటికీ పరిష్కారం చేశామన్నారు. ఈ వ్యవస్థలో ఇంకా ఇంప్రూవ్ చేయాల్సింది చాలా ఉందని, కొన్ని పరిష్కారం అయినవి, పరిష్కారం కానటువంటివి కూడా అయినట్టుగా చూపించడం లాంటివి జరుగుతా ఉంటే, ముఖ్యమంత్రి మూడు అంచెల వ్యవస్థని, నాలుగు అంచెల వ్యవస్థని ఏర్పాటు చేద్దాం అనే దానిపై ఇప్పటికీ చెక్ పెట్టారన్నారు. ఏదైనా ఒక అధికారి, తనకు వచ్చినటువంటి ఫిర్యాదుని పరిష్కరించబడిందని కారణాలు చెప్పి క్లోజ్ చేస్తే, జిల్లాలో ఉన్నటువంటి ప్రీ ఆడిట్ టీం దగ్గర నుంచి, కాల్ సెంటర్ దగ్గర నుంచి ప్రతి ఫిర్యాదు మీద ఫిర్యాదుదారుడికి ఫోన్ వెళ్తుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడిందా లేదా అనేటువంటిది కనుక్కోవడం జరుగుతుంది, ఆ సమస్య పరిష్కారం చేయబడలేదని అంటే, దాన్ని తిరిగి అదే పరిష్కారాన్ని ఓపెన్ చేసి ఆ అధికారికి కూడా దాన్ని ఫార్వర్డ్ చేయడం జరుగుతుందన్నారు. అర్థరహితంగా పరిష్కరించిన అధికారులు మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నా కూడా, ఒకసారి కాదు కన్నా ఒకటికి రెండుసార్లు చెప్పి పని చేయించాలనేటువంటి ఉద్దేశంతో దాని మీద ఒత్తిడి పెట్టి డ్రైవ్ చేయడం జరుగుతోందన్నారు. ఈరోజు సమీక్ష చేసినప్పుడు కొన్ని లోపాలు కూడా గుర్తించామన్నారు. ఒక స్థాయిలో ఇచ్చిన అర్జీ, అతని స్థాయి ఉన్నంత మేరకు పరిష్కారం చేసి అతను క్లోజ్ చేసినప్పుడు సమస్య పరిష్కారం కాలేదు కానీ అతని బాధ్యత తీరిపోయిందని చెబుతున్నారన్నారు. మనకున్నటువంటి సాఫ్ట్వేర్ లో ఇప్పటిదాకా దాన్ని అక్కడికే క్లోజర్ చూపించి, మీరు పై అధికారిని కలవండి అని చెప్పేసేవారని, అలా కాకుండా మార్పులు చేయాలని చెప్పామన్నారు. ఒక ఫిర్యాదుదారుడికి ఖచ్చితంగా ఒక రెస్పాన్సిబుల్ పర్సన్ ఇప్పుడు ఫిక్స్ అవుతాడన్నారు. సాధ్యమైనంత మేరకు సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ఎక్కువగా సమస్యలు రెవెన్యూ, పోలీస్ మీద వస్తున్నాయని, 50 శాతం దాకా ఈ రెండు వ్యవస్థల్లోనూ అర్జీలు వస్తున్నాయని, మరింత లోతుగా అవగాహన చేసుకోవడం కోసం సమీక్ష నిర్వహించామని, దీనిపై జిల్లా కలెక్టర్ ని సమీక్ష చేయమని చెప్పామని, మేము కూడా ఎప్పుడు అవకాశం కుదిరితే అప్పుడు దాని మీద రివ్యూలు చేసి, గ్రీవెన్స్ పరిష్కారాన్ని పెంచాలను కుంటున్నామన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, వాటి పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో టాప్ ప్రయారిటీ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం మీద కూడా దృష్టి పెట్టడం జరుగుతుందని, ప్రతి అర్జీని కూడా ప్రత్యేక అర్జీగానే భావించి ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వంపై నమ్మకంతోనే అర్జీలు వస్తున్నాయని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## బాపట్ల - మార్కాపురం రైల్వే లైన్
# సర్వే పూర్తి చేయండి

### కేంద్ర రైల్వే మంత్రికి ఎంపి కృష్ణప్రసాద్ వినతి



విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానల్ తెన్నేటి కృష్ణప్రసాద్ బుధవారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి వినతి పత్రం సమర్పించారు. బాపట్ల-మార్కాపురం మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యతా అధ్యయనం, తుది స్థానం సర్వే ను తక్షణమే చేయాలని ఆయన కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ బాపట్ల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు మీదుగా మార్కాపురం వరకు పయనిస్తుంది. ఇది బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల ఆకాంక్ష అని ఎంపి పేర్కొన్నారు. అనేక గ్రామీణ మరియు సెమీఅర్బన్ ప్రాంతాలలో ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, కార్మికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది, ఈ ప్రాంతం వరి, మిరప, పత్తి, పొగాకు పంటలకు ప్రధాన కేంద్రం. అద్దంకి పరిసరాలలో సమృద్ధిగా ఉన్న సున్నపురాయి, ఎగుమతిస్థాయి గ్రానైట్ నిక్షేపాల భారీ రవాణాకు రైలు మార్గం ఎంతగానో దోహదపడుతుంది, రవాణా ఖర్చులను తగ్గిస్తుంది. అలాగే, తూర్పు తీరానికి, మార్కాపూర్, నంద్యాల, కర్ణాటకకు మధ్య సరుకు రవాణా కోసం ఇది సమర్థవంతమైన మార్గాన్ని సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టు ఖర్చు ప్రయోజన దృక్పథం అత్యంత అనుకూలంగా ఉందని పేర్కొంటూ, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చడానికి మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించాలని తెన్నేటి కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



## సిఎం దృష్టికి జిల్లాల పునర్విభజన అభ్యంతరాలు

### - రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త-వైద్యం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళితం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈనెలలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 4న అన్ని నియోజకవర్గాల్లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం, ఈ నెల 5న మెగా పేటీఎం కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందనే భరోసా కల్పించేందుకు రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందిస్తూ వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉందన్నారు.

### సిఎం దృష్టికి జిల్లా పునర్విభజన సమస్యలు

జిల్లాల పునర్విభజనపై అభ్యంతరాలు తెలిపేందుకు 30 రోజుల గడువును ప్రభుత్వం ప్రకటించిందని, ఈ లోగా ప్రజలు, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్తామని, అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించిన తదుపరి సిఎం చంద్రబాబునాయుడు తది నిర్ణయం ప్రకటిస్తారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, బొల్లినేని గిరినాయుడు, కేశవ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## మొగలిచెర్ల దత్త మందిరంలో దత్తాత్రేయుని ఊంజల్‌సేవ

తిరుపతి, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో దాత సహకారంతో అందించిన ఊయలలో ఆలయ నిర్వాహకులు స్వామివారి ఊంజల్‌సేవ నిర్వహించే అవకాశం లభించింది. నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలో వెలసిన దత్తాత్రేయ మందిరంకు నెల్లూరుకు చెందిన దాత కంతం పద్మనాభరావు కుటుంబసభ్యులు బంగారువర్ణ త్రిడి డిజైన్‌తో త్రిమూర్తి దత్తాత్రేయుని అవతారంతో రూపొందించబడిన ఊయలను ఆలయానికి విరాళంగా అందించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా స్వామివారికి నేడు ఉదయం ఈ ఊయలసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్, నిర్వాహక ప్రతినిధి పవని విష్ణుకౌశిక్ తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించాలని కోరారు.



దాతలకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న దృశ్యం

## నేడు కలశజ్యోతి ఉత్సవం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 3 ప్రభాతవార్త: శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించనున్నారు. గురువారం మార్గశిరమాసం పూర్ణిమ పర్వదినాన జరగబోయే కలశజ్యోతి ఉత్సవంలో సత్యనారాయణపురంలోని శ్రీ శృంగేరీ పీఠపరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నుండి బయల్దేరి నగరవీధుల గుండా విహరిస్తూ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

### నేడు గిరి ప్రదక్షణ

పౌర్ణమి పర్వదినాన ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద నుండి బయల్దేరి శ్రీ స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ గురువారం నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

### నిత్యాన్నదాన పథకానికి విరాళం

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన సతీష్‌కుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి బుధవారం అందించారు. విజయవాడకు చెందిన మరో దాత కనపర్తి వెంకట రవిరాజ తమ కుటుంబసభ్యులతో కలిసి రూ.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, చిత్రపటం, శేష వస్త్రాలందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత

### డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

విజయవాడ, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మహిళా సంక్షేమం, సాధికారతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ మహిళల అభివృద్ధినే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తారని, ఆ దిశగా సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ సూపర్ హిట్ చేశారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళల పొదుపు నిధులను కూడా దోచుకుందని, వారిని కేవలం రాజకీయ కార్యకర్తలుగానే వాడుకుందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలను రూ.5 లక్షలకు పెంచడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.2-5 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు అందిస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా చిరు వ్యాపారస్తులు, విద్యార్థినులు నెలకు రూ.1,500 నుంచి రూ.3,000 వరకు ఆదా చేసుకుంటున్నారని, ఇది మహిళలకు ఎంతటి ఊరట కలిగించిందో ప్రతి మహిళా నోట వినిపిస్తోందని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ సహాయం అందేలా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశామని, ఇది దేశంలోనే అరుదైన కార్యక్రమమని పేర్కొన్నారు.

## గాయపడిన ఏనుగు మృతి

తిరుపతి, డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి: చిత్తూరు జిల్లా యాదమరి సమీపంలో చెరువులో కూరుకుపోయి రక్షించిన ఏనుగు తిరుపతి ఎస్వీ జూలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. రెండురోజుల క్రిందట ఏనుగు యాదమరి పరదరామి రిజర్వు ఫారెస్ట్‌లోని గుడ్డివానిచెరువులో దిగి బురదలో కూరుకుపోయి తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారంతో అటవీశాఖ అధికారులు తిరుపతి జూపార్కు సిబ్బందితో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి మత్తుమందుతో జూకు తరలించారు. రెండురోజులుగా జూలో చికిత్స తీసుకుంటున్న ఏనుగు క్రమంగా ఆహారం తీసుకోలేకపోవడంతో ద్రవాలను పంపి పశువైద్య అధికారులు చికిత్స చేశారు. బుధవారం సాయంత్రం మృతి చెందడంతో ఎస్వీ పశువైద్య కళాశాల వైద్యులు, జూ వైద్యులు పోస్టుమార్టమ్ నిర్వహించి అనంతరం ఖననం చేశారు.

## వింటర్ నేషనల్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్‌లో
# విద్య, కల్పనకు టైటిల్స్

**న్యూఢిల్లీ:** వింటర్ నేషనల్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్-2025లో విద్యా పటేల్-కల్పన గుర్జర్ మహిళల జంట టైటిల్‌ను గెలుచుకున్నారు. 67వ అశోక్ రుయా మెమోరియల్ వింటర్ నేషనల్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్‌లో రెండో రోజు మధ్యప్రదేశ్‌లోని రాయ్‌బిద్‌పురా గ్రామానికి చెందిన విద్యా-కల్పనా జంట ఆమ్లా రుయా ఉమెన్ పెయిర్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.



ఈ సంవత్సరం ప్రారంభంలో చెన్నైలో జరిగిన జాతీయ మహిళా పెయిర్స్ ఈవెంట్‌ను గెలుచుకున్న విద్యా-కల్పన 57.42 అంతర్జాతీయ మ్యాచ్ పాయింట్లు సాధించారు. రేఖా మోడీ-వందన టూస్లిదాస్ 56 ఐఎంపీలను సేకరించి రన్నరప్ స్థానంతో, సంగీత మోహ్తా-బర్నా ఖత్రీ 26.89 ఐఎంపీలు సేకరించి 3వ స్థానంలో నిలిచారు. క్వాలిఫైయింగ్ రౌండ్ల ముగింపులో మొదటి, రెండవ స్థానాలను కైవసం చేసుకున్న కామ్నా శర్మ రిచా శ్రీరామ్-వసంతి షా భారతి డే అంచనాలను అందుకోలేకపోయారు. తదుపరి చివరి రౌండ్ ముగింపులో వరుసగా 3 ఐఎంపీలు, 16.68 ఐఎంపీలతో 6వ మరియు 5వ స్థానాల్లో నిలిచారు.



# రోహిత్‌కు దగ్గరగా కోహ్లీ
## 32 రేటింగ్ పాయింట్ల దూరం

**న్యూఢిల్లీ:** ఐసిసి ర్యాంకింగ్స్ 83వ అంతర్జాతీయ సెంచరీ సాధించి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచేందుకు భారత దిగ్గజం విరాట్ కోహ్లీ ఉవ్విళూరుతున్నాడు. తద్వారా తన సహచరుడు రోహిత్ శర్మను అధిగమించేందుకు దగ్గరవుతున్నాడు. ఇందుకు రోహిత్‌కు కేవలం 32 రేటింగ్ పాయింట్ల దూరంలో ఉన్నాడు. బుధవారం విడుదలైన వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఈ విషయం వెల్లడైంది. దక్షిణాఫ్రికాతో రాంచీలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ తొలి వన్డేలో, 37 ఏళ్ల కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేశాడు. అతని ప్రదర్శన అతన్ని ఒక స్థానానికి ఎగబాకి నాల్గవ స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ రేటింగ్ 751 పాయింట్లకు చేరుకుంది. గత దశాబ్దం చివరి నాటికి కోహ్లీ మూడు సంవత్సరాలకు పైగా అగ్రస్థానంలో ఉన్నాడు, కానీ 2021 ఏప్రిల్‌లో పాకిస్తాన్‌కు చెందిన బాబర్ అజామ్ అతన్ని అధిగమించినప్పటి నుండి అతను అగ్రస్థానాన్ని నిలబెట్టుకోలేదు. ఇంతలో, రోహిత్ అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన రెండవ స్థానంలో ఉన్న డారిల్ మిచెల్ మరియు 3వ స్థానంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జాద్రాన్‌లను అధిగమించాడు. అయితే కోహ్లీ తన సహచరుడు శుభ్‌మాన్ గిల్‌ను అధిగమించి 4వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక వన్డే బౌలర్లలో ఎడమచేతి వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఒక స్థానం ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. ఇంతలో, ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన ట్రైసిరీస్ తర్వాత టి20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం మరోసారి మారిపోయింది. ఫైనల్లో శ్రీలంకపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి పాకిస్తాన్ ముక్కోణపు సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఓపెనర్ సైమ్ అయూబ్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని తిరిగి పొందాడు. ముక్కోణపు సిరీస్‌లో పాకిస్తాన్ విజయంతో సహచరులు అబ్రార్ అహ్మద్ (4 స్థానానికి) మరియు మహ్మద్ నవాజ్ (2 స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి) బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ముక్కోణపు సిరీస్‌లో కమిల్ మిషారా ప్రదర్శన శ్రీలంకకు మరింత బలానిచ్చింది. ఈ మ్యాచ్‌లో అతను నాలుగు ఇన్నింగ్స్‌లలో 169 పరుగులు చేయడంతో టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో జాన్సెన్ నాలుగు స్థానాలు ఎగబాకి 2వ స్థానానికి చేరుకున్నాడు.

## మహిళా ఫుట్‌బాల్‌లో భారత్
# అజేయ విజయ పరంపర
## ఉజ్బెకిస్థాన్‌పై 4-2 తేడాతో విక్టరీ



**న్యూఢిల్లీ:** భారత అండర్20 మహిళా ఫుట్‌బాల్ జట్టు తన అజేయ విజయ పరంపరను కొనసాగిస్తూ 9 ఆటలకు విస్తరింప చేసింది. మహాబలిపురంలో జరిగిన 2 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత అండర్ 20 మహిళా ఫుట్‌బాల్ జట్టు ఉజ్బెకిస్తాన్‌పై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ సంవత్సరం ఆ జట్టు తమ మంచి ఫామ్‌ను కొనసాగించి ఉజ్బెక్స్‌పై 4-2 తేడాతో ఆధిపత్య విజయాన్ని సాధించింది. అంతేకాకుండా చారిత్రాత్మక ఆసియా కప్ క్వాలిఫైయర్‌లతో సహా 9 ఆటలకు వారి అజేయ విజయాన్ని విస్తరించింది. గత మ్యాచ్ కంటే భారత్ తన గోల్ స్కోరింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంది. ఆ మ్యాచ్‌లో ఒకే ఒక్క గోల్ తేడాతో అదే ప్రత్యర్థులను అధిగమించింది. ఇక గత నెలలో యంగ్ టైగ్రెస్సెస్ కజకిస్తాన్ అండర్ 19 తో షిమ్కెంట్‌లో రెండు మ్యాచ్‌లు ఆడింది, 3-2 తేడాతో గెలిచి 1-1తో డ్రాగా ముగిసింది. మొత్తం మీద, ఈ సంవత్సరం భారత్ మహిళా జట్టు 12 ఆటలు ఆడింది. ఫిబ్రవరిలో ఉన్నత ర్యాంక్‌లో ఉన్న రష్యాతో జరిగిన మ్యాచ్‌లో 8 విజయాలు, 3 డ్రాలు, ఒకే ఒక ఓటమితో ఘన విజయం సాధించింది. ఫలితంగా రెండు దశాబ్దాల తర్వాత మహిళల అండర్ 20 ఆసియా కప్‌కు చారిత్రాత్మక అర్హత సాధించింది. ఇదే గ్రూప్‌లో జపాన్, ఆస్ట్రేలియా మరియు చైనీస్ తైపీ వంటి జట్లు ఉన్నాయి. కాగా ఆసియా కప్ 2026 ఏప్రిల్ 1-18 వరకు థాయిలాండ్‌లో జరుగుతుంది.

## ప్రతీకారం తీర్చుకున్న
# న్యూజిలాండ్
### 167కే కుప్పకూలిన వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. తొలుత విండీస్ బౌలర్లు రెచ్చిపోయి 231 పరుగులకే కట్టడి చేయగా, ఆ తర్వాత కివీస్ బౌలర్లు విండీస్‌ను 167 పరుగులకే కుప్పకూల్చి ప్రతీకారం తీర్చుకున్నారు. బుధవారం క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు న్యూజిలాండ్ జట్టుపై మీడియాం పేసర్ జాకబ్ డఫీ టెస్టుల్లో తొలిసారి 5 వికెట్లు పడగొట్టాడు. అతను 34 పరుగులకు ఐదు వికెట్లు పడగొట్టడం, మాట్ హెన్రీ మూడు వికెట్లు తీయడంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 231 పరుగలకు సమాధానంగా వెస్టిండీస్ స్వల్ప స్కోరుకు ఆలౌట్ అయింది. తేజ్‌నరైన్ చంద్రపాల్ (52), షాయ్ హోప్ (56) అర్ధ సెంచరీలతో రాణించడంతో వెస్టిండీస్ ఈ మాత్రం స్కోరు అయినా చేయగలిగింది. వీరు కాకుండా ఇమ్లాచ్ (14), రోచ్ (10 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో ఏకంగా నలుగురు ఖాతా కూడా తెరవలేకపోయారు. అంతకు ముందు విండీస్ బౌలర్లు తలో చేయి వేసి కివీస్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేశారు. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్ వెల్ (47) ఓ మోస్తరుగా రాణించడంతో ఆ జట్టు ఒక మోస్తరు స్కోరు చేసింది. ఇక ఆట ముగిసే సమయానికి ఆతిధ్య జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 32 పరుగులు చేసి ఆధిక్యాన్ని 96 పరుగులకు పెంచుకుంది.





# ఆసియా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌లో ఆశిష్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఆసియా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్- 2025లో ఆశిష్ లిమాయే స్వర్ణంతో మెరిశాడు. థాయిలాండ్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో భారతదేశం తరపున మొట్టమొదటి బంగారు పతకాన్ని గెలుచుకోవడం ద్వారా ఆశిష్ లిమాయే బుధవారం పట్టాయాలో చరిత్ర సృష్టించాడు. మూడు రోజుల పాటు జరిగిన ఈవెంటింగ్ పోటీలో మొత్తం 29.4 స్కోరుతో అతను అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. 1982 ఆసియా క్రీడల తర్వాత వ్యక్తిగత ఖండాంతర స్వర్ణం గెలుచుకున్న తొలి భారతీయుడు అయ్యాడు. అలాగే ఆశిష్, శశాంక్ కనుమురి, శశాంక్ కటారియాలతో కూడిన భారత జట్టు 121.8 స్కోరుతో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. థాయిలాండ్ (117.6) కంటే కొంచెం వెనుకబడి ఉంది. తన గుర్రమైన విల్లీ బీ డన్‌పై స్వారీ చేస్తూ, ఆశిష్ డ్రెస్సేజ్ రౌండ్ తర్వాత మూడవ స్థానంలో నిలిచాడు. ఆసియా క్రీడల స్వర్ణం, రజత పతక విజేతలు హువా టియాన్ (చైనా) మరియు కొర్‌ంటావత్ సమ్రాన్ (థాయిలాండ్) కంటే వెనుకబడి ఉన్నాడు. అయితే అతను క్రాస్‌కంట్రీ మరియు జంపింగ్ దశల్లో అద్భుతమైన పునరాగమనాన్ని ప్రదర్శించాడు. ఎటువంటి సమయ పెనాల్టీలు లేకుండా దోషరహిత రౌండ్లను సృష్టించాడు. ఈవెంటింగ్‌లో ఈ రెండు పతకాలతో పాటు, డ్రెస్సేజ్ ఈవెంట్‌ల నుండి మూడు పతకాలతో భారత్ ఇప్పుడు ఆసియా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్‌లో 5 పతకాలు (ఒక స్వర్ణం మరియు నాలుగు రజతాలు)తో అత్యుత్తమ సంఖ్యను సాధించింది.

# పసిడితోపాటే వెండి ధరలు పరుగులు!



**ముంబయి, డిసెంబరు 3:** బంగారంతో పాటే ఇపుడు వెండికూడా మరింత ప్రియం అవుతోంది. దేశీయంగా కిలో వెండి ధరలు రూ.1.84 లక్షలుగా కొనసాగుతోంది. పసిడి కూడా పది గ్రాముల విలువ రూ.1.30 లక్షలకు పైగానే ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరపెరగడానికి తోడు రూపాయి విలువలు క్షీణించడం కూడా ఈ విలువైన లోహాల ధరలు పెరగడానికి కారణం అని ఆర్థికవేత్తలు, బులియన్ నిపుణులు చెపుతున్నారు. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2026 ఫిబ్రవరి కాంట్రాక్టు 10 గ్రాములధర రూ.1.30 లక్షలుగా పలుకుతోంది. అలాగే ఎంసి ఎక్స్‌లోమార్చి డెలివరీవెండి అత్యధికంగా రూ.3126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువలు రూ.90 మార్కు దాటింది. దీనితో దేశీయంగా ధరలు పెరిగాయి. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలుకూడా అంతర్జాతీయ మార్కెట్‌లోను, ఫ్యూచర్ మార్కెట్‌లోనూ ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో స్పాట్ రేట్ ఔన్స్ విలువలు 4204 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.

వెండి ఔన్స్ ఒక్కొంటికి 57.90 డాలర్లవద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది.రానున్న రోజుల్లో వెండి కిలో ధరలు రూ.2 లక్షలు దాటేస్తుందన్న అంచనాలు కూడా జోరందుకున్నాయి. సౌరవిద్యుత్ పలకాల్లోను, పూజాసామగ్రి, దేవుళ్ల బొమ్మలు, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులు వెండివే కొనుగోలుచేస్తుంటారు. అలాగే పారిశ్రామికంగా వెండి వినియోగం కూడా పెరగడంతో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కాగా బుధవారం బంగారంధరలు తులం ధరలు రూ.710 పెరిగితే కిలో వెండిధరలు రూ.3వేలు పెరిగింది.

# నాలుగోరోజూ నష్టాల్లోనే సూచీలు
## రూపాయి పతనం.. ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణే కీలకం



**ముంబయి, డిసెంబరు 3:** స్టాక్ మార్కెట్లలో కీలక ఈక్విటీసూచీలు నాలుగోరోజు కూడా నష్టాలపాలయ్యాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపించడం, ఆర్‌బిఐ పాలసీ నిర్ణయాలు, డాలర్ రూపాయి మారకం విలువలు క్షీణించడం, విదేశీఇన్వెస్టర్లు పెట్టుబడుల ఉపసంహరణ వంటివి మార్కెట్లకు నష్టాలు తెచ్చిపోట్టాయి. నిఫ్టీ 26 వేల దిగువన ముగిసింది. పిఎస్‌యు బ్యాంకుషేర్లలో భారీ పతనం కనిపించింది. ప్రభుత్వానికి ఎఫ్‌డిఐ పరిమితి పెంచే ఉద్దేశ్యం లేదన్న సమాచారం బ్యాంకుషేర్లకు నష్టాలు తెచ్చింది. వినియోగరంగం, ఆటో మొబైల్ స్టాక్స్ కొంతమేర పర్వాలేదనిపించాయి.ఐటిషేర్లు ఒత్తిడితో కొనసాగాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 31.46 పాయింట్ల నష్టంతో 85,106.81వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 46.20 పాయింట్లు క్షీణించి 25,986వద్ద ముగిసింది. మూడు సెషన్లలోను సెన్సెక్స్ 0.72శాతం క్షీణిస్తే నిఫ్టీ 0.88శాతం క్షీణించింది. ఆదాని ఎంటర్‌ప్రైజెస్ 2.26శాతం, మహీంద్ర 1.79శాతం, ఎస్‌బిఐ 1.69శాతం చొప్పున క్షీణించాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.95శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.43శాతం చొప్పున ముగిసాయి. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 1481 కంపెనీల షేర్లు పెరిగితే 2681షేర్లు క్షీణించాయి. మొత్తంగా 159 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు ఒకేసారి 90కి చేరుకుంది. విదేశీ ఇన్వెస్టర్ల విత్‌డ్రాలే ఇందుకు కీలకం అయింది. ఇక స్టాక్స్‌పరంగా పిఎస్‌యు బ్యాంక్‌సూచీ 3.07శాతం దిగజారింది. అలాగే ఏంజెల్ వన్ 5.21శాతం క్షీణించింది. బజాజ్‌ఫైనాన్స్ కూడా 0.50శాతం దిగజారింది. ఐఆర్‌ఎఫ్‌సి కూడా 1.42శాతం పతనం అయ్యాయి. ఇక మహీంద్ర లైఫ్ స్పేస్ డెవలపర్స్ 0.25శాతంగా ఉంది.క్వాలిటీ పవర్ ఎక్విప్‌మెంట్ 2.65శాతం పెరిగితే గుజరాత్ పిపావావ్ పోర్టు 1.40శాతం పెరిగింది. ఇక మోయిల్ కూడా 0.40శాతం పెరిగినట్లు తేలింది.



# ఆల్‌టైమ్ కనిష్టానికి భారత్ రూపాయి

**ముంబయి, డిసెంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకం విలువ చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఎఫ్ఐఐ అమ్మకాలు, డాలర్‌కు కొనుగోళ్ల మద్దతు వంటి కారణాల వల్ల రూపాయి పతనం అవుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికా భారత్‌లమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన, విదేశీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వంటివి రూపాయల క్షీణతకు కారణం అయింది.

బుధవారం నాటి ఫారెక్స్ ట్రేడింగ్‌లో రూపాయి విలువ తొలిసారిగా 90 మార్క్‌ను దాటి సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. ముందురోజు 89.96 వద్ద స్థిరపడిన రూపాయి, బుధవారం ఉదయం సెషన్ ప్రారంభంనుంచే బలహీనంగా కదలాడింది. భారత కరెన్సీ రూపాయి కొద్దికాలంగా తీవ్రంగా పతనమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి. అనంత నాగేశ్వరన్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వచ్చే ఏడాది పరిస్థితి మెరుగుపడుతుందని దీనివల్ల ద్రవ్యోల్బణం లేదా ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# ఈనెలాఖరు వరకే ఐటి రిటర్నులకు గడువు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు ఐటిశాఖ చివరిఛాన్స్ ఇచ్చింది. ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించి మీరు రివైజ్డ్ లేదా ఆలస్యపు రిటర్న్‌లను ఫైల్ చేసేందుకు గడువు తేదీ డిసెంబరు 31తో ముగియనుంది. ఈ గడువును దాటకముందే పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతలను పూర్తి చేసుకోవాలని ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది. గడువులోపు పూర్తి చేయని వారికి ఐటీ శాఖ నుంచి నోటీసులు వస్తాయి. పన్ను బకాయిలు ఉంటే భారీగా పెనాల్టీలతో పాటు కొన్నిసార్లు జైలుకు సైతం వెళ్లాల్సి రావచ్చని హెచ్చరించింది. సాధారణంగా ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన ఐటిఆర్ ఫైలింగ్ గడువు రెండుసార్లు పొడిగించారు. సెప్టెంబర్ 16వ తేదీతో ఈ గడువు ముగిసింది. అయితే, ఆ రిటర్నులలో ఏవైనా పొరపాట్లు జరిగాయని గుర్తించినట్లయితే పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 139(5) కింద డిసెంబర్ 31 వరకు రివైజ్డ్ రిటర్న్‌లు దాఖలు చేయవచ్చు. ఏదైనా ముఖ్యమైన సమాచారాన్ని చేర్చడం మరచిపోయినా లేదా పొరపాటు చేసినా ఆ తప్పును సరిదిద్దుకోవడానికి రివైజ్డ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయవచ్చు. ఈ పొరపాటు అనుకోకుండా జరిగిన తప్పిదం కావచ్చు. సెక్షన్ 139(1) కింద నిర్దేశించిన అసలు గడువు తేదీ ముగిసిన తర్వాత దాఖలు చేసే రిటర్న్‌ను ఆలస్యపు రిటర్న్ అంటారు. మీరు ఏదైనా ఆదాయాన్ని వెల్లడించకపోయినా లేదా పన్ను రిఫండ్‌ను క్లెయిమ్ చేయాల్సి ఉన్నా, ఆలస్యపు ఐటిఆర్‌ను డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయవచ్చు.




డిసెంబర్ 31వ తేదీ తర్వాత, పన్ను చెల్లింపుదారులు ఏవైనా ఆదాయపు పన్ను రిఫండ్‌లను క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉండదు. ఆలస్యంగా రిటర్న్ దాఖలు చేసినందుకు పన్ను చెల్లింపుదారుల నుంచి లేట్ ఫైలింగ్ ఫీజు, వడ్డీ కూడా వసూలు చేస్తారు. ఐటీఆర్ ఫైల్ చేయని వారికి ఐటీ శాఖ నోటీసులు పంపిస్తుంది. తప్పుడు టిడిఎస్ క్లెయిమ్ లేదా ఆదాయాన్ని తక్కువగా చూపడం వంటి లోపాలు ఉన్నప్పుడు కూడా పన్ను చెల్లింపుదారులు ఆలస్యంగా లేదా సవరించిన రిటర్న్‌ను దాఖలు చేయవలసి వస్తుంది. కాబట్టి, పన్ను చెల్లింపుదారులు డిసెంబరు 31, 2025 గడువును దృష్టిలో ఉంచుకుని, తమ ఆర్థిక బాధ్యతలను సకాలంలో పూర్తి చేసుకోవడం తప్పనిసరి.

# ప్రైవేటు క్యాబ్‌లకు దీటుగా 'భారత్ ట్యాక్సీ'!




**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని రెండు ప్రధాననగరాల్లో కొత్త ట్యాక్సీ పరుగులు పెట్టేందుకు సిద్ధం అవుతోంది. క్యాబ్‌డ్రైవర్లకు యాజమాన్య హక్కులు కల్పించే లక్ష్యంతో భారత్ ట్యాక్సీ రూపుదిద్దుకున్నది. ఓలా, ఊబర్ వంటిప్రైవేటు క్యాబ్ సంస్థలకు చెక్‌పెడుతూ ప్రత్యామ్నాయంగా దేశవ్యాప్తంగా డ్రైవర్లకు ఆర్థిక సాధికారత కల్పించే లక్ష్యంతో భారత్ ట్యాక్సీ వస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ, గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతాల్లో ప్రారంభిం చారు. సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ ఈ సేవలు ప్రారంభించింది. బీటా యూజర్లతో ట్రయల్‌రన్‌కూడా ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపెద్ద డ్రైవర్ యజమా నిగా ఉన్న నెట్‌వర్క్‌గా భారత్ ట్యాక్సీ ఎదుగుతుందని చెపుతున్నారు. ఇప్పటికే 51 వేలమందికిపైగా డ్రైవర్లను ఈప్లాట్‌ఫామ్‌పైకి తీసుకువచ్చారు. భారత్ ట్యాక్సీ మొబైల్‌యాప్‌ప్రస్తుతం గూగుల్‌ప్లేస్టోర్‌లో ట్రయల్ అండ్ ఫీడ్‌బ్యాక్‌కోసం అందుబాటులో ఉంచారు. ఐఒఎస్ వెర్షన్‌కూడా త్వరలోనే విడుదలచేస్తున్నారు. ఆప్‌ను భారత్ ట్యాక్సీ డ్రైవర్‌పేరుతో సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ విడుదలచేసింది. యాప్‌ను ఢిల్లీ మెట్రోతో అనుసంధానంచేసారు. ప్రయాణీకులు మెట్రో, క్యాబ్‌సేవలు ఒకే యాప్‌లో బుక్‌చేసుకుని మొత్తం ప్రయాణం చేసుకునే వీలుంది. మల్టీమోడల్ రవాణాను సులభతరంచేస్తుందని సహకార్‌సంస్థ వెల్లడించింది.



# మారుతి సుజుకినుంచి సరికొత్త ఇ-విటారా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ తన తొలి ఎలక్ట్రిక్ వాహనమైన ఇ-విటారాను ప్రదర్శించింది. వచ్చే ఏడాది దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్న ఈ కారుపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. దేశవ్యాప్తంగా 2030 నాటికి దేశవ్యాప్తంగా లక్ష చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పబోతున్నట్టు మారుతి సుజుకీ ఇండియా ఎండీ, సిఇఒ హిసాచీ తకేచి తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.





## స్పీకర్ చొరవతో మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వవైభవం

**అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు..**
**క్రీడా ప్రాంగణాలు, మౌలిక వసతుల కల్పనకు ఆదేశం**

మాకవరపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, చింతకాయల అయ్యన్నపాత్రుడు నడుం బిగించారు. గతంలో అక్టోబర్ 24వ తేదీన కళాశాలను 10వ పేజీలో

## విశాఖలో ఐటీ జోష్!








తరలివస్తున్న దిగ్గజ ఐటీ సంస్థలు
-కార్యకలాపాలకు సిద్ధమైన 'కాగ్నిజెంట్'
-శాశ్వత భవనాలకు 21న భూమి పూజ!

## బీఐఎసీకు ఫిక్కీ సస్టైయినబుల్ డెవలప్మెంట్ లీడర్‌షిప్ అవార్డు




# ఉక్కు కార్మికులు 'ఉక్కిరి బిక్కిరి'




**-ఉద్యోగాల కోత.. వేతనాలపై కత్తి..? -యాజమాన్యం దౌర్జన్యం..! ప్రభుత్వాల నిశ్శబ్దం..!! -ఉక్కు తుగ్లక్ నిర్ణయాలు.. కార్మికులు ఆగ్రహం..!**

గాజువాక,డిసెంబర్ 03,ప్రభాతవార్త :

విశాఖస్టీల్ ప్లాంట్‌లో కార్మికులపై అన్యాయాలు, యాజమాన్యం చేస్తున్న అడ్డదారులు మళ్లీ తీవ్రంగా చర్చ నీయాంశంగా మారాయి. ఉక్కు యాజమాన్యం తీసు కుంటున్న తుగ్లక్ నిర్ణయాలతో కార్మికుల భవిష్యత్ అగమ్యగొచరంగా మారింది. ఉత్పత్తి పేరుతో వేతనాలను ముడిపెట్టడం, కార్మికుల తొలగింపులను న్యాయంగా చూపించే ప్రయత్నాలు, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల పూర్తి స్థాయి నిర్లక్ష్యం ఇవన్నీ కలిసి వేలాది కుటుంబాలను వీధి బాట పట్టిస్తున్నాయని కార్మిక సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి 64గ్రామాలు, 26వేల ఎకరాలు, 32 మంది ప్రాణ త్యాగం "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో ఏర్పడ్డ విశాఖ ఉక్కు కర్మాగారం నేడు ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం దారుణమని కార్మికలోకం అగ్గిమీద గుగ్గిళమవుతుంది.

**ఉద్యోగాల కోత...వేతనాలపై కత్తి.....**

ఉక్కు కర్మాగారంలో ఘనంకాల ప్రకారం.. ఎమ్ఎమ్ డిపార్ట్మెంట్, మార్కెటింగ్, రోలింగ్ మిల్స్ ఎస్ఎమ్ఎస్, బ్లాస్ట్ ఫర్నీసు, సింటర్ ప్లాంట్, సీవో, సీసీపీలలో తొలుత అధికారులు, ఉద్యోగులు 18 వేల మంది ఉండేవారు. ప్రస్తుతం 9వేల 5వందల మంది ఉన్నారు. ఉద్యోగ విరమణ, స్వచంద ఉద్యోగ విరమణ చేసిన తరువాత 8 వేల 5 వంద మంది ఉన్నారు. ఇక కాంట్రాక్టు కార్మికులైతే మొదట 15వేల మంది ఒప్పంద కార్మికులు ఉండేవారు. ఆ తరువాత ఉక్కు యాజమాన్యం వివిధ కారణాల చేత సుమారు 6వేల 5 వందల మందిని విధుల నుంచి తొలగించారు. తాజాగా గత సోమవారం 450 మందిని తొలగించింది మరో 200 మందిని ఈ నెల చివరన తొలగొంచేందుకు ప్రయత్నిస్తుంది. దింతో 7వేల నుంచి 8వేల మంది మిగిలిన పరిస్థితి. ఉత్పత్తి తగ్గిందనే పేరుతో కార్మికులపై మొత్తం భారం మోపుతూ, వ్యయాలు తగ్గించాలనే నెపంతో కార్మిక జీవితాలను పణంగా పెడుతోందని కార్మిక సంఘాల తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఉత్పత్తి ఆధారంగా వేతనాల చెల్లింపు కార్మికులపై శిక్ష విధానమేనని, ఉత్పత్తి తగ్గితే వేతనం కూడా తగ్గాలనే తాజా విధానం పై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నెలనెలా స్థిరత్వం లేని జీతాలు వస్తున్నాయనీ, దాంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక క్లేశాలు అనుభవిస్తున్నాయని కార్మికులు చెబుతున్నారు. "ఉత్పత్తి యాజమాన్యం ప్లాన్ తప్పిదాల వల్ల తగ్గినా, శిక్ష మాత్రం కార్మికులకే ఎందుకు?" అని ప్రశ్నిస్తున్నారు.

**వేతనాలు ఆలస్యం, భద్రత లేకపోవడం..ప్రమాదాలకు బలవుతున్న కార్మికులు..**

సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం, పనిస్థలాల్లో కనీస భద్రతా చర్యలు పాటించకపోవడం వల్ల గతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయినా యాజమాన్యం అసలు పట్టించుకోవడంలేదని యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఉత్పత్తి పేరుతో ప్రాణాలు తీసుకోవడమే యాజమాన్యం లక్ష్యం అయిపోయింది" అని వారు మండిపడుతున్నారు.

**యాజమాన్యం దౌర్జన్యం..! ప్రభుత్వాల నిశ్శబ్దం...!!**

ఉక్కు యాజమాన్యం తుగ్లక్ నిర్ణయాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు, ఉక్కు ప్లాంట్‌ను పునరుద్ధరిస్తామని నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు భరోసా ఇస్తామని మొత్తం మీద కార్మికులకు ఉపశమనం కల్పిస్తామని ఘనంగా హామీలు ఇచ్చింది.

కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే అవన్నీ మరుగునపడ్డాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్వాసితులు ఇప్పటికీ శాశ్వత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఉక్కు యాజమాన్యం నిర్ణయాలపై ఎవరు నోరు మెదపటం లేదని, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు అవిరైపోయాయని, యాజమాన్యం దౌర్జన్యం...! ప్రభుత్వాల నిశ్శబ్దం...!! దేనికి సాంకేతికం అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. తొలగింపులతో వేలాది కాంట్రాక్టు కార్మికులు కుటుంబాలతో కలిసి అక్షరాలా రోడ్డున పడ్డారు. అయినా యాజమాన్యం స్పందించకపోవడమే గాక, పరిష్కారం కోసం కనీస సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా ఎటూ వెళ్లని పరిస్థితిని సృష్టించిందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి.

**కేంద్రం..రాష్ట్రం స్పందించకపోవడంతో కార్మికుల ఆగ్రహం పెరుగుతూ..**

కార్మిక సంఘాలు పలుమార్లు కేంద్ర, 10వ పేజీలో

## సాంకేతికతతో మూడు రెట్ల ఆదాయం

**రైతును రాజు చేసేలా ప్రభుత్వ ప్రణాళిక -3 మండలాల విలీనానికి సూత్రప్రాయ అంగీకారం: గంటా**



ఆనందపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికను జోడించడం ద్వారా రైతులు మూడు రెట్ల ఆదాయాన్ని ఆర్జించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బోని గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్యపరంగా డిమాండ్ ఉన్న పంటల ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. చక్కని ఆరోగ్యాన్ని అందించే మిల్లెట్ వంటలు తనకు ఎంతగానో నచ్చాయన్నారు. ఆర్థికంగా అండగా నిలవడానికి 47 లక్షల రైతుల ఖాతాల్లోకి రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున మొత్తం రూ. 6,300 కోట్లు జమ చేశామని.. భీమిలి నియోజకవర్గంలో 15 వేల మందికి రూ.11 కోట్లు అందించడం జరిగిందని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హతల గుర్తింపులో రాజకీయాలకు తావు లేదన్నారు. పంటలతో పాటు పువ్వులు వంటివి నిల్వ చేసుకోవడానికి రైతులు సొసైటీగా ఏర్పడితే, కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం ద్వారా వారికి సహకరించడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయని తెలియజేశారు. ఇనాం భూముల్లో తరాలుగా వ్యవసాయ 10వ పేజీలో

## జీవీఎంసీ నూతన జోనల్ కార్యాలయాలను పరిశీలించిన కమిషనర్




## సింహాద్రినాధుని చందన దీక్షలు ప్రారంభం



గోపాలపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం స్వామివారి మొదటి విడత చందన దీక్ష వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు చందన మాలాధారణ చేశారు. దీక్షా స్వాములకు చందన దీక్షా మాలలను దేవస్థానం ఈవో ఎన్.సుజాత అందించారు. ఆలయ స్థానాచార్యుల వారి పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ౨ 10వ పేజీలో

## నేవీ డే అనేది ప్రతి భారతీయుడికి గర్వకారణం

**జనవరి 4న బీచ్ రోడ్‌లో ఆపరేషనల్ డెమాన్‌స్ట్రేషన్**




విశాఖపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

నేవీ వీక్ వేడుకలలో భాగంగా విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో జనవరి 4, న ఆపరేషనల్ డెమాన్‌స్ట్రేషన్ నిర్వహిస్తామని తూర్పు నౌకాదళ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తెలిపారు. బుధవారం తూర్పు నావికాదళం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో జరిగే ఫ్లీట్ రివ్యూకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతారని చెప్పారు. 1971 ఇండో 10వ పేజీలో

## కనకమ్మకు నేడు రెండవ గురువారం పూజలు

విశాఖపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల కొంగు బంగారం అయినా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రెండవ గురువారం పూజలు ఘనంగా నిర్వహించనున్నారు. గతంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తిరిగి పునరావతం కాకుండా ఆలయ వర్గాల చర్యలు తీసుకుంటున్నారు. సాధారణ భక్తులకు ఎక్కడ కూడా క్యూ లైన్‌లో ఆపకుండా పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రముఖులు వచ్చిన వారికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. రుసుము చెల్లించి సామాన్య భక్తులు కూడా అమ్మవారిని త్వరితగతిన దర్శించుకునేందుకు చర్యలు చేపట్టారు. అమ్మవారి ప్రసాదాలు కూడా అందరికీ అందేటట్టు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఏసీబీ వలలో గాజువాక సర్కిల్ -3 అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి

**10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తవ్వా కృష్ణ**



గాజువాక,డిసెంబర్ 3,ప్రభాతవార్త :

అవినీతి నిరోధక శాఖ వలలో గాజువాక సర్కిల్-3 అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి తవ్వా క్రిష్ణ చిక్కుకున్నాడు. బుధవారం ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడుల్లో ఓ రైస్ వ్యాపారి వద్ద 10వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఏసీబీ డి ఎస్పీ రమణ మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం.... పెద గంట్యాడ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఆరు నెలల క్రితం రేషన్ బియ్యంతో పట్టుబడడంతో రెండు ఆటోలని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు వాహనాలను సీజ్ చేసారు. పట్టుబడిన ఆటోలను విడుదల చేయమని బాధితుడు హైకోర్టు ను ఆశ్రయించగా కోర్ట్ తనకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేసారు. దింతో జిల్లా జాయింట్ కలెక్టర్ కూడా భాధితుల పక్షాన ఆటోలు విడుదలకి సర్కిల్ -3 ఏ.ఎస్.వో కృష్ణకి ఆదేశాలు జారీ చేసారు. అయితే వాహనాలకు రిలీజ్ ఆర్డర్ తీసుకొస్తేనే వాహనాలను విడుదల చేస్తామని న్యూ పోర్ట్ పోలీసులు తెలపడంతో రిలీజ్ ఆర్డర్ కోసం గత నెల అక్టోబర్ నుంచి బాధితుడు గాజువాక సివిల్ సప్లై అధికారి సర్కిల్-3 ఎ ఎస్ ఓ తవ్వా కృష్ణ చుట్టూ తిరుగుతున్నాడు. అయితే పట్టుబడ్డ వాహనాలకు ఒక్కొక్క దానికి 5వేలు చొప్పున మొత్తం 10వేలు ఇస్తేనే ఆర్డర్ ఇస్తానని,ఒక్కపైసాకూడాతగ్గించనని ఎ ఎస్ ఓ తవ్వా కృష్ణ చెప్పడంతో లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు మంగళవారం ఏసీబీ అధికారులకి ఫిర్యాదు చేసారు. దింతో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఏ. ఎస్. వో కృష్ణ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ డిఎస్పీ రమణ మూర్తి తెలిపారు. కాగా తవ్వా కృష్ణ పై అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తన కార్యాలయానికి 10వ పేజీలో

**ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం**

## చింతూరు శబరి వంతెనకు శాపం

**-పొంచి ఉన్న ప్రమాదం -అయినా.. స్పందించని వైనం**



చింతూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:

చింతూరు వద్ద శబరి వంతెన పైన ప్రమాదం పొంచి ఉంది. అయినా.. అర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. వంతెన పైన నాలుగు చోట్ల స్లాబ్ జాయింట్స్ మధ్య (ఎక్సపెన్సన్ జాయింట్స్) పగుళ్లు ఏర్పడి ప్రమాదం పొంచి ఉంది. 1973లో శబరి నది పైన నిర్మించిన ఈ వంతెన రాష్ట్ర విభజన తరువాత నిర్లక్ష్యనికి గురవుతుంది. కనీస మరమ్మత్తులు లేవు, కనీసం బేరింగులకు గ్రీజ్ పెట్టే దిక్కు లేకుండా పోయింది. పరిమితికి మించిన బరువులతో 10వ పేజీలో

# సాంకేతికతతో మూడు రెట్లు ఆదాయం

9వ పేజీ తరువాయి ..

చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలు సమర్థంగా అమలు చేశామని.. మరోవైపు అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్, మున్సిపల్ మంత్రి నారాయణ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని ప్రకటించారు. రైతుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చిత్రపటానికి గంటా సహా కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, వ్యవసాయ శాఖ ఏడీ చంద్రశేఖర్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, బి.ఆర్.బి.నాయుడు, కోరాడ రమణ, ఎస్. సత్య వరప్రసాద్, పాండ్రంగి అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, కురుమిన లీలావతి, గండ్రెడ్డి స్వామినాయుడు, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, కొప్పల రమేష్, ఎం.శివాజీ, రామరాజు, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, మజ్జి నందీష్, మొకర అప్పలనాయుడు, చందవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ నూతన జోనల్ కార్యాలయాలను పరిశీలించిన కమిషనర్

మాధవధార/అగనపూడి, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెండు జోనల్ కార్యాలయాలను మంజూరు చేసిన నేపథ్యంలో 51 వ వార్డు మాధవధార వుడా లేఔట్ లో నిర్మాణ దశలో ఉన్న జీవీఎంసీ నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఆ సమీపంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధులు కార్యాచరణకు సిద్ధం చేయాలని , వార్డు నెంబర్ 85 లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపంలో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. బుధవారం ఆయన మాధవధార వుడా లేఅవుట్ లో తాత్కాలికంగా సిద్ధం చేసిన నార్త్ జోన్ కార్యాలయాన్ని, అగనంపూడిలో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయం ఏర్పాటుకు సూచించిన రాజీవ్ గాంధీ కళ్యాణమండపాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉత్తర్వుల మేరకు ప్రస్తుతమున్న మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ 8 జోన్లకు బదులుగా 10 జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు పద్మావతి, తారా ప్రసన్న ,దిలీప్, ఎం.ఆర్.ఎస్.అప్పారావు, ఉపకార్య నిర్వహక ఇంజనీరు భరణి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏపీడి పుణ్యవతి పాల్గొన్నారు.

# ఉక్కు కార్మికులు

9వ పేజీ తరువాయి ..

రాష్ట్ర మంత్రులతో, అధికారులతో భేటీ అయ్యేందుకు ప్రయత్నించినా స్పందన ఏమీ రాలేదని నాయకులు చెబుతున్నారు. ఉక్కు కార్మికుల వేదనను అధికార యంత్రాంగం పూర్తిగా పట్టించుకోవడంలేదన్న భావన కార్మికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ఈ అన్యాయాలపై స్టీల్ ప్లాంట్ పరిసరాల్లో రోజూ నిరసనలు, రచ్చ బండ కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని ప్లాంట్ పరిస్థితిని పరిశీలించి, కార్మికులకు న్యాయం చేయాలంటూ యూనియన్లు హెచ్చరిస్తున్నాయి. "ఇదే పరిస్థితి కొనసాగితే ఉక్కు ప్లాంట్ వద్ద భారీ ఉద్యమాలకు మేము సిద్ధం" అని కార్మిక నాయకులు ధ్వజమెత్తుతున్నారు.

# ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం

9వ పేజీ తరువాయి ..

ఒరిస్సాలోని పేట నుంచి గ్రానైట్ రాళ్లు శబరి వంతెన మీదుగా తెలంగాణకు తరలిపోతున్నాయి. వంతెన పై పగుళ్లు ఏర్పడటానికి ఈ గ్రానైట్ లారీలే ప్రధాన కారణం అయి ఉండొచ్చు. వంతెన పై నాలుగు చోట్ల ఏర్పడ్డ పగులను స్థానికులు చూడలేక ప్రమాదాలు జరుగుతాయి అన్న భయంతో రాళ్లు రాప్పులు వేసి కొన్ని పూడ్చి వేశారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్లాబుల మధ్య ఏర్పడిన పగుళ్లు ద్విచక్ర వాహన చక్రం, కారు చక్రం కూడా లోపలికి వెళ్లే స్థాయిలో ఉన్నాయి అంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకుండా కనీసం మరమ్మత్తులు చేపట్టి, వంతెనను రక్షించడానికి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బుధవారం ఉదయం వాకింగ్ కి వెళ్ళిన పాదచారులు వంతెన పై ఏర్పడిన పగుళ్ల వద్ద దిగి చూస్తున్న ఫోటోలను తాజాగా చూడవచ్చు. కనీసం ఈ ఫోటో లను చూసి ఐనా అధికారులకు కనువిప్పు కలగి, మరమ్మత్తులు చేపట్టాలని ఆశిస్తూ ప్రభాతవార్త చింతూరు నుంచి ఈ కథను.

# బీఐఏసీకు ఫిక్కీ సస్టైయినబుల్

(ప్రభాతవార్త–విశాఖపట్నం)

బ్రాండిక్స్ ఇండియా అపరల్ సిటీ (బీఐఏసీ), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఫిక్కీ) నిర్వహించిన స్వచ్ఛ ఇండస్ట్రియల్ పార్క్ అవార్డ్స్ 2025లో అవార్డు కేటగిరీ 2-జ్యూరీ అవార్డ్స్ కింద సస్టైయినబుల్ డెవలప్మెంట్ లీడర్షిప్ అవార్డు అందుకుంది. అర్హత ప్రమాణాలు, వ్యర్థ నిర్వహణ, పర్యావరణ స్థిరత్వం, మౌలిక వసతులు వంటి నాలుగు విభాగాలపై జరిగిన మూల్యాంకనంలో బీఐఏసీ స్థిరమైన అభివృద్ధిలో దేశంలో ముందంజలో నిలిచిన పారిశ్రామిక పార్కులలో ఒకటిగా గుర్తింపు పొందింది. జీరో ల్యాండ్‌ఫిల్ అపారల్ పార్క్‌గా మారడం, రాష్ట్రంలో తొలి సౌర స్లడ్జ్ డ్రైయింగ్ టెక్నాలజీ అమలు, అలాగే సంవత్సరాంతంలో 30 శాతానికి పైగా నీటి అవసరాలు తీర్చే వర్షపు నీటి హార్వెస్టింగ్ వంటి స్థిరమైన అభివృద్ధి చర్యలకు ఈ అవార్డు లభించింది. బీఐఏసీ తరఫున ఈ అవార్డును కుషాల్ మోతియాని స్వీకరించారు. బీఐఏసీ బృందానికి ఈ అవార్డు గర్వకారణమైన విజయమే.


# సింహాద్రినాథుని చందన దీక్షలు ప్రారంభం

9వ పేజీ తరువాయి ..

సీతారామాచార్యులు ఆధ్వర్యంలో, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన మరియు పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత, స్థానాచార్యులు డాక్టర్ టి పి, రాజగోపాల్ సహాయ కార్య నిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు ప్రధానార్చకులు, అర్చక బృందము, వేద పండితులు, నాదస్వర బృందము ఇతర సిబ్బందితో కలిసి స్వామి వారి సన్నిధి నుండి మాడ వీధులలో ఊరేగింపుగా ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సత్య శ్రీనివాస్, కె.వెంకటేశ్వరరావు, పి.ఆర్.ఓ.కె. నాయుడు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. చందన మాలాధారణ అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం


ఆనందపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:



ఆనందపురం భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యా శాఖాధికారి కె.గంగరాజు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సేవలు, సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీటీసీ సభ్యురాలు కొట్యాడ రమాదేవి, సర్పంచ్ చందక లక్ష్మి మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఉన్నత రంగాలలో రాణిస్తారని అన్నారు. భవిత కేంద్రంలో చదువుకున్న 15 మంది, ఆనందపురం హైస్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థులకు సర్పంచ్ బహుమతులను అందజేసి భవిత కేంద్రానికి బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పైడిరాజు, సహిత విద్యా ఎస్.ఏ బి. అప్పలనాయుడు, సహిత విద్యా ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస్ రావు, ఐ. నాగమణి, అగన్వాడి టీచర్ కాసులమ్మ పాల్గొన్నారు.

## పద్మనాభంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పద్మనాభం, డిసెంబర్ 3, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న భవిత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగుల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం దివ్యాంగులు, సాధారణ పిల్లలు అంగవైకల్యంపై అవగాహన కొరకు గ్రామంలో ర్యాలీ చేశారు. అలాగే భవిత కేంద్రం పిల్లలు దివ్యాంగులకి ఆటలు, నృత్యం పోటీలను ఏర్పాటు చేశారు. భవిత కేంద్రం ద్వారా అందజేయబడుతున్న సన్నిహిత బోధన, ఫిజియోథెరపీ సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారావు మాట్లాడుతూ భవిత కేంద్రం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ ఎం శ్రీనివాసరావు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోగ్లీ సినిమా తప్పకుండా అందరికి నచ్చుతుంది.. : హీరో రోషన్ కనకాల

విశాఖపట్నం, ప్రభాతవార్త




యువ సంచలన రోషన్ కనకాల హీరోగా, విభిన్న దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన 'మోగ్లీ (2025)' చిత్రం విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. డిసెంబర్ 12న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా, చిత్ర యూనిట్ ఈరోజు విశాఖపట్నంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రంలో ప్రేమలోని నూతన కోణాన్ని చూపించబోతున్నట్లు యూనిట్ తెలిపింది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ "మా 'మోగ్లీ' సినిమా ఒక యూనిక్ ఫిల్మ్. ఒక సాధారణ యువకుడిగా, నేను నా పాత్ర కోసం చాలా పరిశోధన చేశాను. ఈ కథ ప్రేక్షకులను వారి మొదటి ప్రేమ జ్ఞాపకాలను తీసుకెళ్తుంది. ముఖ్యంగా, దర్శకుడు సందీప్ రాజ్ విజన్‌కు ధన్యవాదాలు. ఈ సినిమా విజయంపై మేము చాలా నమ్మకంతో ఉన్నాము. ప్రతి ఒక్కరూ థియేటర్‌లో చూసి, మంచి సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను." అని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి కమెడియన్ హర్ష చెముడు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత...

## కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హెూం మంత్రి "అనిత"!

(నక్కపల్లి –ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటూ రైతాంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లే కారణమని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతన్న మీకోసం–రైతు వారోత్సవాలలో భాగంగా హెూం మంత్రి వంగలపూడి అనిత బుధవారం యస్. రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలు, అవసరాలు, సాగు పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా అధికారులతో మంత్రి అనిత చర్చించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో పాటు వ్యవసాయ అధికారులు హెూం మంత్రిని ఘనంగా సన్మానించారు. హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకని పేర్కొన్నారు. రైతులకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఏడాదిలో కనీసం 50 శాతం సేంద్రీయ వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమలపాకుల రైతులకు అధికంగా నష్టపరిహారం అందజేశామని గుర్తు చేశారు. తరువాత బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా మహిళా సహకార సంఘ సభ్యులకు రూ.2,54,000 చెక్కును హెూం మంత్రి అనిత అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు ప్రదీప్ ,పిఎసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, నక్కపల్లి మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తోపాటు వ్యవసాయ అధికారులు, రైతులు, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# నేవీ డే అనేది ప్రతి భారతీయుడికి గర్వకారణం

9వ పేజీ తరువాయి ..

–పాకిస్తాన్ యుద్ధంలో కరాచీ నౌకాశ్రయంపై భారత నావికాదళం సాహసోపేతంగా, విజయవంతంగా దాడి చేసిన రోజు అన్నారు. ఆ రోజు భారతదేశ నావికా బలాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి స్థిరత్వాన్ని కాపాడటానికి నావికాదళం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది అని చెప్పారు. దేశ సముద్ర ప్రయోజనాలను కాపాడే నావికా సిబ్బంది ధైర్యం, అంకితభావం త్యాగాలను గౌరవించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. "భారత నావికాదళం పోరాటానికి సిద్ధంగా, సంఘటితం గా, ఆత్మనిర్భర్ – విక్షిత్, సమృద్ధి భారత్ కోసం సముద్రాలను రక్షించడం." – తమ లక్ష్యమన్నారు. పూర్తిగా సిద్ధంగా ఆధునిక సముద్ర శక్తిగా ఉండటానికి, స్వావలంబనతో నడిచే భారతదేశం యొక్క విస్తారమైన సముద్ర ప్రయోజనాలను రక్షించడానికి అంకితభావంతో ఉండటానికి తమ నిబద్ధతను చెబుతుంది అని చెప్పారు. ఈ థీమ్ మన బలగాలను ఆధునీకరించడానికి, స్వదేశీ సామర్థ్యాలను ఏకీకృతం చేయడానికి ఈ ప్రాంతం అంతటా సముద్ర భద్రతను బలోపేతం చేయడానికి మన నిరంతర ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యంపై ఇరువురి మధ్య కీలక చర్చ చేసామన్నారు. ఈ సమావేశంలో ఆయన నేవీ యొక్క ప్రధాన విజయాలు, భవిష్యత్తు ప్రణాళికలు సవాళ్లను వివరించామని చెప్పారు. రాఫెల్ ఎం జెట్‌లు భారత నేవీకి 2029లో మొదటి నాలుగు రాఫెల్ ఎం ఫైటర్ జెట్‌లు అందుతాయి అని తెలిపారు. కొత్త నౌకలు గత నేవీ డే (డిసెంబర్ 4, 2024) నుండి నేవీ ఒక జలాంతర్గామి 12 యుద్ధ నౌకలను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్: గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో కొనసాగుతున్న సముద్రపు దొంగల వ్యతిరేక ఆపరేషన్ 'సింధూర్' పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిందని, అనేక షిప్పింగ్ కంపెనీలు పాక్ పోర్టులను నివారించడం మరియు ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరగడం వంటివి జరిగాయని పేర్కొన్నారు. సముద్ర భద్రత: నవంబర్ 2023 నుండి 138 నౌకలను మోహరించి, 30కి పైగా సంఘటనలకు స్పందించి, 520 మంది ప్రాణాలను సముద్రంలో కాపాడారు. రెండూ స్వదేశీ నౌకలు. ఐఎన్ఎస్ హిమగిరి మన కొత్త తరం స్టెల్త్ ఫ్రిగేట్‌లను సూచిస్తాయి ఐఎన్ఎస్ ముంబై మన డిస్ట్రాయర్ నౌకాదళం యొక్క స్థిరమైన వారసత్వాన్ని సూచిస్తుంది అని. ఈ రెండు యుద్ధనౌకలు భారత నావికాదళంలో కొనసాగింపు పరివర్తన రెండింటినీ ప్రతిబింబిస్తాయి అని తెలిపారు. సురక్షితమైన సముద్ర వాణిజ్యాన్ని నిర్వహించడానికి తీరప్రాంత రక్షణ తో పాటు గత సంవత్సరంలో తూర్పు నావికాదళం పరిపాలనా యంత్రాంగాలను బలోపేతం చేయడం మరియు మన పౌర సైనిక బంధాలను పెంచడం ద్వారా కార్యాచరణ నైపుణ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా విస్తృత శ్రేణి కార్యకలాపాలు చొరవలను చేపట్టింది అని తెలియజేశారు. మా కార్యాచరణ బాధ్యతలలో ప్రధాన విస్తరణలు, వ్యాయామాలు, అంతర్జాతీయ సహకార కార్యక్రమాలు, తీరప్రాంత భద్రతా మిషన్లు, పర్యావరణ స్థిరమైన ప్రాజెక్టులు, శోధన రెస్క్యూ మిషన్లు మరియు మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం కార్యకలాపాలు ఉన్నాయి. నిజానికి నేను ఈ రోజు మాట్లాడుతున్నప్పుడు, ఆపరేషన్ సాగర్ బంధు (విక్రాంత్ , ఉదయగిరి) పురోగతిలో ఉంది ఇది 'ముందుగా పోరుగు ప్రాంతం' అనే స్ఫూర్తిని పునరుద్ఘాటిస్తూ కీలకమైన సహాయాన్ని అందించడంలో మన నావికాదళం యొక్క వేగవంతమైన ప్రతిస్పందనను ఉదాహరణగా చూపిస్తుంది అని వివరించారు.

# విశాఖలో ఐటీ జోష్ !

(ప్రభాతవార్త–విశాఖపట్నం)

సువిశాల ప్రశాంత నగరంగా పేరొందిన 'మహా' విశాఖలో ఐటీ జోష్ పెరిగింది. దిగ్గజ ఐటీ కంపెనీలు తరలివస్తున్నాయి. ఐటీని అభివృద్ధి చేసేందుకు విశాఖ అనువైన ప్రాంతమైనప్పటికీ.. గత ప్రభుత్వాలు(టీడీపీ మినహా) దృష్టిసారించకపోయినప్పటికీ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అత్యధికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖలో ఇటీవల చేపట్టిన భాగస్వామ్య సమ్మిట్‌లో కూడా పెద్ద ఎత్తున ఇక్కడ పెట్టుబడులను పెట్టేందుకు దిగ్గజ ఐటీ సంస్థలు ముందుకొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలను సైతం చేసుకొంది. ప్రస్తుతం ఒక్కొక్క సంస్థ తరలి వస్తున్నాయి.

## సిద్ధమవుతున్న 'కాగ్నిజెంట్'!

దిగ్గజ ఐటీ సంస్థ 'కాగ్నిజెంట్' సంస్థ తమ కార్యకలాపాలను సాగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. కాపులుప్పాడలో 22.19 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత భవనాలు నిర్మాణానికి ఆ సంస్థ యాజమాన్యం ఈ నెల 12న భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. వేర్వేరు సర్వే నంబర్లలో 22.19 ఎకరాల స్థలాన్ని గుర్తించిన ఏపీఐఐసీ యంత్రాంగం కాగ్నిజెంట్‌కు అప్పగించినట్టు తెలుస్తోంది. రుషికొండ ఐటీ సెజ్‌లోని మహతి బిల్డింగ్‌లో తాత్కాలిక క్యాంపస్ నిర్వహణకు కాగ్నిజెంట్ యాజమాన్యం సన్నద్ధమైంది. రూ. 1600 కోట్ల పెట్టుబడులతో ప్రారంభించి.. 2029 నాటికి 10 వేల మందికి ఉద్యోగాల కల్పించేలా ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. 2029 నాటికి విశాఖలో కాగ్నిజెంట్ సంస్థ పూర్తిస్థాయి ఆపరేషన్స్ నిర్వహణకు ప్రణాళిలు సిద్ధం చేసుకోనుంది. కాగా, ఇప్పటికే ఇన్ఫోసిస్ కార్యక లాపాలు, త్వరలో టీసీఎస్ ఆపరేషన్స్, ఇక కాగ్నిజెంట్ కూడా సన్నద్ధమవుతోంది.


# స్పీకర్ చొరవతో మాకవరపాలెం

9వ పేజీ తరువాయి ..

సందర్శించిన ఆయన, కళాశాల పూర్వ వైభవానికి తన వంతుగా రూ. ఒక లక్ష విరాళం ప్రకటించడంతో పాటు, రూ. 40 లక్షల నిధుల సమీకరణకు హామీ ఇచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో దాతలు ముందుకు రావడంతో, సేకరించిన విరాళాలతో కళాశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన మరోసారి కళాశాలను స్వయంగా సందర్శించి, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కళాశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా నూతన గేటు నిర్మాణం, పటిష్టమైన ప్రహరీ గోడ, శిథిలమైన పాత భవనాల తొలగింపు, కళాశాల భవనాలకు రంగులు వేయడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల క్రీడా వికాసం కోసం షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుతో పాటు కళాశాల గ్రౌండ్ ను బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, స్థానిక నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు. అలాగే, అభివృద్ధి చేసిన కళాశాలను కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గీతం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

విశాఖపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజి ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)" కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయమైన ఇంజనీరింగ్ నమూనాల రూపంలో బుధవారం తేది: 03%-12-%2025న ప్రదర్శిం చారు. విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండిరగ్, స్మార్ట వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి రైతలకు ఉపయోగ పడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్‌లు మరియు చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యా ర్థులు దాదాపు 150 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 32 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. అగ్ని ప్రమాధాలలో రక్షించే రోబోట్, వర్షపునీటిని నిల్వచేసే పరిజ్ఞానం, స్మార్టక్రీడా పరికరాలు, అంధులకు మార్గం చూపించే పరికరాలు, సౌర్యశక్తితో నడిచే పరికరాలు, ఎలక్రికల్‌తో నడిచే గోకార్ట్ వాహనం, టెస్ట్‌ట్యూబ్‌లను శుభ్రంచేసే వాషింగ్ మిషన్లు, ఆకర్శణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనలు పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞనల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో ఉపయోగపడే రోబో చేతి నమూనాలు ,యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తమ కోర్సులో అభ్యసించిన అంశాల ఆధారంగా సెన్సార్‌లు, మోటార్‌లు, మైక్రో కంట్రోలర్‌లను తప్పనిసరిగా ఉపయోగిస్తూ అవసరమైన చోట 3డి ప్రింటింగ్ ద్వారా తమ సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. గీతం ప్రో–వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ఈ వైజ్ఞానక ప్రదర్శనకు హాజరై విద్యార్థులను అభినందించారు. గీతం మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ నమూనాలను గుర్తించి నగదు బహుమతులు, సర్టిఫికేట్‌లు అందజేశారు.

# మేధా సృష్టిలో మేటి ఎస్.ఎఫ్.ఎస్

## 27 నుంచి రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలు -జాతీయ గీతాలు ..ఫ్లాస్ మాబ్ మెరుపులు -ముఖ్య అతిథిగా సినీ నటులు ఐనవోలు ప్రసన్న కుమార్

సీతమ్మధార,డిసెంబర్ 3, ప్రభాతవార్త





భావి భారత పౌరులను మేధావులుగా తీర్చిదిద్ది విశ్వానికి అందించడంలో ఎస్. ఎఫ్. ఎస్ స్కూల్స్ మేటిగా నిలుస్తున్నాయని ప్రముఖ సినీ నటులు ఐనవోలు ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. సీతమ్మధార ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీల లోగోను బుధవారం ఆయన పలువురు అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఎస్.ఎఫ్. ఎస్ స్కూల్లో చదువుకున్న ఎంతోమంది నేడు దేశ,విదేశాల్లో అత్యున్నత పదవులు ద్వారా సామాజిక ప్రగతికి తోడ్పడుతున్నారని తెలిపారు. అలాగే ఎంతో మంది మేధావులు అందించిన ఘనత కూడా ఎస్.ఎఫ్.ఎస్.స్కూల్‌కు దక్కుతుం దన్నారు. సీతమ్మధార ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ పి.మనోజ్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు తమ స్కూలు ప్రాంగణంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్. ఎఫ్.ఎస్ స్కూల్ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు జరగనున్నాయన్నారు. ఈ పోటీలకు తమ స్కూలు ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. తమ స్కూలు విద్యార్థులు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌కు చెందిన కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజ్ పట్నాయక్ సారధ్యంలో కర్ణాటక, న్యూఢిల్లీ,ఒడిస్సా,థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా వంటి ప్రాంతాల్లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొన్నారన్నారు. విభిన్న క్రీడాంశాల్లో కూడా పాఠశాల పలు రికార్డ్స్ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఫాదర్ మనోజ్ సారథ్యంలో విద్యార్థులు క్రీడా, సాంస్కృతిక విజ్ఞాన రంగాల్లో విశ్వ ఖ్యాతిని అర్జిస్తున్నారని పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా బాలలను అత్యున్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే పునాది పాఠశాలే అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల అభిరుచులను పరిశీలిస్తూ వారిని ఆ రంగాల్లో ప్రోత్స హించడం ఎంతో అవసరం అన్నారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో అల్లూరి సీతా రామరాజు చిత్ర నటులు గాయకుడు ఆర్.వి.వి. సత్యనారాయణ, అంతర్జాతీయ జానపద కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజ్ పట్నాయక్‌లు పాల్గొన్నారు. తొలుత ముఖ్య అతిధి ప్రసన్న కుమార్ ప్రత్యేకంగా తయారు చేసిన లోగోను ఆవిష్కరించగా విద్యార్థులు వందలాది బెలూన్లను గాలి లోకి వదిలిపెట్టారు. ఈ సందర్బంగా వేసిన జానపద, శాస్త్రియ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థులు క్రీడలకు సంబంధించిన ఫ్లాష్ మాబ్ కూడా ప్రదర్శించారు..


# దేశ భవితకు యువత బలమైన శక్తిగా నిలవాలి

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి -నవ సమాజ నిర్మాణం కార్యక్రమంలో ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ -డ్రగ్స్ వద్దు చదువే ముద్దు నినాదాలతో సైకిల్ ర్యాలీ

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



దేశ భవితకు ఆయువుపట్టుగా, బలమైన శక్తిగా నిలవాల్సిన యువత మాదక ద్రవ్యాల మత్తులో తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటోందనీ,మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువతకు వినాశనకరంగా మారిందనీ ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు..విరిగిన కలలు, విచ్ఛిన్నమైన కుటుంబాలు, ఆనందకరమైన జీవితానికి అవరోధంగా మారిన డ్రగ్స్ ను తరిమికొట్టి భవిష్యత్తును కాపాడుకునే ఆలోచన చేయాలనీ ఆయన యువతకు పిలుపునిచ్చారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు బుధవారం గండు బజార్ ప్రాంతంలో నవ సమాజ నిర్మాణం పేరిట డ్రగ్స్ వద్దు చదువే ముద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విద్యార్థులు, యువతతో సైకిల్ యాత్రను నిర్వహించారు. సిఐ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి వంటివి సేవించడం వలన మానసికంగా కుంగిపోయి జీవితం నాశనమై పోతుందన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోను మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుపై శ్రద్ధ వహించి జీవితాలను ఆనందమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం 200 మంది విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు చదువే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.




# దివ్యాంగ పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి: ఎంఈఓ దివాకర్

గోపాలపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీనగర్ భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి డిదివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి దివ్యాంగ పిల్లలకు వచ్చే పథకాలను, రాయితీలను, సౌకర్యాలను వివరించారు. ఈ పిల్లలలో గల నైపుణ్యాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలని, ఆయా రంగాలలో వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులలో భవిష్యత్తుపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. ఈ భవిత సెంటర్లో నెలలో ఆరు రోజులు ఫిజియోథెరపీ జరుగుతుందని చెప్పారు. పిల్లలను క్రమము తప్పకుండా సెంటర్‌కు తీసుకువచ్చి వారి చేత ఇక్కడ తర్ఫీదును పొందడానికి సహకరించాలని కోరారు. చిన్నారుల కోసం నియమితులైన ఐఇఆర్‌టిల, ఆయా సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఇలాంటి పిల్లలకు సేవ చేసే భాగ్యము కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, ఐఇఆర్టి టీచర్లు మాధవి, ధనలక్ష్మి ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, మోహన్‌రావు, రమణకుమార్, సింహాచలం, లలిత ప్రసాద్ పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలి : బిజెపి బిసి నేత మూల వెంకటరావు


విశాఖపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:



సమాజంలో విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని అన్ని విధాల ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి బీసీ నేత మూల వెంకట్రావు అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో సేవా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులను సునిశితం చేసే సమస్యలను చర్చించేందుకు, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలలో వైకల్యాలున్న వ్యక్తులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా డిసెంబర్ 3న, ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినంగా జరుపుకుంటామని, పేదరికం వల్ల ఉత్పన్నమవుతున్న వైకల్యం భారత్ లాంటి దేశాల్లో ఎక్కువగా ఉందని, దేశంలో ప్రస్తుతం 10 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రధాన స్రవంతిలో వీరిని ఎక్కడా చూడం...అంత మాత్రాన వారు మన మధ్యలో లేరని కాదు అని పేర్కొన్నారు. ఒక జాతిగా, దేశంగా "మనం వారిని ప్రధాన స్రవంతిలో కలపడంలో నిర్లక్ష్యం వహించాం. దీంతో దేశాన్ని నేటికి వైకల్య సమస్య వేధిస్తుందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సాంఘిక జీవనం వారికి అందని ద్రాక్షగా మిగిలిపోయాయన్నారు. ఉద్యోగ అవకాశాలతో వారు ఇతరులపై ఆధారపడకుండా సొంత కాళ్లపై నిలబడగలుగుతారని స్పష్టం చేశారు.డిసెంబరు 3ను ఒక ఉత్సవంలా జరపడం కాదు, ఒక ప్రమాణంలా స్వీకరించాలన్నారు. మనం ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా ఒక విభిన్న ప్రతిభావంతునికి సహాయం ఆందించడానికి ముందుండాలి. విభిన్న ప్రతిభావంతుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చినప్పుడే నిజమైన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం అని మూల వెంకటరావు పేర్కొన్నారు.

# కీశే అమరపిన్ని జోగినాయుడుకి ఘనంగా నివాళులు

గాజువాక,డిసెంబర్ 03,ప్రభాతవార్త



జీవీఎంసీ 79 వ వార్డు దేశపాత్రునిపాలెంలో షిప్ యార్డ్ విశ్రాంతి ఉద్యోగి దేశపాత్రునిపాలెం మాజీ సర్పంచ్ అమరపిన్ని జోగి నాయుడు పెద్దకర్మ సందర్భంగా ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖ సౌత్ విభాగం కాపునాడు గౌరవ అధ్యక్షుడు గుడివాడ అప్పల రామమూర్తి మాట్లాడుతూ కాపు జాతికి వన్నెతెచ్చిన అమరపిన్ని జోగి నాయుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మరణం కాపు జాతికి తీరని లోటు అని అన్నారు. గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ఆయన సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధికి శివాలయం నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. డా.ఏవి రామారావు సభా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు బోండా అప్పారావు పిల్ల ప్రసాద్ జనసేన పార్టీ నాయకులు బోద్దపు వెంకటరమణ బిజెపి నాయకులు బొండా ఎల్లాజీరావు , ఒమ్మి రంగనాయకులు , కృష్ణారెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు బలిరెడ్డి శ్రీను ,అంజిరెడ్డి స్వచ్ఛంద సంస్థ నాయకులు కేజే నాయుడు శనివాడ చిన్నారావు , ఇందల నాగేంద్ర,సిరసపల్లి అప్పారావు, సాలాపు నూకరాజు కుటుంబ సభ్యులు కుమారుడు కిషోర్ కోడలు రమ్య, కుమార్తెలు కమల, జ్యోతి,చిన్నారి,అల్లుళ్లు రామునాయుడు, కేఎన్ఆర్,శ్రీనివాస్ మనవల్లు మనవరాళ్లు చిరు, సాహితి, ఆశ్రిత, ఫనేంధ్ర పరిసర గ్రామ పెద్దలు బంధువులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో గాజువాక సర్కిల్ -3 అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి

9వ పేజీ తరువాయి ..

ముందు కొంతమంది వ్యాపారస్తులకు వ్యాపారాలు చేసుకునేందుకు,వాటినిభద్రపరిచ్చేందుకు నెల వారి వసూళ్లకు పాల్పడుతున్నాడని, అలాగే పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీ లు అలాగే బీసీ రోడ్డులోని ఓ వ్యక్తి అక్రమంగా చేస్తున్న గ్యాస్ మార్పిడి వ్యవహారంలో,అలాగే సబ్బవరం,పెందుర్తి, చోడవరం,అనకాపల్లి తదితర రైస్ మిలర్ల వద్ద భారీగానే వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సర్కిల్ 3లో ఉన్న రేషన్ డీలర్స్ వద్ద ప్రతీ నెల అక్రమ వసూలు కు పాల్పడుతున్నాడని,పెద గంట్యాడ కేంద్రంగా రేషన్ మాఫియా కు కొమ్ము కాస్తున్నట్లు వాదన బలంగా వినబడుతుంది. ఈ మాఫియాలో తన సామాజిక వర్గానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం లేకపోలేదు. 3ఏళ్లుగా తిష్ట వేసి అక్రమాలకు పాల్పడుతున్నారని దీనిపై ఏసీబీ సమగ్రంగా దర్యాప్తు చేయాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.




# యువకుల ఆమరణ నిరాహార దీక్ష

- శిబిరానికి భారీగా తరలి వచ్చిన మూడు గ్రామాల ప్రజలు..
- దీక్ష శిబిరాన్ని సందర్శించిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ..
మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి..

**ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త**






పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో పెద్దపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆమరణ నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. యువకుల దీక్షకు మూడు గ్రామాల ప్రజలు పెద్దపల్లి నుండి ఎలమంచిలి వరకు భారీ ర్యాలీగా దీక్షా శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల ప్రజలు చెరువును కాపాడాలని తక్షణమే కలెక్టర్ స్పందించాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న యువకుల ప్రాణాలను అధికారులు కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ దీక్షా శిబిరాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ సందర్శించి యువకులకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ చెరువును గల ప్రాంతాన్ని కాపాడడం కోసం ఆ ప్రాంత ప్రజలు యువకులు ముందుకు రావడం స్వాగతించ విషయమని అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడడానికి ఇంతలా ఆమరణ నిరాహార దీక్ష చేయాలా అంటూ యువకులను ఉద్దేశించి అన్నారు. ఏది ఏమైనా మీకు తోడుగా వైఎస్సార్సీపి పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు. ఈ దీక్ష శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి సందర్శించి ఆమె మాట్లాడుతూ ఏది ఏమైనా మూడు గ్రామాలకు చెందిన ప్రజలు యువత ముందుకు రావడం యువతకు ప్రధానంగా పోటీలు వెళ్లడానికి శిక్షణ పొందడానికి ఆ ప్రాంతం ఎంతో ఉపయోగపడుతుందని దీనికోసం మీరు చేస్తున్న ఈ ఆమరణ నిరాహార దీక్ష అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపీ బోదుపు గోవింద్, మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త, దాసరి కుమార్, తెలుగుదేశం పార్టీకి చెందిన దంట్ల వెంకటస్వామి , బోద్దపు శ్రీనివాసరావు, నమ్మి రమణ,మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విధులకు వైద్యాధికారుల గైర్హాజరు

- ఆగ్రహోదగ్రులైన రాష్ట్ర హోం మంత్రి అనిత - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**పాయకరావుపేట,డిసెంబర్ 3 ప్రభాతవార్త**



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో గ లపాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) విధి నిర్వహణలో ఉండవలసిన వైద్యాధికారులు ఇద్దరూ విధులకు గైర్హాజరు కావడంతో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) బుధవారం ఆమె టిడిపి క్యాడర్ తో కలిసి ఆకస్మిక తనిఖీచేశారు. విధి నిర్వహణలో ఉండాల్సిన వైద్య అధికారులు ఇరువురు ఆమె విజిట్ చేసిన సమయంలో ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో హోమ్ మంత్రి అనిత తీవ్ర అసహనానికి గురయ్యారు.స్టాఫ్ నర్స్ విధులకు హాజరైనప్పటికీ రిజిస్టర్లో సంతకం పెట్టకపోవడంతో పాటు యూనిఫార్మ్లో లేకపోవడం పట్ల ఆమె అక్కడి వైద్యులు సహా సిబ్బంది పనితీరు పట్ల హోం మంత్రి అనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.హాస్పిటల్లోని ల్యాబ్ సహా వార్డులు, ఆసుపత్రిలో మందులు పంపిణీ చేసే ఫార్మసిస్ట్ రూమ్ సహా ఓపీ సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. పిహెచ్ సిలో ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికీ హోం మంత్రి అనిత ఆసుపత్రికి ఆకస్మికంగా సందర్శించిన మధ్యాహ్నం 2.30 గంటలకు అదే సమయంలో ఆసుపత్రిలో ఒక్క వైద్యాధికారి కూడా విధి నిర్వహణలో కనిపించకపోవడంతో ఆమె కోపోద్రిక్తు లయ్యారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది తీరుపై మరింత ఆగ్రహోదగ్రుయ్యారు. ఇక్కడి పరిస్థితులు అధ్వానంగా ఉండడంతో ఒకింత అసహనానికి గురైనహోం మంత్రి అని తవెంటనే అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో టెలిఫోన్ ద్వారా సంభాషించారు ఆస్పత్రి నిర్వహణ తీరు తీరు తెన్నుల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సహా సిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసిన మీదట వివరణ కోరాలని ఆదేశించారు. అదేక్రమంలో హాస్పిటల్ చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలను పరిశీలించిన మీదట వెంటనే ఆక్రమణలను తొలగించడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ సభ్యులు పల్లా విలియం కేరి,మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, ఎంపీటీసీ వేములపూడి అప్పారావు సహా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## శబరిమల యాత్రీకులకు అల్పాహారం పంపిణీ

**నక్కపల్లి నవంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని చినదొడ్డిగల్లు స్వామి అయ్యప్ప పీఠం స్వాములు శ్రీకాకుళం నుండి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి కాలినడకన దివ్యయాత్ర సాగిస్తున్న స్వాములకు అల్పాహారంతో పాటు తాంబూలంగా ఫలహారాన్ని అందజేయడం ద్వారా తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన దాతృత్వ సేవా కార్యక్రమంలో చిన్న దొడ్డిగలు శ్రీ అయ్య ప్పపీఠం స్వాములు కాలినడకన శబరిమల యాత్రకు పాదయాత్ర సాగిస్తున్న 15 మంది స్వాములకు ప్రత్యేకంగా అల్పాహారం అందజేశారు.ఆ తర్వా తస్వాములకు తాంబూలంగా ఫలహారం అందజేశారు. గ్రామంలోని శ్రీ స్వామి అయ్యప్ప పీఠం దీక్షాపరులు గత మూడేళ్లుగా ఇదే మాదిరి సేవా కార్యక్రమాలను సాంప్రదాయంగా నిర్వహిస్తున్నారు. పవిత్ర శబరిమల అయ్యప్ప ఆలయానికి పాదయాత్ర సాగిస్తున్న ఎందరో యాత్రీకులకు అల్పాహారాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం పట్ల చినదొడ్డిగల్లు శ్రీ స్వామి అయ్యప్ప పీఠం స్వాములను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి దాడిశెట్టి ఈశ్వరరావు, తోట సత్తిబాబు, లక్ష్మణరావు,బాబ్జి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## అభాగ్యులు, అనాధలకు అండగా రాజాన వీర సూర్యచంద్ర

**నర్సీపట్నం,డిసెంబర్ 3,ప్రభాతవార్త**



జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మరొకసారి తన మానవతా గుణాన్ని ప్రతిఫలింపజేశారు. రాజకీయ విభాగంలో చురుకైన నాయకుడిగా మాత్రమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచే సేవాభావం కలిగిన వ్యక్తిగా ఆయన మరోసారి నిలిచారు.బుధవారం నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని అనాధలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులకు దుస్తులను పంపిణీ చేశారు. తీవ్రమైన శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో వారికి అవసరమైన బట్టలు అందించడం ద్వారా ఆయన మానవతకు నిలువుదొక్కినట్టు స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, సమాజంలో ఉన్న ప్రతి మనిషికి కనీస జీవన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించడం ప్రతి బాధ్యత గల పౌరుడి కర్తవ్యమని అన్నారు. రాజకీయాలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్న వేదిక మాత్రమేనని, అందుకు మించినది మానవత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటరమణతో పాటు పలువురు స్థానిక సభ్యులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇటువంటి మానవతా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని అభిలషించారు.

## మూడు గ్రామాల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా: తాసిల్దార్ వరహాలు

**ఎలమంచిలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గత మూడు రోజుల నుంచి పెద్దపల్లి గ్రామానికి చెందిన యువకులు చెరువును ప్రైవేటుపరం కాకుండా కాపాడేందుకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బుధవారం పెద్దపల్లి మంత్రిపాలెం గొల్లలపాలెం ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీ ఎత్తున దీక్షా శిబిరం వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపి అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్దకు తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా పెద్దపల్లి గ్రామానికి చెందిన యువకులు తాసిల్దార్ కు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటున్న భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఎలా వెళ్లిందంటూ తాసిల్దారును అడిగారు దీంతో తాసిల్దార్ తాను ఏమీ చేయలేదని రికార్డులు పరంగా ఉన్న దాని మీదే సమాధానం చెబుతామని తెలిపారు. గ్రామస్తులతో యువకులతో తాసిల్దార్ మీరు ఎవరైనా వస్తే పూర్తిస్థాయిలో పత్రాలను చూపిస్తామని ఆ తర్వాత మాట్లాడదామని తెలిపారు. దీంతో గ్రామానికి చెందిన యువకులు ప్రజలు ఎవరూ కూడా మాకు ఇప్పుడే ఏదో విషయం తేల్చాలంటూ పట్టు పట్టారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బయటాయించారు. దీంతో తాసిల్దార్ వరహాలు ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తానే స్వయంగా తీసుకువెళ్లి తెచ్చిస్తానని తెలిపారు.

## సైబర్ నరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు

**చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

చోడవరం మండలం గాంధీగ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో రెండో రోజు బుధవారం సైబర్ నేరాలపై అవగాహన "సదస్సు నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సామాజిక అంశాలపై సర్వే నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో చోడవరం సీఐ సర్కిల్ అప్పలరాజు, ఎస్సై కమల్ భార్గవ్ సైబర్ చట్టం గురించి అవగాహన, ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల ప్రభావాలు,సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. అధ్యాపకులు డా.లక్ష్మీ గంగమ్మ,డాక్టర్ సూర్యవతి,డాక్టర్ సంధ్య శ్రీ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కలిగించారు.

## మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ


**మాకవరపాలెం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



జూనియర్ కళాశాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈమెరకు బుధవారం మాకవరపాలెం జూనియర్ కళాశాలను అయ్యన్న సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణాలు, మౌలిక వసతుల కల్పనకు సత్వరమే పనులు ప్రారంభించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ ఏడాది అక్టోబర్ 24వ తేదీన కళాశాలను సందర్శించిన ఆయన, కళాశాల పూర్వ వైభవానికి తన వంతుగా రూ,లక్ష విరాళం ప్రకటించడంతో పాటు, రూ,40 లక్షల నిధుల సమీకరణకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాతలు ముందుకు రావడంతో, సేకరించిన విరాళాలతో కళాశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.కళాశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా నూతన గేటు నిర్మాణం, పటిష్టమైన ప్రహరీ గోడ, శిథిలమైన పాత భవనాల తొలగింపు, కళాశాల భవనాలకు రంగులు వేయడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల క్రీడా వికాసం కోసం షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుతో పాటు కళాశాల గ్రౌండ్ సదును చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, స్థానిక నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు.అభివృద్ధి చేసిన కళాశాలను కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్పీకర్ పర్యటనలో పాల్గొన్న ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ జీవన్ రాయ్ కళాశాల అభివృద్ధికి తనవంతుగా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. మాకవరపాలెం టిడిపి సీనియర్ నాయకులు రుత్తల చినరాంబాబు రూ,50 వేలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై పాత్రుడు పిఏసిఎస్ అధ్యక్షులు శ్రీరంరెడ్డి వెంకట చినబాబు మండల టిడిపి నాయకులు అల్లు రామునాయుడు, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ, వబ్బలరెడ్డి గోవింద రుత్తల నాని,రుత్తల నందకిశోర్, తెలుగు మహిళ అధ్యక్షులు రుత్తల రమణమ్మ, తహసిల్దార్ బి.వెంకటరమణ, ఎంపీడీవో చాయి సుధా, పలువురుమండల టిడిపి నాయకులు, అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**మాకవరపాలెం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మాకవరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల మధ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులైన మండల ఇంజనీరింగ్ అధికారి కె. సోమశేఖర్ ను పాఠశాల భవిత విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పట్ల ప్రతి ఒక్కరూ ఆప్యాయత అనురాగం కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి2 మూర్తి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కరించడమే జనవాణి ముఖ్య ఉద్దేశం..

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి డిసెంబర్ 3 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గ స్థాయి నాలుగు మండలాలకు సంబంధించిన జనావాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని అర్జీదారుల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించి, అప్పటికప్పుడే అధికారులతో చర్చించి పరిష్కరించే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఏదైనా సమస్య ఉంటే వచ్చే జనవాని లోపు ఆ సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ జనవాని కార్యక్రమం ప్రధానంగా గ్రామాలలో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా వారికి ఏదైనా సమస్య ఉంటే ఈ జనవాని కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నచో ఆ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రీ ఝాన్సీ, గంధం శివ, లాలం సోమనాయుడు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు క్రీడా పరికారాలు పంపిణీ

**చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సముదాయంలో బుధవారం మండలంలో గల 14 పాఠశాలలకు క్రీడా పరికరాల పంపిణీ చేపట్టారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఐ.వి. రామిరెడ్డి, సి.ఆర్.యమ్.టి కె.వి.యమ్.నాయుడు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక, మానసిక, సామాజిక, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు చాలా ముఖ్యమని, అవి శరీరానికి వ్యాయామాన్ని అందించి కండరాలను బలోపేతం చేస్తూ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారుఅలాగే మెదడు అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు.ప్రభుత్వము క్రీడా పరికరాలను పాఠశాల స్థాయిని బట్టి పంపిణీ చేయడం జరిగింది. ఇందులో వాలీబాల్ ,క్రికెట్ కిట్ షటిల్ కిట్, క్యారం బోర్డులు,చెస్ బోర్డ్ లు,స్కిప్పింగ్ రోప్స్, జావలిన్ త్రోలు, డిస్కులు షార్ట్ పుట్లు మొదలగు క్రీడా పరికరాలను పాఠశాల అవసరాలను బట్టి వర్గీకరించి పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుమ్మాల సత్తిబాబు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు భీమరాజు, గోవింద్ భవాని పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి...

**చోడవరం,డిసెంబరు 3, ప్రభాతవార్త**



భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి అప్పలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ ఈశ్వరయ్య ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా సమితి కార్యాలయంలో బుధవారం కమ్యూనిస్టు పార్టీ కమిటీ ఎంపికలు నిర్వహించారు. జాతీయ సమితి సభ్యుడు జేవీ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు కమిటీ ఎన్నికలు నిర్వహించారు. రెడ్డిపల్లి చేస్తున్న ప్రజా పోరాటాలకు గుర్తింపుగా జిల్లా సహాయ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను నిర్వహించవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు రెడ్డిపల్లి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ తన మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం కమ్యూనిస్టు పార్టీ తరపున రాగద్వేషాలకు అతీతంగా నిర్విరామ పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ మేరకు జిల్లా సహాయ కార్యదర్శిగా ఎంపికైన రెడ్డిపల్లిని చోడవరంలో కమ్యూనిస్టు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు అభినందించారు.

## ప్రజా దర్బార్కు స్పందన.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. హోం మంత్రి అనిత నేరుగా ప్రజలు నుండివినతలు స్వీకరిస్తూ వారిని ఆప్యా యతగా పలకరించి వారు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ కుహాజరైన పాయకరావుపేట, నక్కపల్లి, యస్ రాయవరం,కోటఉరట్ల మండలాల అధికారులు సమక్షంలోనే వినతలు స్వీకరించి అధికారులతో మాట్లాడారు. పాయకరావుపేట నియో జకవర్గం నాలుగు మండలాల నుంచి ప్రజా దర్బార్కు వచ్చిన ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్య లు తెలుసుకున్న హోంమంత్రి అని తకొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.150 మంది ప్రజా దర్బార్ లో పాల్గొని గృహ నిర్మాణాలు ,రెవెన్యూ,విద్యుత్ సమస్యలతోపాటు వ్యవసాయ శాఖల నుండి ఎక్కువగా వినతలు అందాయి. ప్రతీ సమస్యకు పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మీ వెంట నేను ఉంటానని వచ్చిన బాధితులకు హామీ ఇచ్చారు. క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కు స్పందన లభించింది.

## దివ్యాంగులకు ఆటలపోటీలు

**నక్కపల్లి:నవంబరు 03 (ప్రభాతవార్త)**



నక్కపల్లి మండలంలో స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పిల్లలకై రన్నింగ్,మ్యూజికల్ చైర్,డ్రాయింగ్ వంటి పోటీలను నిర్వహించి అందరికీ ఎంఈవోలు కే.నరేష్, నాగన్నదొర చేతులమీదుగా బహుమతులనందజేశారు.దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేశారు .పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని భవిత కేంద్రంలో తమ పిల్లలకు ఉన్న సౌకర్యాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.హెచ్.ఎమ్.పి.విజయ,భవిత స్కూల్ టీచర్ అరుణ,ఫిజియో థెరపిస్ట్ అనూష పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం: మాజీ ఎమ్మెల్యే కంబాల

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను చేయాలని ప్రయత్నిస్తే వైకాపా అడ్డుకొని తీరుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు హెచ్చరించారు . వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల ప్రతులను స్థానిక పార్టీ పరిశీలకులు కంబాల జోగులకు పార్టీ కార్యాలయం వద్ద బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ఆలోచనతో వైద్య విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఆలోచన చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి పేద విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని జోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎస్ .రాయవరం మండల పరిషత్ అధ్యక్షులు మధువర్మ, సర్పంచులు తల్లా భార్గవ్, ఉపసర్పంచ్ వీసం రాజు, పార్టీ నాయకులు గొర్ల గోవిందు ఎల్లేటి సత్యనారాయణ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, ముద్ద శ్రీనివాసరావు, పిక్కి తాతీలు, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## కొప్పిశెట్టి కొండబాబు కుటుంబాన్ని పరామర్శించిన "హోం మంత్రి అనిత".!

**నక్కపల్లి/ పాయకరావుపేట ,ప్రభాతవార్త**



మాజీ జెడ్పిటిసి, టిడిపి నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు బుజ్జి కుటుంబాలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. కొండబాబు కుమార్తె సత్య మృతి చెందిన విషయం తెలుసుకున్నా హోమ్ మంత్రి అనిత మండలంలోని ఉపమాకలో ఉన్న కొండబాబు ఇంటికి వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పారు. జరిగిన పరిస్థితులు అడిగి తెలుసుకుని కొండబాబు, బుజ్జి లతోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇది ఇలా ఉండగా ఎస్. రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ ఎస్. రాయవరం మండల పార్టీ మాజీ అధ్యక్షులు దుబాసి తాతమ్మ (బాబ్జి )ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గెడ్డపాలెంలోని వారి నివాసానికి వెళ్లిన హోం మంత్రి, బాబ్జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూబాబ్జి పార్టీకి, గెడ్డపాలెం గ్రామానికి చేసిన సేవలు మరువరానివి అని కొనియాడారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పాయకరావుపేటలో టిడిపి నాయకుడు గొర్ల రాజుబాబు కుటుంబాన్ని హోం మంత్రి అనిత పరమర్శించారు. పాయకరావుపేట పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గొర్ల రాజుబాబు తల్లి గొర్ల వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందిన తెలుసుకున్న ఆమె వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాజుబాబు గారి స్వగృహానికి చేరుకున్న హోం మంత్రి, వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**గొలుగొండ డిసెంబర్ 3, ప్రభాతవార్త**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మం డల కేంద్రంలో ఉన్న ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మోడల్ ప్రైమరీ పాఠశాల వద్ద ఉన్న భవిత కేంద్రం (ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేన్ద్రం) లో ఐఈఆర్టీ సిబ్బంది మరియు మోడల్ ప్రైమరీ పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గజ్జలపు మణికుమారి, జడ్పిటిసి సుర్ల గిరిబాబు, మండల విద్యాశాఖ అధికారులు ఓ సత్యనారాయణ, కే కృష్ణ ప్రసాద్, గొలుగొండ ఎస్సై రామారావు మాట్లాడుతూ మనుషులందరూ సమానమే ప్రతి ఒక్కరిలో ఒక్కొక్క ప్రత్యేకమై నైపుణ్యం ఉంటుంది, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో వారి సామర్థ్యాలకు అనుగుణంగా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు బయటికి తీస్తే వారు ప్రపంచ మేధావులుగా ఎంతోమంది తయారయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది, హెలెన్ కెల్లర్, లూయిా బ్రెయిలీ, స్టీఫెన్ హాకింగ్, సుధా చంద్రన్, నికోల జేమ్స్ ఇలా ఎంతోమంది వారి యొక్క నైపుణ్యాల ఆధారంగానే ప్రపంచ గొప్పవారిగా కీర్తించబడ్డారని గుర్తు చేశారు, ప్రభుత్వం వారికి ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తుంది, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిక్షించిన, వారిని తక్కువచేసి చూసిన కఠినమైన చట్టాలు ఉన్నాయని ఎస్ఐ పి రామారావు అన్నారు.భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిరంతరం సంరక్షిస్తున్న అజ్మీత్,రమణి, రమణమ్మకు అతిథులు, ఉపాధ్యాయులచే గౌరవ సన్మానం చేయడం జరిగింది.జడ్పిటిసి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమానికి జోగంపేట హెచ్ఎం నాగభూషణం,కొత్త మల్లంపేట హెచ్ఎం కుమారి పాల్గొన్నారు.




# అర్‌అండ్‌బి శాఖ నిర్లక్ష్యం

**చింతూరు శబరి వంతెనకు శాపంగా.. పొంచి ఉన్న ప్రమాదం.. ఐనా స్పందించని వైనం..**

**చింతూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

చింతూరు వద్ద శబరి వంతెన పైన ప్రమాదం పొంచి ఉంది. ఐనా ఆర్‌అండ్‌బి శాఖ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. వంతెన పైన నాలుగు చోట్ల స్లాబ్ జాయింట్స్ మధ్య (ఎక్స్‌పెన్సన్ జాయింట్స్ ) పగుళ్ల ఏర్పడి ప్రమాదం పొంచి ఉంది. 1973లో శబరి నది పైన నిర్మించిన ఈ వంతెన రాష్ట్ర విభజన తరువాత నిర్లక్ష్యనికి గురవుతుంది. కనీస మరమ్మత్తులు లేవు, కనీసం బేరింగులకు గ్రీజ్ పెట్టే దిక్కు లేకుండా పోయింది. పరిమితికి మించిన బరువులతో ఒరిస్సాలోని పేట నుంచి గ్రానైట్ రాళ్ల శబరి వంతెన మీదుగా తెలంగాణకు తరలిపోతున్నాయి. వంతెన పై పగుళ్ల ఏర్పడటానికి ఈ గ్రానైట్ లారీలే ప్రధాన కారణం అయి ఉండొచ్చు. వంతెన పై నాలుగు చోట్ల ఏర్పడ్డ పగులను స్థానికులు చూడలేక ప్రమాదాలు జరుగుతాయి అన్న భయంతో రాళ్ల రాప్పలు వేసి కొన్ని పూడ్చి వేశారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్లాబుల మధ్య ఏర్పడిన పగుళ్ల ద్విచక్ర వాహన చక్రం, కారు చక్రం కూడా లోపలికి వెళ్లే స్థాయిలో ఉన్నాయిా అంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకుండా కనీసం మరమ్మత్తులు చేపట్టి, వంతెనను రక్షించడానికి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బుధవారం ఉదయం వాకింగ్‌కి వెళ్ళిన పాదచారులు వంతెన పై ఏర్పడిన పగుళ్ల వద్ద దిగి చూస్తున్న ఫోటోలను తాజాగా చూడవచ్చు. కనీసం ఈ ఫోటో లను చూసి ఐనా అధికారులకు కనువిప్పు కలగి, మరమ్మతులు చేపట్టాలని ఆశిస్తూ ప్రభాతవార్త చింతూరు నుంచి ఈ కథను.







## అత్తను చంపిన కేసులో కోడలుకి ఏడేళ్లు జైలుశిక్ష : సి.ఐ గౌరీశంకర్

**రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త**



అత్తను కర్రతో కొట్టి చంపిన కేసులో కోడలుకి 7 సం కఠిన కారాగార శిక్ష, రూ. 1000 జరిమానా ను విధిస్తూ కోర్టు తీర్పు బుధవారం ఇవ్వడం జరిగిందని రాజవొమ్మంగి సి. ఐ. గౌరీశంకర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొండపల్లి గ్రామానికి చెందిన ఈకా లక్ష్మీ (54) సం.ను పించను సొమ్ములు ఇవ్వలేదని కోడలు జ్యోతి (24)సం. కర్రతో కొట్టి చంపడం జరిగింది. ఈకేసు గత ఏడాది సెప్టెంబర్ నెల రెండో తేదీన మాతే గంగయ్య ఇచ్చిన ఫిర్యాదుపై బి. ఎన్. ఎస్ 103 (302 ఐ. పి. సి )క్రింద అప్పటి రాజవొమ్మంగి ఎస్.ఐ వెంకయ్య కేసును నమోదు చేశారు. సి. ఐ సన్యాసినాయుడు దర్యాప్తు చేయడం జరిగింది. 14 నెలలు పాటు రాజమండ్రి కోర్టులో వాదనలు జరిగాయి. డిసెంబర్ మూడో తేదీన కోడలు జ్యోతికి జైలుశిక్ష, జరిమానాను విధిస్తూ రాజమండ్రి తొమ్మిదో అదనపు జిల్లా కమ్ ఫ్యామిలీ కోర్టు మెజిస్ట్రేట్ యం. మాధురి బుధవారం తీర్పు ఇచ్చారని రాజవొమ్మంగి ప్రస్తుత సి.ఐ గౌరీశంకర్ వివరించారు. కోర్టు మోనటరింగ్ సి.ఐ ముక్తేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ జి. ఎస్. ఎస్. కె రెడ్డి సంయుక్తంగా సాక్షులు సకాలంలో కోర్టులో హాజరు పర్చి కేసు వేగవంతంగా పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుత రాజవొమ్మంగి సి.ఐ గౌరీశంకర్, ఎస్. ఐ శివకుమార్ కూడా సాక్షులను రాజమండ్రి కోర్టుకు పంపించడం జరిగింది. వీరందరినీ అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ అభినందించారు.

## అంగవైకల్య చిన్నారులకు జామల్ ఖాన్ వితరణ

**చింతూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**



ప్రపంచ వికలాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని చింతూరు భవిత సెంటర్ ను చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ బుధవారం భవిత సెంటర్‌ను సందర్శించారు. భవిత సెంటర్లో ఉన్న చిన్నారులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని రగ్గులను పంపిణీ చేశారు. వారికి భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయటంతో పాటు చిన్నారులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. వికలాంగులకు భవిత సెంటర్ నిర్వాహకులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మానసిక శారీరక వికలాంగులు పట్ల అందరూ మానవత్వంతో తగిన సహాయం చేయాలని భగవంతుడు అన్ని అవయవాలతో పరిపుష్టిగా సృష్టించిన మనుషులు వారిపట్ల దయ,కరుణ చూపించాలని తెలిపారు. అంగవైకల్యం మనుషులకు అడ్డంకి కాదని ఎంతోమంది ఈ భవిత సెంటర్ నుండి పదవ తరగతి మరియు ఉన్నత చదువులను అభ్యసించడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. వికలాంగుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ఎంతో గొప్పదని ఎంతో ఓర్పు సహనం కావాలని అంతటి అవకాశం కలగటం కూడా అదృష్టమేనని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సాల్మన్ రాజు,జానీ, ట్రస్ట్ సభ్యులు మరియు భవిత సెంటర్ నిర్వాహకులు శ్యామసుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా క్రిస్మస్ వేడుకలు..

**అనంతగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త**



అనంతగిరి మండలంలోని పినకోట పంచాయతీ చింతపాక గ్రామంలో బుధవారం పాస్టర్స్ ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం పాస్టర్ శాంతమ్మ మాట్లాడుతూ బోధతో ఏసుక్రీస్తు జనన విధానం మానవుల పాపాన్ని విమోచించడానికి ఏసుక్రీస్తు మానవ రూపంగా భూలోకంలోకి వచ్చి దేవుని సువార్త ప్రకటించారనీ. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపించిన మంచి మార్గంలో నడిచి పరిశుద్ధమైన జీవితం జీవించి మారు మనస్సు కలిగి ఉండాలని బోధనా చేశారు. ఈ క్రిస్మస్ వేడుక సందర్భంగా టిడిపి మండల కార్యదర్శి గాలి నరేంద్ర వృద్ధులకు రగ్గులు బట్టలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి పాస్టర్స్ ఫెలోసిప్ ముఖ్య అతిది శాంతమ్మ, రాణి కర్మోజీ, దావీదు, ఇమ్మనుయేలు తేదేపా నాయకులు అంటి పర్రి బుజ్జి బాబు, బిద్ద లక్ష్మణరావు నిర్మల, సుశీల,నగేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలు నేపద్యంలో వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త**



మావోయిస్టు వారోత్స వాలు నేపద్యంలో బుధవారం రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ దూసరపాము జంక్షన్ జాతీయ రహదారిపై విస్తృతంగా పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం తెలుపాల న్నారు. వాహనాదారుల వివరాలను నమోదు చేశారు. రికార్డులు లేని వారికి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు ఎస్. ఐ శివకుమార్ అవగాహన కల్పించారు. చందు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వాలీబాల్ క్రీడా మైదానంలో అరకు వ్యాలి ఐక్య క్రిస్మస్

**అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో నేడు గురువారం సాయంత్రం 5 గంటలకు క్రైస్తవ ఐక్య వైదిక, కుటుంబ సభ్యులు, విశాఖ మిరకల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో అరకు వ్యాలి ఐక్య క్రిస్మస్ ఘనంగా జరగనున్నట్లు క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి రావుపల్లి రవి, గౌరవ అధ్యక్షులు బురిడి ఆనందరావు, బాబురావు త్రినాధరావు, రూబీన్, సేమ్యో తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ మిరకల్ సెంటర్ కు చెందిన అంతర్జాతీయ ప్రసంగికులు బ్రదర్ శామ్యుల్ కర్మోజి , సిస్టర్ సుస్మిత కర్మోజి లు ప్రత్యేకంగా పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలియజేశారు. అలాగే క్రిస్మస్ సందేశాన్ని బ్రదర్ శామ్యుల్ కర్మోజి అందిస్తారని తెలిపారు. అదేవిధంగా అరకు వ్యాలి ఐక్యక క్రిస్మస్ లో ముఖ్యఅతిథిగా రెవరెండ్ డాక్టర్ వెయిన్ జోసెఫ్ పాల్గొంటారని తెలిపారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి. యం.ఈ ఓ

**రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త**



దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని రాజవొమ్మంగి యం. ఈ ఓ. కె. వి. వి సత్యనారాయణదొర అన్నారు. బుధవారం రాజవొమ్మంగి భవిత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యం. ఈ ఓ.. 2 సూరయ్యరెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను ఉపాధ్యాయులు శరత్ కుమార్, ఎస్. హరిత పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యం. ఈ ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, ఉపాధ్యాయులు శరత్ కుమార్, ఎస్. హరిత యం. ఈ ఓ కార్యాలయం సిబ్బంది ఉష, సుజాత, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంపీ గుమ్మ. తనుజారణి పుట్టినరోజు వేడుకలు

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**




అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ. తనుజారణి పుట్టినరోజు వేడుకలను ముంచంగి మండల వైయస్సార్సీపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ శ్రేణులంతా కలిసి భారీ కేకును కట్ చేసి రేణులంతా ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పాలూరు రొట్టెలను పంపిణీ చేశారు.

## పెన్షన్ సొమ్ముతో వెటర్నరీ అసిస్టెంట్ అదృశ్యంపై విచారణ

**కొయ్యూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రూ. 2 లక్షల88 వేల సామాజిక పెన్షన్ సొమ్ముతో మండలంలోని ఎం. మాకవరం గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ చైతన్య అదృశ్యమవడంపై బుధవారం ఎంపీడీవో జీడివి ప్రసాదరావు సంబంధిత పెన్షన్ దారులతో విచారణ నిర్వహించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదించ నున్నట్టు వివరించారు. పెన్షన్ సొమ్ము పంపిణీ సమయంలో సచివాలయాల సిబ్బంది ఉద్యోగ విధి ధర్మంతో పాటు, సేవా దృక్పథంతో వ్యవహరించి, పెన్షన్ దారులకు సకాలంలో సొమ్ము అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బందితో పాటు పలువురు పెన్షన్దారులు పాల్గొన్నారు.

## ప్రతీ హైస్కూల్లో 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను తప్పకుండా అమలు చేయాలి:డిఇఓ

**ముంచంగిపుట్టు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



ప్రతి హైస్కూల్‌లో వంద రోజులు యాక్షన్ ప్లాన్ ను తప్పకుండా అమలు చేయాలని అల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం ముంచంగిపుట్టు మండలంలో పర్యటించిన ఆయన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .10 తరగతి పరీక్షల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలం లోని అన్నీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కిలగడ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి హైస్కూల్లో 100 రోజులు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని, అదేవిధంగా ప్రతి స్కూల్లో తరల్, ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం ఇంప్లిమెంట్ చేయాలని, అదేవిధంగా 5 తారీఖున జరిగే మెగా పీటీఎం కు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలని,10వ తరగతి విద్యార్థులు అందరూ పాస్ అవ్వే విదంగా సత శాతం ఉత్తీర్నిత సాధించాలని అందుకు అవసరమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని,ఆదేశ్నిచారు, ఈ కార్యక్రమం లో డిప్యూటీ డీఈవో చెల్లయ్య, మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణ మూర్తి, హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు. లక్ష్మి, ప్రకాష్ రావు, భాస్కర్ రావు, రాజేశ్వరి, నారాయణాయ రావు, విశ్వనాథం, త్రినాధ్ రావు,టీచర్స్ పాల్గొన్నారు.

## మండల డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

**కొయ్యూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**



మండల డిప్యూటీ ఎంపీడీవోగా టి. శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రపాలెం గ్రామ సచివాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు నిరంతరం అందాలే తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా వారిని అప్రమత్తం చేస్తానని, అందరి సహకారంతో పంచాయతీలలో గ్రామ సచివాలయాల పరిధిలోని అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా చూడడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందేలా తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా యువతరాలి

**రంపచోడవరం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రంపచోడవరం బుధవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా యువత, గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. వాహనాలు దహనం చేసి మారుమూల గ్రామాలకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఐటీడీఏ నుండి మెయిన్ రోడ్డు మీదగా దేవి గుడి వరకు మావోయిస్టులు గిరిజన ద్రోహులని నినాదాలు చేశారు. అమాయక గిరిజనులును ఇన్ ఫార్మర్ నెపంతో చంపుతున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలు మావోయిస్టుల వల్ల అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. మావోయిస్టుల వల్ల శాంతియుత వాతావరణం లేకుండా పోతుందన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో అలజడి ఆందోళన నెలకొంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం రహదారుల నిర్మాణాలను నిలిపివేయటం మావోయిస్టులకు దినచర్యగా మారిందని యువత ఆరోపించారు. బస్సులను దహనం చేయటం వల్ల లోతట్టు గిరిజన గ్రామాలకు రవాణా సదుపాయం లేకుండా పోతుందన్నారు.

## మండల యుటిఎఫ్ నూతన కమిటీ ఎంపిక

**రాజవొమ్మంగి, డిసెంబరు 03, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి యం. ఇ. ఓ కార్యాలయం వద్ద బుధవారం యు. టి. ఎఫ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. అనంతరం నూతన మండల యు. టి. ఎఫ్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా జి. తేజోరావు. ఎన్నికల పరిశీలకులుగా మిరియాల రమేష్ బాబు సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజవొమ్మంగి మండలశాఖ అధ్యక్షులుగా గొలగాని శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కానెం శ్రీను లను సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మఠం ఉదయ గంగ మనోహర్ కుమార్ (ఉదయ్), సహధ్యక్షులుగా జంపారాంబాబు, సహధ్యక్షురాలిగా కోదూరి లోవరాజు. కోశాధికారిగా తాడి లక్ష్మినరసింహమూర్తి, మహిళా కార్యదర్శిగా లక్ష్మీప్రసన్న, ఎఫ్ డబ్ల్యూ. ఎస్. కార్యదర్శిగా బూడి శ్రీను బాబు, పత్రికా కార్యదర్శి లింగేటి కొండబాబు, కార్యదర్శులుగా చెన్నమశెట్టి చిట్టిబాబు, నీలాద్రి రాజుబాబు, సాధనపల్లి అప్పలనరసయ్య, బొంకు దొరబాబు, కుంజం నాగమణి, కోపూరి రమేష్ బాబు, పులి రామకృష్ణ, అడిట్ కమిటీ కార్యదర్శి మఠం చంద్రశేఖర్ బాబులను సభ్యులుగా అందరూ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వందమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా యువత ర్యాలీ

**రంపచోడవరం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రంపచోడవరం బుధవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా యువత, గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. వాహనాలు దహనం చేసి మారుమూల గ్రామాలకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఐటీడీఏ నుండి మెయిన్ రోడ్డు మీదగా దేవి గుడి వరకు మావోయిస్టులు గిరిజన ద్రోహులని నినాదాలు చేశారు. అమాయక గిరిజనులును ఇన్ ఫార్మర్ నెపంతో చంపుతున్నారని తెలిపారు. గిరిజన గ్రామాలు మావోయిస్టుల వల్ల అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. మావోయిస్టుల వల్ల శాంతియుత వాతావరణం లేకుండా పోతుందన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో అలజడి ఆందోళన నెలకొంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటం రహదారుల నిర్మాణాలను నిలిపివేయటం మావోయిస్టులకు దినచర్యగా మారిందని యువత ఆరోపించారు. బస్సులను దహనం చేయటం వల్ల లోతట్టు గిరిజన గ్రామాలకు రవాణా సదుపాయం లేకుండా పోతుందన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను నియమించాలని పిఒకు వినతి

**వి.ఆర్.పురం,డిసెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన వడ్డిగూడెం తోపాటుగా, శ్రీరామగిరి, కుందులూరు, ములకనపల్లి గ్రామ అంచాయితీలకు గాను, రెగ్యులర్ కార్యదర్శులను నియమించాలని, చింతూరు ఐటిడిఎ పిఒ శుభం.నాక్వాల్ ను వి.ఆర్.పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా.నరేష్ కోరారు. ఈ మేరకు నరేష్ బుధవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో పిఒ ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం నరేష్ ప్రభాతవార్త తో మాట్లాడారు. సంభందిత గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శులు లేకపోవటంతో, ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సమస్యను నేరుగా పిఒ దృష్టికి తీసుకొని వెళ్ళటంతో, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు.

## తహసీల్దార్ కార్యాలయానికి జెకెసిటీ ఇన్వెర్టర్ బ్యాటరి వితరణ

**చింతూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**




చింతూరు తహసీల్దార్ కార్యాలయానికి జెకె సిటీ చైర్మన్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం రూ.40 వేల విలువైన ఇన్వర్టర్ బ్యాటరీ ను తాసిల్దార్ కు అందజేశారు. కార్యాలయంలో వివిధ పనులపై వస్తున్న ప్రజలకు విద్యుత్ ఆటంకం లేకుండా త్వరితగతిన ప్రజలకు సేవలు అందించేందుకు గాను ఇన్వర్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యుత్ అంతరాయంతో ఆలస్యం అవుతున్న పనులు సత్వరం జరిగేలా తోడ్పాటు ఉంటుందని జమాల్ అన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి అడిగిన వెంటనే ఇన్వర్టర్ సదుపాయాన్ని కలగజేసినందుకు తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్, అర్ ఐ విగ్నేష్, వి. అర్. ఓ రామచంద్రం సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర,సాల్మన్ రాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ వినియోగంపై అవగాహన ర్యాలీ

**అరకులోయ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



అరకులోయ మండల కేంద్రంలో బుధవారం సోలార్ రూఫ్ టాప్ వినియోగం పై విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డి ఈ ఈ శ్రీనివాసరావు నేతృత్వం, ఏ ఈ పి ముఖేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన ర్యాలీలో విద్యుత్ శాఖ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సోలార్ విద్యుత్ ను వాడుదాం, కరెంట్ బిల్లును, ఇందనాన్ని ఆదా చేద్దాం సోలార్ విద్యుత్తు ను వినియోగిద్దాం, కాలుష్యాన్ని తగ్గిద్దామంటూ నినదించారు. ఈ సందర్భంగా డి ఈ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు సామర్థంపై అవగాహన కల్పించి, సోలార్ కిలో వాట్స్ పై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, లభించే లాభాల గురించి వివరించారు. ఈ ర్యాలీలో ఎస్ ఎల్ ఐ ఆనంద్, ఎల్ ఐ లు లక్ష్మయ్య, రమణ, ఎల్ ఏం లు దాసు, బుద్ధు,సత్యనారాయణ, సిబ్బంది నిరంజన్, అశోక్, మంగరాజు, అనిల్, సోమరాజు, చిన్నారావు, సన్నిబాబు, రాము, దుర్యోధన, రాము తదితరులు పాల్గొన్నారు

## మీకోసం వర్క్ షాప్ కార్యక్రమం..

**ముంచంగిపుట్టు డిసెంబర్ 3, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయతీలో బుధవారం రైతన్న ! మీకోసం వర్క్ షాప్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ పాల్గొని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలని రైతు ను రాజు చేయాలని,కూటమి ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పంచ సూత్రాలు, 5 విధానాలతో కార్యాచరణ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ,సేంద్రియ వ్యవసాయం విస్తరించేలా ముందుకు వెళ్లాలని, 90 శాతం సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం రాయితీస్తుందని సబ్సిడీపై మేలైన విత్తనాలు అందిస్తుందని, ఎం ఎస్ పి, ఎం ఐ ఎస్ ద్వారా రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని, డిమాండ్ అధరిటి పంటలు రైతువేసి రైతులు అత్యధికంగా లాభాలు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పిస్తాం: సర్పంచ్ బొజ్జయ్య

**రంపచోడవరం డిసెంబర్ 3. ప్రభాతవార్త**



రంపచోడవరంలో భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య మాట్లాడుతూ దివ్యాంగులు అందరూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. విద్యార్థులకు కావలసిన నిత్య అవసరాలు ఏమైనా అవసరమైతే తెలియజేసిన తక్షణమే అందజేసింది అందజేస్తారని అన్నారు. విద్యార్థులకు స్లైడ్స్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దూడ స్మిత్ పాల్గొని విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. రంపచోడవరం స్థానికులైన సాయి పిల్లలకు భోజన సదుపాయం కల్పించారు.

## జీసీసీ పెట్రోల్ బంక్ పనులు పరిశీలించిన చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,డిసెంబర్3, ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలం పరిధిలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) నిర్మిస్తున్న కొత్త పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరిశీలించారు. ప్రాంత గిరిజనులకు మరింత సులభతరంగా, నేరుగా ఇంధన సౌకర్యం అందించేందుకు జీసీసీ చేపట్టిన ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సర్వీస్ లైన్‌లు, రోడ్డు యాక్సెస్ వంటి అంశాలను శ్రావణ్ కుమార్ సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ అధికారులు డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి, సీతంపేట మేనేజర్ కృష్ణ, పాతపట్నం మేనేజర్ నరసింహులు, పాలకొండ ఇంచార్జ్ భూదేవి పాల్గొన్నారు.

## నిలుపుదల చేసిన వాహనాలకు జరిమానాలు.. ఎస్. ఐ చినబాబు

**రాజవొమ్మంగి, డిసెంబరు 3, ప్రభాతవార్త**

బుధవారం జడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారిపై నిలిపిన రెండు లారీలకు రూ. 3,000 జరిమానాలను విధించడం జరిగిందని జడ్డంగి ఎస్. ఐ చినబాబు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ఈ చర్యలు చేపట్టామని ఎస్. ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మెరకముడిదాం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యంగా వేడుకలు

మెరకముడిదాం, డిసెంబర్ 3,ప్రభాతవార్త



మండలంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ స్కూల్ మెరకముడిదాం రెగ్యులర్ (భవిత కేంద్రం) నందు అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్, టీ ధర్మశ్రీ మాట్లాడుతూ మేనరిక వివాహాలు విడనాడితే అంగవైకల్యానికి గురికాకుండా ఉండొచ్చు అని అన్నారు. దివ్యాంగులను హేళన చేయకుండా వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని అన్నారు. మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.తిరుపతిరావు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతేటి రామకృష్ణ, పిటి ఐఎన్ నవీన్ కుమార్, సహితవిద్య ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, పి.రవికుమార్,దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం :ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, డిసెంబర్3, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రైతులకు అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుంటుందని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. నియోజకవర్గంలోని సీతానగరం మండలం పణుకుపేట గ్రామంలో రైతన్న-మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పంట పొలాల్లో డ్రోన్ సాయంతో క్రిమిసంహారిక మందులు జల్లే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నదుల అనుసంధానం, ఎత్తిపోతల పథకాలు ద్వారా సాగునీటి సరఫరా చేసే అంశాలను మొట్టమొదట చంద్రబాబు నాయుడే రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయ అధికారులు అవినాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సొంత ఖర్చుతో బాలికల హస్టల్లో సీసీ టీవీలు ఏర్పాటు..

శృంగవరపుకోట,డిసెంబర్3, ప్రభాతవార్త



ఎస్.కోటలోని గిరిజన బాలికల సంక్షేమ కళాశాల వసతి గృహంలో విద్యార్థినుల భద్రత కోసం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తీసుకున్న నిర్ణయం అందరి ప్రశంసలు అందు కుంటోంది. హాస్టల్ ప్రాంగణంలో బాలికల రక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ తన సొంత నిధులతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈమధ్యకాలంలో వసతి గృహాల ప్రాంగణం పరిధిలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనల నేపథ్యంలో విద్యార్థినుల భద్రత పర్యవేక్షణ ఎంత అవసరమో రఘురాజు గుర్తించారు. ఎమ్మెల్సీ చేసిన మంచి పనికి విద్యార్థినుల తల్లిదండ్రులు,గిరిజన సంక్షేమ వర్గాలు, ప్రజలు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు,ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి,స్టోన్ క్రషర్ అధినేత వెంకటరావు,ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ డాక్టర్ శివమణికి ఘంటసాల పురస్కారం

విజయనగరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి



ప్రపంచ ప్రసిద్ధ పెర్కసన్ మాస్ట్రో పద్మశ్రీ డా.శివమణికి ఘంటసాల పురస్కారం అందజేయనున్నట్లు ఘంటసాల స్మారక కళా పీఠం వ్యవస్థాపకుడు ఎం. భీష్మారావు తెలిపారు. ఈనెల 4,5 తేదీల్లో రెండు రోజులపాటు జయంతి ఉత్సవాల నిర్వహిస్తామని చెప్పారు. 4వ తేదీన గుమ్చిజంక్షన్ వద్ద ఉన్న ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం, పుష్పార్చన, అనంతరం సంగీత కళాశాలలో ఉన్న ఘంటసాల విగ్రహానికి పూలమాలంకరణ ఉంటుందన్నారు. 5వ తేదీ శుక్రవారం ఆనంద గజపతి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఘంటసాల నిర్విరామ సినీ సంగీత స్వరార్చన ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించే కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత పెర్షన్ మాస్ట్రో పద్మశ్రీ డాక్టర్ శివమణికి ఘంటసాల పురస్కారాన్ని ప్రధానం చేస్తామని తెలిపారు. తొలిసారిగా అడుగుపెడుతున్న శివమణికి పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన సుమారు గంట సమయం సంగీతంతో విజయనగర వాసులను అలరిస్తారని అన్నారు. కళాపీఠం అధ్యక్షుడు డి.రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సూర్యనారాయణ, కోశాధికారి వైవివి సత్యనారాయణ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎస్, వి. ఎం. ఎన్ గుప్తా,సిహెచ్ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లీ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో ఎక్స్ డిసీఎం రాజన్నదొర

సాలూరు డిశంబర్ 3 ప్రభాతవార్త



సాలూరు మండలం కురుకూటిలో బుధవారం ట్రైబల్ రెన్యువల్ పాస్టర్స్ ఫెలోషిప్ నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం రాష్ట్ర వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు పీడిక.రాజన్నదొర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అక్కడ చిన్నారులు ఆటపాటలతో డాన్సులు వేసి అలరించారు. అనంతరం ట్రైబల్ రెన్యువల్ పాస్టర్స్ రాజన్నదొరకు దీవెనలు అందజేస్తూ ఘనంగా సత్కరించారు.క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకకు ఆహ్వానించినందుకు ఎంతో ఆనం దంగా ఉందని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర కృతజ్ఞతలు తెలియజేసారు. వైసీపీ రూరల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

కురుపాం, డిసెంబర్3ప్రభాతవార్త



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కురుపాంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు టీ.శంకరరావు ఆధ్వర్యంలో ఈ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం నిర్వ హించారు. జడ్పీ ఎహెచ్ ప్రధానోపాధ్య యులు టి.శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి సందేశాత్మక కార్యక్రమాలు వలన అంగవైకల్యం కలిగి ఉన్న పిల్లల ఎదుగుదలకు, మానసికఉత్తేజాన్ని ఇస్తాయని, మనోధైర్యాన్ని పెంపొందించవచ్చని అన్నారు. సదరన్ సర్టిఫికెట్స్ ఈ దివ్యాంగుల పిల్లలకి తల్లిదండ్రులు చేయించడం వలన ప్రభుత్వం పెన్షనటువంటి పథకాలకు అర్హులవుతారన్నారు. ప్రాథమిక పాఠశాల కురుపాం1, మంతినవలస ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్స్ ఎం.గౌరిశ్వర, ఎన్.శ్రీదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎర్త్ సమ్మిట్ గ్రామీణాభివృద్ధికి ఉపయోగపడుతుంది: డిసిసిబి చైర్మన్ నాగార్జున

చీపురుపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



గ్రామాలను అభివృద్ధి చేయటానికి ఎర్త్ సమ్మిట్ దోహదపడుతుందని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సాంకేతికత, ఆర్థిక నూతన పరిష్కారాలపై దృష్టి సారిస్తూ, నాబార్డ్ ఐఎస్ఎంఈతో కలిసి డిసెంబర్ 5, 6 తేదీల్లో గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న 'ఎర్త్ సమ్మిట్ 2025 జరుగుతుందని అన్నారు. ఎంపవరింగ్ అగ్రికల్చర్, రూరల్ టెక్ అండ్ హ్యుమానిటీలో పాల్గొనడానికి అన్ని స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుల, జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుల ఎంపికైన అధ్యక్షులను ఆహ్వానించారన్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా తాను హాజరుకానున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. తమ బ్యాంక్ రైతులకు, మహిళా సంఘాలకు, గ్రామీణ రంగ అభివృద్ధికి మరింత సేవ చేయడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగకరం అవుతుంది అని ఆయన తెలియజేశారు.

## మహిళా సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: ఎంపీడీవో ఐ.సురేష్

చీపురుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త



మహిళా సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎలా ఉన్న జరిగేలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ కోరారు. చీపురుపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు చిన్న సామర్ధ్యాలు తేడా లేకుండా గ్రామాల వారీగా రానున్న ఐదు సంవత్సరాలలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వారి కలలను సాకారం చేసుకోవాలన్నారు. ప్రత్యేకించి విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, వ్యవసాయం, సుస్థిర జీవనోపాధులు, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పులు, సామాజిక భద్రత, సామర్థ్యం పెంపు తదితర అంశాల పట్ల మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. స్పెషల్ ఆఫీసర్ డి పి ఎం జి సీతారామయ్య, ఏపిఎం ఎస్. అప్పలనాయుడు, డి జి ఎం దుర్గాప్రసాద్, సీసీలు వివోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డాక్టర్లుగా చదివే అవకాశం కల్పించాలి.. కోటి సంతకాలతో వైసిపి కోరిక..

చీపురుపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం వలన పేద విద్యార్థులు డాక్టర్లుగా చదివే అవకాశాన్ని కోల్పోతున్నారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పట్టణంలోని మాజీ జొన్న సత్యనారాయణ కుమారై మజ్జి బొత్స అనూష, వైసిపి ఎస్వీ మజ్జి అనంత, వరిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ ఎ సారధ్యంలో చీపురుపల్లి పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కాలేజ్, యస్. వి. ఆర్. డిగ్రీ కాలేజ్ గాయత్రి జూనియర్ కళాశాల, సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టూడెంట్స్ అధ్యాపక బృందం నుంచి విశేష స్పందన లభించింది. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం చీపురుపల్లి మండలంలో పెద్దఎత్తున కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి దన్నాన జనార్దన్, నియోజకవర్గం వాలంటీర్ విభాగ అధ్యక్షులు బెల్లాన త్రినాధరావు, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు బమ్మిడి కార్తీక్, వైస్సార్సీపీ నాయకులు పతివాడ రాజారావు, నియోజకవర్గం మేధావుల వర్గం అధ్యక్షులు యమ్ ఎస్ ఎన్ రాజు మాస్టర్, ఎంపీటీసీ లు, గెరిడి రాముదాసు, కోసిరెడ్డి రమణ, ముక్కు పైడిరాజు, నియోజకవర్గం వైస్సార్సీపీ డిజిటల్ మేనేజర్ కర్రోతు ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, కర్రోతు రమణ, వార్డు మెంబర్స్ సూరు దుర్గారావు, తమ్మిన శేఖర్ పాత్రుడు, మీసాల పోలీస్, కర్లపు ఆది, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్, ఇప్పిలి తిరుపతి, మీసాల సీతారాం, దబ్బాడ ఆనంద్, అఖిల్, వెంకీ, దన్నాన సత్యం, రాంకీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రేమతో సాకాలి : ఎంపీడీవో రామకృష్ణరాజు

నెల్లిమర్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



దివ్యాంగులపై ఎలాంటి వివక్ష చూపకుండా ప్రేమగా ఆదరించాలని ఎంపీడీవో కే.రామకృష్ణరాజు అన్నారు. స్థానిక ఎంఆర్సి భవనంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో రామ కృష్ణరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. దివ్యాంగులకు నిర్వహించిన పోటీల విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తాసిల్దార్ కే. శ్రీకాంత్, ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, జ్ఞాన శంకర్, ఐఈఆర్టిలు బెల్లాన అప్పలనాయుడు, ఆబోతుల పురుషోత్తంనాయుడు, ఉపాధ్యాయుడు రాకేష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ధ్యానం ద్వారా మనసు శుద్ధి పరుచుకోవాలి..

గరివిడి డిసెంబర్, 3 ప్రభాత వార్త



ప్రతీ ఒక్కరూ ధ్యానం ద్వారా మనసు శుద్ధి పరచు కోవాలని విజయ నగరం బ్రహ్మకుమారీస్ సంస్థ రాజయోగి బికె సుబ్బారెడ్డి అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవ మాసోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో శాంతి, సంతోషం, సమతుల్య తలను పొందేందుకు ధ్యానం అనివార్యమన్నారు. ధ్యానం వలన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం గా పేర్కొన్న నేపథ్యంలో ఈ నెల 21 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవంతీస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాల భాస్కరరావు, గరివిడి ఓం శాంతి ఇంచార్జి, బ్రహ్మ కుమారి బి.వి.హేమలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనా ధికారి గరికిపాటి అనీల్ కుమార్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. అలసిన మనసుకి ధ్యానం అవసరమని వక్తలన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి : అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకల్లో వక్తలు

గరివిడి డిసెంబర్,3 ప్రభాతవార్త

దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలని వక్తలన్నారు. కొండపాలెంలో గల భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా సమగ్ర శిక్షా అధికారులు ఆదేశాలు మేరకు గరివిడి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, అప్పన్న,కొండపాలెం ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ఎం.ఏవిఏఎస్ ఎన్ శర్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ గౌరి, సహిత విద్యా ఉపాధ్యాయులు ఎస్.ఈశ్వర రావు, పి.సుమలతలు మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అలవెన్సులు, ఇతర పథకాలు సద్వినియోగం ద్వారా ఉన్నత చదువులు చదవాలన్నారు. భవిత కేంద్ర ఇంచార్జి సిరియాల ఈశ్వరరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బహుమతులు విద్యార్థులకు అందించి వారిలో ఆనందాన్ని నింపారు.

## ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే


పార్వతీపురం, డిసెంబర్3, ప్రభాతవార్త:



ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక గాయత్రి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ 5వ ఉద్యోగ మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ప్రతినిధులు గాయత్రి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా హనుమాన్ వ్రత పూజలు

నెల్లిమర్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో హనుమద్ వ్రతం సందర్భముగా ఆంజనేయ స్వామికి బుధవారం విశేష అర్చన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామస్వామి వారి దేవాలయంలో ప్రాత:కాలార్చన బాల భోగం. అయిన తర్వాత యాగశాలలో సుందరకాండ హవనము నిర్వహించి. ఉత్సవమూర్తులకు నిత్య కళ్యాణం జరిగిన తర్వాత ప్రతి సంవత్సరము మార్గశిర మాస శుద్ధ త్రయోదశి భరణి నక్షత్రం నాడు వచ్చే హనుమాన్ వ్రతము పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి పంచామృతంలో అభిషేకము, తమలపాకులు, సింధూరంతో సహస్ర నామార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగపల్లి ప్రసాద్, పవన్ కుమార్, రాంగోపాల్ నిర్వహించారు.

## మా ఊరికి మలేరియా వచ్చింది ..

కొమరాడ, డిసెంబర్ 3,ప్రభాతవార్త




కొమరాడ మండలం మసిమండ గ్రామపంచాయతీ జాకూరు గ్రామంలో మహర్షి(7) మలేరియా సోకడంతో..మా ఊరికి మలేరియా వచ్చిందనే కార్యక్రమాన్ని కొమరాడ ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఇంటిలో కూడా డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన నాడే దోమలను లార్వా దశలోనే పూర్తిగా నిర్మూలించడం జరుగుతుం దన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి దోమల నిర్మూలనకు చేయి చేయి కలపాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ,గ్రామ పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, కెఆర్‌బి పురం పీహెచ్సీ వైద్య సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన పీడీ శారదాదేవి

నెల్లిమర్ల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లా పి.డి శారద దేవి బుధవారం నెల్లిమర్ల మండలంలో పర్యటించారు. మండలంలోని కుదిపి గ్రామంలో స్టేగడ్ ట్రెంచ్ పనులను పరిశీలించారు. పనుల త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, వేతనదారులకు గిట్టుబాటు కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.రామకృష్ణ రాజు ఏపీఓ రామారావు, ఈసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకల్యం వైఫల్యం కాదు..కోర్టు న్యాయమూర్తి బి.కనకలక్ష్మి..

శృంగవరపుకోట,డిసెంబర్3,ప్రభాతవార్త..



వైకల్యం అనేది వైఫల్యం కాదని ఎస్.కోట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.కనకలక్ష్మీ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎస్.కోటలోని భవిత సెంటర్‌లో మండల న్యాయ సేవా కమిటీ, సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా న్యాయ సేవా కమిటీ చైర్మన్ బి.కనకలక్ష్మి అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ నేడు సమాజంలో విభిన్న ప్రతిభావంతులకు కూడా భారత రాజ్యాంగం ప్రకారం సమాన అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.మండల విద్యాశాఖాధికారి పి.గణపతి లక్ష్మి,న్యాయవాదులు జి.ప్రకాశరావు,వారాధి ఈశ్వరరావు,బొబ్బిలి రామకృష్ణ రావాడ సత్యన్నారాయణ, బి.సత్యన్నారాయణ, డబ్ల్యూ.యన్.శర్మ,,తల్లి దండ్రులు పాల్గొన్నారు.జిల్లా స్థాయి పోటీల్లో గెలిచిన విజేతలకు న్యాయమూర్తి చేతులమీదుగా పతకాలు,ధృవ పత్రాలు, బహుమతులను అందజేసారు.

## రైతు సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ లక్ష్యం ..ప్రభుత్వ విప్ తోయక


కురుపాం, డిసెంబర్3ప్రభాతవార్త.



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వము లక్ష్యమని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం మండలం నీలకంఠాపురం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం స్థాయి వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ 'రైతన్న సేవలో మీ కోసం' కార్యక్రమం నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, రైతులకు ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న సేవలు, సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, మండల కన్వీనర్ కె.వి కొండయ్య, స్థానిక సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ధ్రువ, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సంధ్య, మండల పశు వైద్యాధికారి శైలజ, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ,కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట డిసెంబర్3,ప్రభాతవార్త



విజయవాడలో గొల్లపూడి బీసీ భవన్‌లో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమం అభివృద్ధి బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.డైరెక్టర్లందరికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కోళ్లకు డైరెక్టర్లు సాలువాతో ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు,చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ డైరెక్టర్లు నానిగిరి రామనాజీ, గనివాడ బంగారు నాయుడు,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్,నియోజవర్గ ఐటీడీపీ అనకాపల్లి చెల్లయ్య, రాజేంద్ర,బత్తుల సన్యాసిరావు, రవి,సురేష్,కూటమి పార్టీల నాయకులు,పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ఆర్థిక సుస్థిరత సాధించాలి

గరివిడి డిసెంబర్,3 ప్రభాత వార్త



మహిళా సంఘాలు ఆర్థిక సుస్థిరత సాధించాలని గరివిడి మండల వెలుగు ఏ పి ఎం ధనలక్ష్మి కోరారు. గరివిడి మండల వెలుగు సమైఖ్య పరిధిలో గల 36 సంఘాలు ప్రతినిధులు ఇతర సంఘాలకు ఆర్థిక సుస్థిరతపై చైతన్య పరచాలని ఆమె సూచించారు. గ్రామ సంఘాలు అధ్యక్షులు,ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు అంశాలపై సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో దుర్గాప్రసాద్, వెలుగు సీసీ లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు విస్తృత అవగాహన

### పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులు అందించాలి

మక్కువ డిసెంబర్ 3 ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించి, నిలువరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో "అభ్యుదయం సైకిలు యాత్ర" పేరుతో సుమారు 1000 కిలోమీటర్ల దూరాన్ని పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు నిర్వహించేందుకు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాధ్ జట్టీ ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ పర్యవేక్షణలో నిర్వహించారు. మక్కువ గ్రామం నుండి విశేష స్పందనతో నాల్గవ రోజు ప్రారంభమై పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, యువత, విద్యార్ధులు "అభ్యుదయం సైకిల్ యాత్ర" బృందంజన సందోహంతో కలిసి మార్గ మధ్యలో ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్‌పై నినాదాలు చేస్తూ ఏ వెంకంపేట, కన్నంపేట గ్రామాలలో విద్యార్దులకి మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ ముందుకు సాగుతూ, విజయనగరం, బిబ్బిలి మండలం నారసపింహాని గ్రామం చేరుకున్నారు. అనుమానాస్పదమైన వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే తక్షణమే డయల్ 112, 100, 1972 (టోల్ ఫ్రీ) లేదా స్థానిక పోలీసులు సంప్రదించాలని కోరారు.

## ఆలయ అన్నప్రసాదానికి ఎస్ ఎం ఎస్ యాజమాన్యం 30 వేలు విరాళం

గరివిడి డిసెంబర్,3 ప్రభాత వార్త



గరివిడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 7 న నిర్వహించనున్న అన్న ప్రసాద కార్యక్రమానికి గర్భాము శ్రీ మహాలక్ష్మీ స్మెల్టర్స్ అల్లాయిస్ పరిశ్రమ యాజమాన్యం 30 వేలు రూపాయలు విరాళాన్ని ప్రకటించింది.విరాళ పైకం మొత్తాన్ని ఎస్ఎంఎస్ యూనిట్ హెడ్ వాకాడ గోపి ఆలయ ధర్మకర్త ఈ.గున్నేశ్వరరావుకి అందించారు. కాగా కార్తీక మాసం అనంతరం అన్న ప్రసాదాన్ని ఆలయంలో ప్రతీ ఏటా భక్తులకు అందిస్తుంటారు. విరాళం అందించే కార్యక్రమంలో కర్మాగార యాజమాన్య ప్రతినిధులు శివ కుమార్, ఉప్పు శ్రీను,పక్కి శ్రీను,సరిది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కోట్లతో రక్షిత మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపం

కురుపాం, డిసెంబర్3ప్రభాతవార్త



ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే లక్ష్యంతో సుమారు రెండు కోట్ల రూపాయలతో రక్షత మంచి నీటి ట్యాంకులు ప్రభుత్వ ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. బుధవారం కురుపాం మండలం నీలకంఠాపురంలో కోటి 14 లక్షలతో, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో 70 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంచేశారు. ట్యాంకులు వలన ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, నీటి సమస్యలను నివారించేం దుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో తాగునీటి సదుపాయం బలోపేతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట బ్రాహ్మణ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, స్థానిక సర్పంచ్ ఎ మన్మధరావు, మాజీ ఎంపీపీ నీలకంఠేశ్వరరావు నాయకులు ఆరిక విప్లవ కుమార్, రమణమూర్తి,సుకేష్ చంద్ర పండా, మంజువాణి, దుర్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,పాల్గొన్నారు.

## రైతులు డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలి : ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ డిశంబర్ 03, ప్రభాతవార



రైతులు డిమాండ్ ఉన్న వ్యవసాయ పంటలను సాగు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం మండలంలోని దబ్బిరాజుపేట రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగులో కొత్త మార్పులు తేవాలని, పంట మార్పిడి చేయాలని కోరారు .అలాగే నీరు వృధా చేయకుండా డ్రిప్ స్ప్రింక్లర్లు ద్వారా నీరు మొక్కలకు అందించటం వలన భవిష్యత్తు లో నీటి సమస్య రాదని తెలియచేసారు. డ్రోన్ ద్వారా పురుగుమందులు పిచికారీ చేయటం, ఫుడ్ ప్రాసెసింగ్ చేయటం ద్వారా మనం పండించే పంటకు విలువ అనేది పెరిగి రైతులు కీ గిట్టుబాటు ధర వస్తుందని సూచించారు. రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని వీటితో పాటు రైతులు పండించే వరి పంటకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి లైవ్ స్ట్రీమింగ్ రైతు సేవ కేంద్రాల్లో వేసి రైతులకు అవగాహన కల్పించారు.ఏవో స్వాతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## సంస్థల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : ఏపీడి కె.సావిత్రి

గజపతినగరం, డిసెంబర్ 3 (ప్రభాతవార్త)



సంస్థల బలోపేతమే లక్ష్యంగా సంఘాలు పని చేయాలని వెలుగు ,డిఆర్డిఏ అదనపు పథక సంచాలకులు (ఏపీడి) కే.సావిత్రి అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో "విజన్ బిల్డింగ్ " పై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, రాబోయే 5 సంవత్సరాలలో సంస్థలను బలోపేతం చేయాడానికి, అనుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి చేయాల్సిన కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. సంఘాల్లో నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా నాయకులు తమ సామర్థ్యాలను మరింత పెంచుకోవాలన్నారు.సంస్థాగత నిర్మాణం డిపిఎం ఏ. చిరంజీవి, బ్యాంక్ లింకేజి డిపిఎం జె. లక్ష్మునాయుడు, నారాయణ, విశ్వేశ్వరరావు, పద్మ, శేషగిరిరావు, మోడల్ మండల సమాఖ్యల సిబ్బంది, గజపతినగరం మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.కోట మండలంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ


లక్కవరపు కోట డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండలం లోని పలు గ్రామాలలో బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రవేటికరణకి వ్యతిరేకం గా కోటి సంతకాల సేకరణ లో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సంత పేట రంగ రాయపురం గ్రామాలలో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా వున్నప్పుడు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. అని అందుకే మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఈ సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది అని ఎంపీపీ తెలిపారు వనియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుల యడ్ల కిషోర్ కుమార్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు దేగల సాయి లక్ష్మి , నియోజకవర్గ వర్తక సంగం అధ్యక్షులు కొట్యాడ శ్రీనివాసరావు, జామి అప్పలరాజు, సంతపేట అప్పారావు ,ముమ్మన గురునాథ్, సత్తిబాబు మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి : సి.ఐ. జిఏవి రమణ

గజపతినగరం, డిసెంబర్ 3 (ప్రభాతవార్త)



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ అన్నారు. మండలంలోని ధావాలిపేట, బూడిపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాల జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలపై అవగాహన కోసం తమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో "అభ్యుదయం సైకిల్ యాత్ర" చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సైకే. కిరణ్ కుమార్ నాయుడు, వరద తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిటి ఎంపీపీఎస్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కవిటి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల ప్రాథమిక పాఠశాల, కవిటి నందుగల భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవిటి మండల అభివృద్ధి అధికారి ఎల్.త్రినాథరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధారణ పిల్లలతో పాటుగా విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి మాట్లాడుతూ పాఠశాలలోనే కాకుండా సమాజంలో కూడా దివ్యాంగులను తక్కువ చేసి మాట్లాడడం వారి హక్కులకు భంగం కలిగించడం వంటివి చేయకూడదని హితవు పలికారు. డిసెంబరు 2వ తేదీన శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన పుష్య వరుణ్ మరియు బినాయకో బెహరా అనే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను ఎం.డి.ఓ మరియు ఎం.ఈ.వో. అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వరలక్ష్మి, పాఠశాల సిబ్బంది మరియు ఐ.ఈ.ఆర్.పి పాల్గొన్నారు.

## సురక్ష ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ సమస్యలకు సేవలు : డాక్టర్ మంచు చైతన్య



రాజాం, డిసెంబర్ 3 ప్రభాతవార్త
రాజాం పట్టణంలోని పాలకొండ రోడ్‌లో ఉన్న సురక్ష ఆస్పత్రిలో గ్యాస్ సంబంధిత వ్యాధులు సమస్యల కొరకు ప్రతి బుధవారం ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ మెడికవర్ ఆసుపత్రిలో ప్రస్తుతం సేవలందిస్తున్న ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మంచు చైతన్య అందుబాటులో ఉంటారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దీర్ఘకాలిక గ్యాస్ సంబంధిత వ్యాధుల సమస్యలకు పరిష్కారం దిశగా అత్యున్నత సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి వ్యాధిగ్రస్తులకు ఎటువంటి ఉదర సంబంధిత వ్యాధులు కలిగి ఉంటే ఆధునిక పరికరాలు ద్వారా పరీక్ష జరిపి చికిత్సలు చేస్తామని తెలిపారు. గతంలో చాలామందికి గ్యాస్ సమస్యలు ఉంటే ఎటువంటి శస్త్ర చికిత్స లేకుండా మెడిసిన్‌తోనే నయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంలో ఉన్న ప్రజలు అలాగే ఇతర ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సురక్ష హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త
శ్రీకాకుళం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం నాలుగు యూనిట్లు అనగా కలెక్టరేట్ యూనిట్, శ్రీకాకుళం డివిజన్ యూనిట్, టెక్కలి డివిజన్ యూనిట్, పలాస డివిజన్ యూనిట్ల గాను 3 సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున 2025-2028 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ఎన్నిక జరుపుకోవడానికి గాను ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడుదల చేసినట్లు ఏపీఆర్ఎస్ఎ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## ఘనంగా 'కొల్లి' జన్మదిన వేడుకలు



కంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
స్థానిక రాధాకృష్ణ మందిరంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లి ఈశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం రాధాకృష్ణ మందిరంలో కొల్లి ఈశ్వరరావు చే కొత్తకోట చంద్రశేఖరం, గుమ్మడి రామదాసులు పూలమాలలు వేసి దుశ్శాలువ కప్పి కేక్ కట్ చేయించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కొల్లి గతంలో వైఎస్ఆర్ పార్టీ గెలుపునకు ఎంతో కృషి చేశారని చెప్పారు. పంచాయతీ సర్పంచ్‌గా మాజీ ఎంపీ చైర్మన్‌గా ప్రజలకు ఎంతో సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లండ కిష్ణ మాదిగతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనను విజయవంతం చేయండి : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, డిసెంబర్ 3 ప్రభాతవార్త
రణస్థలంలో ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆవరణలో శనివారం సాయంత్రం 4 గంటలకు స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజ ఆధ్వర్యంలో జరుగనున్న హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. బుధవారం ఆయన హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం హిందూ సమ్మేళన ఆహ్వాన కమిటీ అధ్యక్షులు నడుకుదిటి తేజ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి శ్రీనివాసానంద సరస్వతి, ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ ప్రధాన వక్తలుగా విచ్చేసి వారి అనుగ్రహ వచనాలను అందజేస్తారని తెలిపారు. ఈ మహా కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందువులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పిషిని జగన్నాథం నాయుడు, వెలిచేటి సురేష్, రౌతు శ్రీనివాసరావు, జి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



జలుమూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా బుధవారం జరిపారు. జెడ్పిటిసి మెండ విజయశాంతి, స్థానిక ఎమ్మార్వో జే.రామారావు, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ వికలాంగులకు ఉన్న చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి మాధవరావు వ్యవహరించారు. అనంతరం దివ్యాంగులు విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ భవిత కేంద్రంలో సుమారు 25 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ఉపాధ్యాయులు (ఐఈఆర్టి) రమేష్, కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఎం.వి.ఆర్ యస్.ప్రసాదరావు, ఉపాధ్యాయులు మండ రామారావు, సిఆర్పిలు వైకుంఠరావు, డిల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బూర్జలో భారీ చోరీ

**బోరున విలపిస్తున్న బాధితులు... ఆరా తీస్తున్న పోలీసులు**



బూర్జ, డిసెంబర్ 3 ప్రభాతవార్త
మండల కేంద్రమైన బూర్జలో సోమవారం అర్ధరాత్రి వేళ భారీ చోరీ జరిగింది. బాధితులు ఇంటి తలుపులు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలు తస్కరించిన సంఘటన మండలం బూర్జ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బూర్జ గ్రామానికి చెందిన చెన్నూరు రమేష్ తన భార్యతో కలిసి ఇంటికి తాళాలు వేసి అరుకు క్యాంప్ వేశారు. మంగళవారం ఉదయం తమ షాపులో పని చేస్తున్న సూర్యనారాయణ ఇంటికి వచ్చి చూడగా ఇంటి ఉన్న తలుపులు పగులగొట్టి ఉన్నాయి. వెంటనే సూర్యనారాయణ క్యాంపు వెళ్లిన రమేష్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించారు. 40 సంవత్సరాలు నుండి బూర్జ గ్రామంలో నివాసముంటూ టిఫిన్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. బాధితులు లోపలకు వెళ్లి చూడగా ఇంట్లోని బీరువా కూడా పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న 6.1/4 తులాల బంగారము, 23 తులాల వెండి, లక్ష రూపాయలు నగదు దొంగలు దోచుకుపోయినట్లు తెలుసుకున్న బాధితుడు పోలీసులకు సమాచారమందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం వచ్చి పరిశీలించారు. ఘటన స్థలాన్ని సిఐ సత్యనారాయణ క్లూం టీం బృందం పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవళిక తెలిపారు. దర్యాప్తు చేస్తున్న వారిలో ఆముదాలవలస సిఐ పి.సత్యనారాయణ, ఫింగర్ ప్రింట్ సీఐ భరత్ కుమార్ ఎస్సై బాలరాజు ప్రవల్లిక ఉన్నారు.

## శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైయస్సార్ సీపీ నాయకులు



సంతబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన పట్నాన శ్రీకాంత్ కుటుంబ సభ్యులను మండల వైయస్సార్ సీపీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో శ్రీకాంత్ మృతి చెందారు. ఈ మేరకు శ్రీకాంత్ కుటుంబ సభ్యులను వైయస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెళ్ళి జగన్నాయకులు (గోవింద్), సంతబొమ్మాళి మండల ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, దండు గోపాలపురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగభూషణ్, బోరుభద్ర సర్పంచ్ ప్రతినిధి బుష్కల లక్ష్మయ్య, మలగం సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్, బోరుభద్ర ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, బోరుభద్ర సీనియర్ నాయకులు ముద్దపు ఆనంద్, బుస్కల సీతారాం, టెక్కలి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కిట్ల నరేష్, కొర్రాయి షణ్ముఖరావు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మండలంలో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త
మండలంలో ఆరు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈఓ కె.అప్పారావు చెప్పారు. 5 నెలలు తాత్కాలిక ప్రాతిపదికన స్కూల్ అసిస్టెంట్లుకు 12500 రూపాయలు, ఎస్‌జిటిలకు 15వేలు రూపాయలు గౌరవ వేతనంతో అర్హత గల అభ్యర్థులు ఎంఆర్‌సిలో ఈ నెల 5లోగా ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ అసిస్టెంట్ బయాలజికల్ సైన్స్ ఒరియా మీడియం 2, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఒరియా 1, స్కూల్ అసిస్టెంట్ సోషల్ 3 పోస్టులు ఉన్నాయని చెప్పారు. పూర్తి వివరాలకు డీఈఓ వెబ్‌సైట్‌లో చూడవచ్చని చెప్పారు. డొంకూరులో గణితం, కొళిగాం, భిర్లంగిలో బయాలజికల్ సైన్స్, మండపల్లి, కొళిగాం, భిర్లంగిలో సోషల్ స్టడీస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.

## రైతన్నల శ్రేయస్సు కోసమే రైతన్న మీకోసం



కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
రైతన్నల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం తీసుకువచ్చిందని టెక్కలి ఏడీఏ కె.జగన్మోహన్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోగల హరిశ్చంద్రపురం గ్రామంలో ఆయన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా చూపించారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ పంటలను సాగుచేయటం, వ్యవసాయంలో యాంత్రికర పరికరాలను ఉపయోగించటం, పండిరచిన పంటకు విలువ జత చేయడం, ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చటం అనే పంచ సూత్రాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త కె.మధుకుమార్, ఏవో ఎస్.గోవిందరావు, ఎంపీఈవోలు టి.లావణ్య, వి.కళ్యాణి రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెద్దపీట వేస్తున్నాయి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు**



పాతపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
మండలంలోని తెంబూరు గ్రామ సచివాలయంలో తెంబూరు, పెద్ద లక్ష్మీపురం, పెద్దసరియాపల్లి సర్పంచులు మరియు గ్రామ పెద్దలు, చిన్న సన్నకార రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంపైన రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దలక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెద్దపీట వేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకును పరిశీలించిన జిసిసి చైర్మన్



సీతంపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త
సీతంపేట జిసిసి డివిజనల్ మేనేజర్ పరిధిలో కొత్తూరులో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ కు చెందిన ఖాళీ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార అభివృద్ధి పెంపొందించి సంస్థకు ఆర్థిక బలోపేతం కల్పించాలని స్పష్టం చేశారు. ఆ సంస్థ జనరల్ మేనేజర్ సంధ్యారాణి సీతంపేట పాతపట్నం మేనేజర్లు దాసరి కృష్ణ జి.నరసింహులు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి. మాజీ ఎంపీటీసీ జయలక్ష్మి, ఏఎంసి డైరెక్టర్ మురా మోహన్‌రావు, సుమంత్ నాయుడు. గుమ్మడి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి, తనయుల పర్యటనను విజయవంతం చేయండి

**-నేడు లోకేష్, రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక -పాలకొండ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ నిమ్మక పాండురంగ**



వీరఘట్టం, డిసెంబరు 3 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని నింపేందుకు పాలకొండ నియోజకవర్గానికి విచ్చేస్తున్న తండ్రి, తనయుల పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ నిమ్మక పాండురంగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఈనెల 4 వ తేదీన పాలకొండ నియోజకవర్గం లోని భామిని మండలానికి రానున్నారని ఆయన చెబుతూ, అదే రోజు రాత్రి 7 నుంచి 9:30 గంటల వరకు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. అదేరోజు రాత్రి భామినిలోనే లోకేష్ బాబు బస చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన భామినిలోని ఆదర్శ పాఠశాలలో జరిగే మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. సీఎంతో పాటు మంత్రి లోకేష్‌బాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును మరింత మెరుగైన రీతిలో తీర్చిదిద్దేందుకు గాను, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ పర్యటనకు ముందు రోజు గురువారం సాయంత్రం నారా లోకేష్ రోడ్డు మార్గం గుండా శ్రీకాకుళం,పాలకొండ పట్టణాల మీదుగా భామిని చేరుకుంటారని అక్కడ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుతో పాటు, మీటింగ్ నిర్వహించనున్న పాఠశాలను కూడా పరిశీలిస్తారని పాండురంగ తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్ స్వాగతం పలకనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు, అక్కడ జరిగే అన్ని కార్యక్రమాల్లో లోకేష్ బాబు పాల్గొంటారని ఆయన వివరించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరు నాయుడు, మత్స వెంకటరమణ, మాచర్ల అనిల్, ముద్ద వెంకటరమణ, హరి బాబు, లింగాల చంటి, శశిభూషణరావుతో పాటు, వీరఘట్టం మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## రైతన్న శ్రేయస్సు టిడిపి ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్**



ఆమదాలవలస, డిసెంబరు 3, ప్రభాతవార్త
రైతన్న శ్రేయస్సు టిడిపి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కొరపాం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము నుండి రైతులకు చేస్తున్నా సహాయం, వ్యవసాయ మెలకువలు, ఎరువుల వాడకం పై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ఇటీవల రైతుల కోసం అన్నదాతలకు సుఖీభవ నగదు ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రతి గ్రామానికి సిసి రహదారులు, మురికి కాలువలు, పక్కా ప్రణాళికతో నాణ్యతా ప్రమాణాలతో రహదారుల నిర్మాణాల చేపట్టడం జరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ భరోసా పథకాన్ని పెంచి లబ్ధిదారులకు అందిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ గ్రామాల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి దళారులను మోసపోకుండా నేరుగా అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే రవికుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వారి ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సర్పంచ్ చేపాన సత్యరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూక రాజు,సనపల డిల్లేశ్వరరావు, వ్యవసాయ అధికారి మెట్ట మోహన్రావు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆహార కేంద్రాల నిర్వహణలో శుభ్రత తప్పనిసరి

**-హోటల్ నిర్వహకులకు మండల అధికారుల ఆదేశాలు**



పాతపట్నం, డిసెంబర్ 3 ప్రభాతవార్త :
అంటువ్యాధుల నివారణే లక్ష్యంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మేజర్ పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి వి.రామచంద్రరావు నేతృత్వంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాతపట్నం గ్రామ పరిధిలోని హోటళ్లు,రెస్టారెంట్లు, సినిమా హాళ్లు,టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వాన రవీంద్ర కుమార్, డాక్టర్ పూర్ణిమ ముఖ్య అతిధులుగా పాల్గొని ఆహార కేంద్రాల నిర్వహణలో తప్పని సరిగా పాటించాల్సిన శుభ్రత చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆహారం తయారు చేయడం నుండి వడ్డించే వరకు ప్రతి దశలోనూ అత్యున్నత స్థాయి పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. సిబ్బంది తరచుగా సబ్బుతో చేతులు కడుక్కోవడం తప్పనిసరి అని డాక్టర్లు సూచించారు. తాగునీటిని తప్పకుండా శుద్ధి చేసి అందించాలని, అలాగే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా రొట్టెలు, ఇతర ఆహార పదార్థాలను గాలికి, కీటకాలకు తాకకుండా సరిగ్గా మూతపెట్టి ఉంచాలని, లేదంటే అంటువ్యాధులు వేగంగా ప్రబలే అవకాశం ఉంటుందని వారు హెచ్చరించారు. ప్రతి నిర్వాహకుడు శుభ్రతను పాటిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి వివరాలను వారికి తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆహార కేంద్రాలలో పరిశుభ్రత మెరుగుపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక వ్యాపార నిర్వాహకులు, పాల్గొన్నారు.

## ఆలయాలకు ధూప, దీప నైవేద్యాలకు పథకం వర్తింపు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 3 (ప్రభాతవార్త)
ఆమదాలవలస మండల పరిధిలో మూడు దేవాలయాలకు ధూప, దీప నైవేద్య పథకానికి ఎంపికైనట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం తెలియజేశారు. మండలంలో జీకే వలస గ్రామంలో సీతారామస్వామి దేవాలయం, మునగవలస గ్రామంలో గల సుందర మల్లికార్జున స్వామి దేవాలయం, కొర్లకోట గ్రామంలో గల శ్యామలాంబ దేవాలయం ఎంపికైనట్లు తెలిపారు. ఒక్కో దేవాలయానికి నెలకు రూ.10 వేలు చొప్పున నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని నేరుగా ఆలయ అర్చకుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని చెప్పారు. ఈ పథకానికి అర్హత కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీకాకుళం వార్త



## తెలికిపెంట గ్రామంలో రామాలయ నిర్మాణానికి ప్రభుత్వ సహకారం



సరుబుజ్జిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
మండలంలో తెలికిపెంట గ్రామంలో పంచాయతీ సర్పంచ్ నందివాడ గోవిందరావు మరియు గ్రామస్తులు రామాలయం నిర్మాణానికి తలపెట్టారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్‌కు ప్రభుత్వ నిధులు ఆలయ నిర్మాణానికి మంజూరు చేయమని గ్రామస్తులు కోరారు. తెలుగు పెంట గ్రామస్తుల కోరిక మేరకు రామాలయం నిర్మాణానికి ప్రభుత్వ గ్రాంట్‌గా రూ.32 లక్షల రూపాయలు మరియు కంట్రిబ్యూషన్ గ్రాంట్‌గా 8 లక్షలు రూపాయలు మొత్తం 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దీంతో గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ సర్పంచ్ నందివాడ కృష్ణవేణి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి కంటున్న కలలను కూటమి ప్రభుత్వంచే విజయం సాధించామని గ్రామస్తులంతా కలిసికట్టుగా ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని, ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమంలో, సంక్షేమ కార్యక్రమంలోనూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముందుంటుందని తెలియజేశారు.

## మెళియాపుట్టిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



మెళియాపుట్టి, డిసెంబర్ 3 ప్రభాతవార్త
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రం వద్ద సహిత ఉపాధ్యాయులు ఎన్.ఝాన్సీ రాణి మరియు పి.శివప్రసాద్ వారి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసుకున్న దివ్యాంగుల దినో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సౌజన్యంతో 30 మంది దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన భోజన ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు మరియు పలకలు, స్లేట్ పెన్సిల్స్, కేక్, స్వీట్స్‌ను మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి-2 ఎమ్. పద్మనాభం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మహాలక్ష్మిల చేతుల మీదగా దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన చిన్నబాబు, వైస్ చైర్మన్ అలచంద్ర, స్వప్న, టీడీపీ యూనిట్ బూత్ కమిటీ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు గాలి రామారావు, గాలి రామకృష్ణ, దివ్యాంగుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



జలుమూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త
జలుమూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన బుధవారం జరిగింది. 2025-26వ సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సరం అంచనా బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడింది. ఈ సమావేశంనకు అధికారులు గైర్హాజరైనందున సమావేశం సాదాసీదాగా జరిగినది. జోనంకి సర్పంచ్ గురువిల్లి వెంకట రమణమ్మ పంచాయితీ బిల్డింగ్‌కు డోర్స్ లేవని, కానీ ప్రారంభం అయిపోయిందని అన్నారు, గ్రామానికి కాలువలు కూడా నిర్మించమని వాటికి ఇప్పటివరకు బిల్లులు కాలేదని సమావేశంలో అడిగారు, కూర్మారావు మాట్లాడుతూ రెండవ విడత పంటలకు నీరును ఎప్పుడు అందిస్తారని అడిగారు. వీటికి సమాధానాలు చెప్పడానికి అధికారులు కొన్ని శాఖలకు సంబంధించి హాజరైనందున సమావేశం వెంటనే సాదాసీదాగా ముగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎమ్మార్వో జే.రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, వైద్యాధికారులు సుజాత, గురునాధరావు, ప్రసన్నలక్ష్మీ, మండల ఇంజనీరు శ్రీధర్, ఐ సి డి ఎస్ పి ఓ సిహెచ్ వంశీ ప్రియ, వారి సూపర్వైజర్లు, ఏపీవో, ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ పత్రాలు అందజేత



ఇచ్ఛాపురం, డిసెంబరు 3 ప్రభాతవార్త
ఇచ్చాపురం మున్సిపాలిటీ, చైర్‌పర్సన్ ఛాంబర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ ముఖ్య నాయకులతో, కౌన్సిలర్స్‌తో కలిసి సమీక్షించి పూర్తి చేసిన సంతకాల పేపర్స్ హ్యాండ్ ఓవర్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్పర్సన్ ఉలాల భారతి దివ్య, టౌన్ ప్రెసిడెంట్ ప్రకాశరావు పట్నాయక్, మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ కాళ్ళ సత్యం, సాలిన ఢిల్లీ, సుగ్గ ప్రేమ్, నీలపు ఢిల్లీ, బచ్చు జగన్, మధుమూర్తి, షఫీ పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పారితోషికాలు



కంచిలి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
కంచిలి మండలం మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందిస్తూ బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతాడ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నేత, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు నగదు పారితోషికాలు అందజేశారు. ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన కొరికాన మౌనికకు రూ.5వేలు నగదు, రెండో స్థానం సాధించిన వజ్జ అన్వేష్‌కి రూ.3వేలు నగదు, మూడో స్థానం సాధించిన కొరికాన లాస్యకు రూ.2 వేలు నగదు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సాహించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. వజ్జ మృత్యుంజయరావు మాట్లాడుతూ పట్టుదల, కష్టపడి చదివే స్వభావం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం చింతాడ అప్పలరాజు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత చొరవ, కృషిని పెంపొందిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల నిబద్ధతతో పాఠశాల శాతం ఫలితాలు ఇంకా పెరుగుతాయనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి ఏలుసూరి అప్పారావు, వజ్జ ప్రవీణ్, వజ్జ త్యాగరాజు, బాలక ఆనందరావు, గొండ్యాల వెంకటరమణ, బిరకట రమేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హస్తకళలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది

**నూతన నమూనాలు, రూపకల్పనలు అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



శ్రీకాకుళం, డిశంబరు 3 ప్రభాతవార్త:
హస్తకళలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. బుధవారం సారవకోట మండలం బుడితి గ్రామంలోని కళాకారులు తయారుచేస్తున్న ఇత్తడి పాత్రలు, ఇతర హస్తకళ ఉత్పత్తుల అభివృద్ధి కొరకు హస్తకళల విభాగం ఆధ్వర్యంలో అందజేయబడుతున్న శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, ఆధునిక సాంకేతికతను వినియోగించి నూతన నమూనాలు, రూపకల్పనలు అభివృద్ధి చేయాలని సూచించారు. ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ వేదికలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా అవసరమైన ఆర్థిక సహాయ సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఆధునిక పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరింత నాణ్యతతో, ఆకర్షణీయమైన ఉత్పత్తులు రూపొందిన పక్షంలో, వాటిని కొనుగోలుదారులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, లేపాక్షి ఎంపోరియం మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేడినీరు అందించాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:
విద్యార్థులు త్రాగేందుకు వేడి నీటిని మాత్రమే అందించాలని మండల విద్యాశాఖాధికారి డి.గోవిందరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో నారాయణరావులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోగల జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెడుతున్న మోను, పాఠశాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

4-12P8exfHMNWJQE.qxd:4-12P8exfHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1






బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

# కెటిఆర్! నీకు రాజకీయ విలువలు ఉంటే.. రాహుల్ గురించి తప్పుగా మాట్లాడకు

## దేవుళ్లపై రేవంత్ రెడ్డి మాటలకు బిజెపి వక్రీకరణ

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు 3,ప్రభాతవార్త:** కెటిఆర్‌నీకు రాజకీయ విలువలు ఉంటే తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడకు అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హితవు చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను చట్టసభలకు వచ్చాను అంటే కేసీఆర్ వల్లనే. నాకు రాజకీయ విలువలు ఉన్నాయి కాబట్టే కెసిఆర్ పట్ల తప్పుగా మాట్లాడను. బిజెపి లో రాజకీయంగా ఎదగకుండా చేస్తున్న సమయంలో కెసిఆర్ పిలిచి నన్ను చట్టసభలకు పంపాడు. కెసిఆర్ ఇచ్చిన బి ఫార్మ్ తో సంగారెడ్డి కి ఎమ్మెల్యే అయిన రాజకీయంగా సక్సెస్ కోసం టిఆర్ఎస్‌లో చేరిన నాకు విలువలు ఉన్నాయి కాబట్టి కెసిఆర్ తోనే సభలోకి వచ్చిన అని చెప్తున్న రాహుల్ గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే . మీ ఇంట్లో పవర్ కొట్లాట.. పైసల కొట్లాట జరిగేది కాదని ఆయన గుర్తుచేశారు. మీ కుటుంబం అంత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళింది మర్చిపోయావా అని ఆయన నిలదీశారు. రాహుల్ గాంధీ గురించి కెటిఆర్ మాట్లాడటం ఆపకపోతే, నేను కెసిఆర్ గురించి అనేక విషయాలు బయట మాట్లాడాల్సి వస్తదని హెచ్చరించారు. రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్‌పై విజన్ లేదని కెటిఆర్ వయసుకు మించి మాటలు మాట్లాడు తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్ గాంధీని విమర్శించే పర్సనాలిటీ కెటిఆర్‌ది కాదని అన్నారు. కెటిఆర్ నువ్వు మాజీసీఎం కేసీఆర్ కొడుకువి రాజకీయ పోరాటంలో మీరు బెనిఫిట్ పొందారు కానీ త్యాగాలు చేసిన కుటుం బం మీదికాదు అని జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం ఆస్తులు,ప్రాణ త్యాగాలు చేసిందని చరిత్ర చెప్పారు. తెలంగాణ ఇవ్వవద్దని ఆంధ్రానాయకులు చెప్పినా ఓటమికి వెరవకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవిభజన చేశారని ఆయన తెలిపారు. కెసిఆర్ తెలంగాణకు సిఎం కావడం, నువ్వు సిఎం కొడుకువు అయ్యావు అంటే అదీ రాహుల్ గాంధీ బిక్ష అని ఆయన తెలిపారు. కెటిఆర్‌కు కొంత పద్ధతితో ఉంటాడు అనుకున్నానీ ఇదేపద్దతి, రాహుల్‌గాంధీ గురించి మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలనిసూచించారు. దేవుళ్ళపై రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు బిజెపి వక్రీకరిస్తుందని దీనిపై తర్వాత మాట్లాడతాఅని ఆయన అన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌కు భూముల బదలి ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు భూముల బదిలీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,దాని నోటిఫైడ్ భాగస్వామ్య సంస్థలు కలిసి ఏర్పాటు చేయనున్న 1,000 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్‌కు ప్రోత్సాహకాలు చెల్లించేందుకూ సమ్మతించింది. డేటా సెంటర్ క్యాంపస్ అభివృద్ధికి వీలుగా రైడెన్,నోటిఫైడ్,భాగస్వామ్య సంస్థలకు భూముల బదిలీకి అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్దేశిత వ్యవధిలో ప్రాజెక్ట్ పూర్తవక ఆలస్యానికి సరైన కారణాలు చూసుకుంటే రైడెన్,దాని నోటిఫైడ్ భాగస్వామ్య సంస్థలపై వాణిజ్యపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రపంచ ప్రమాణాలతో డేటా సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ప్రాజెక్ట్‌ను ఉన్నతస్థాయి ప్రమాణాలతో,నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని...దీని కోసం ప్రాజెక్ట్ అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని రైడెన్ పేర్కొంది. డేటా సెంటర్ల క్యాంపస్ కోసం ఏపీఐఐసీ గుర్తించిన భూములు గమనిస్తే విశాఖ జిల్లా అడవివరం,ముడసర్లోవ గ్రామాల్లో 120 ఎకరాలువిశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 200 ఎకరాలుఅనకాపల్లి జిల్లా రాంబిల్లిలో 160 ఎకరాలుప్రాథమిక నోటిఫైడ్ భాగస్వామిగా అదానీ ఇన్‌ఫ్రా (ఇండియా)ప్రైవేటు లిమిటెడ్‌కు ఏపీఐఐసీ ద్వారా భూములు అప్పగించాలని రైడెన్ కోరింది. ప్రాథమిక పనుల తర్వాత భూములను ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా వివిధ సంస్థల మధ్య అంతర్గత బదిలీ చేసుకుంటామని ప్రతిపాదించింది. డేటా సెంటర్ క్యాంపస్,అభివృద్ధి కోసం ఎన్ఎక్స్‌ట్రా డేటా లేదా దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేయాలని రైడెన్ నిర్ణయించింది. తర్లువాడ,అడవివరం,ముడసర్లోవ భూములు : డేటా సెంటర్ క్యాంపస్‌ల అభివృద్ధి కోసం అదానీ కనెక్స్ లేదా దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. అదానీ ఇన్‌ఫ్రా (ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్అదానీ కనెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్అదానీ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ఎన్ఎక్స్‌ట్రా డేటా లిమిటెడ్ (భారతీ ఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ)ఎన్ఎక్స్‌ట్రా వైజాగ్ లిమిటెడ్(భారతీ ఎయిర్‌టెల్ అనుబంధ సంస్థలు భాగస్వామ్య సంస్థలుగా ఉన్నారు. డేటా సెంటర్,అనుబంధ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు నోటిఫై చేసిన భాగస్వామ్య సంస్థలకూ అందుబాటులో ఉండేలా ప్రోత్సాహకాలు సులభతరం చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. భాగస్వామ్య సంస్థలకు సంబంధించి ముందుగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. అవి ప్రోత్సాహకాలు పొందేందుకు తప్పనిసరిగా పెట్టుబడి పెట్టాలని నిర్దేశించింది. 2025 ఆగస్టు 22న సమర్పించిన డీపీఆర్‌కు అనుగుణంగా ప్రాజెక్ట్ ఉంటుంది. రైడెన్,గూగుల్,గూగుల్ క్లౌడ్ సహా దాని అనుబంధ సంస్థలు దీని అభివృద్ధికి కట్టుబడి ఉంటాయని రైడెన్ పేర్కొంది. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణాలు గూగుల్ మౌలిక సదుపాయాలకు అనుగుణంగా...ప్రపంచ డేటా సెంటర్ ప్రమాణాల మేరకే ఉంటాయి. సెర్చ్,యూట్యూబ్,వర్క్‌స్పేస్ వంటి గూగుల్ సేవలకు అనుగుణంగా అదే స్థాయి ప్రమాణాలతో డేటా సెంటర్ నిర్వహిస్తారు.

# రాష్ట్ర అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి : డి సిఎం పవన్

## - గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో ఖికాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్‌ఖి విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను పవన్,సమీక్షించారు. మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు. జనసేన కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయిలో ఐదుగురితో కమిటీని నియమించాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు ఐదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేటెడ్ పదవులపై సమీక్షించారు. పవన్ దిష్టి వ్యాఖ్యల వివాదం వేళ మరో సంచలనం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు జనసేన పొందిన పదవుల వివరాలను పరిశీలించారు. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతో పాటు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలు అందించేలా ప్రయాణిస్తున్నామని తెలిపారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

# ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం జోరుగా టిమ్స్ పనులు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రభుత్వాసుపత్రుల్లోని సేవలను బలోపేతం దిశగా పలు కార్యక్రమాలు చేపట్టారు. వాటి ఫలితాలు నేడు కళ్లకు కనిపిస్తున్నాయి. ప్రసవాలకు ఏజెన్సీ ప్రాంత గర్భిణులు ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు. గర్భిణీలకు అందే వైద్యం నుంచి వృద్ధులకు వచ్చే సమస్యల వరకు ప్రతి రుగ్మతకు ప్రభుత్వాసుపత్రుల్లోనే సేవలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు నొక్కిచెప్పారు. ఈ మేరకు బుధవారం సిఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ క్రమంలోనే వైద్యులు, పారామెడికల్ సిబ్బంది నియామకం, ఆసుపత్రుల నిర్మాణం, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాల సంఖ్యను పెంచడంతో పాటు సీట్లను పెంచారు. జూనియర్ డాకర్ల స్టైఫండ్ పెంపు మొదలు ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు వైద్యారోగ్య రంగాన్ని బలోపేతానికి కృషి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచింది. 1375 వైద్య చికిత్సల ధరలను సుమారు 22 నుంచి 25 శాతం వరకూ పెంచడంతో పాటు కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఫలితంగా ఆరోగ్య శ్రీ కింద అందే చికిత్సల సంఖ్య 1835కి పెరగడంతో లక్షలాది మందికి ప్రయోజనం కలిగింది.

ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్ల సంఖ్యను క్రమంగా ప్రభుత్వం పెంచుకుంటూ పోతోంది. ములుగు, నారాయణపేట వంటి మారుమూల జిల్లాల్లోనూ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి.

## కిష్టారంవద్ద రోడ్డు ప్రమాదం

# మృతి చెందిన ఇద్దరు విద్యార్థులు

### సత్తుపల్లి ,చంద్రుగొండలో విషాద ఛాయలు

**సత్తుపల్లి, డిసెంబరు 3 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సమీప అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద బుధవారం తెల్లవారుజామున కారు డివైడర్ను ఢీ కొట్టిన ఘోరరోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడకు అక్కడే మృతిచెందగా మరో ఇద్దరూ వ్యక్తులు తీవ్ర గాయాలై విషమంగా ఉంటంతో చికిత్స నిమిత్తంఖమ్మం తరలించారు. అతివేగంగా, నిద్రమత్తుతో కారు నడపడం వల్ల డివైడర్ను ఢీ కొట్టి పల్టీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు యువకుల్లో ముగ్గురు యువకులు 50 మీటర్ల దూరంలో శవాలుగా పడి ఉన్నారు. మరో ఇద్దరూ తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు. చనిపోయిన వారు ఇద్దరు విద్యార్థులు కాగా, కారులో ప్రయాణించేవారు అందరూ మైనర్లు గాని స్థానికులు పేర్కొంటున్నారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహబూబ్నగర్ గ్రామానికి చెందిన ఎస్ డి సాజిద్ (18) సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి చెందిన సిద్దేసి జాయ్ (16) మర్సకట్ల శశివర్ధన్ (12) లతోపాటు అన్నపురెడ్డిపల్లి మండలం కి చెందిన తలారి అజయ్, చంద్రుగొండ మండలానికి చెందిన షేక్ ఇమ్రాన్ లు కారులో వి ఎం బంజర్ వైపు నుంచి సత్తుపల్లి వస్తుండగా కిష్టారం గ్రామ సమీప అంబేద్కర్ నగర్ కాలనీ సమీపంలో రాగానే డివైడర్ను వేగంగా వచ్చి కారు



ఢీకొనడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారు జామున జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఎస్డి సాజిద్, సిద్దేసి జాయ్, మర్స కట్ల శశివర్ధనలు అక్కడక్కడే మృతి చెందారు. అతివేగంగా కారు వచ్చి డివైడర్నుఢీకొట్టటం దంతో కారు నుజ్జునుజ్జు కాగా ఈ మృతదేహాలు సైతం 50 మీటర్ల దూరంలో చల్లాచెదురుగా పడి ఉన్నాయి. కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు తలారి అజయ్, షేక్ ఇమ్రాన్ లకు తీవ్ర గాయాలయి పరిస్థితి విషమిం చటంతో వీరిని మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలియటంతో 108 సిబ్బంది హుటాహోటిన సంఘటన ప్రదేశానికి వచ్చి తీవ్ర గాయాలైన ఇద్దరు యువకుల్ని చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రిఫర్ చేయగా, చనిపోయిన మృతదేహాలను సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి పీఎం కొరకు తరలించారు. సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన ఏసిపి....మండల పరిధిలోని కిష్టారం సమీప అంబేద్కర్ నగర్ వద్ద బుధవారం తెల్లవారుజామున కారు అతివేగంగా వచ్చి డివైడర్ను ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదం సంఘటన తెలుసుకున్న కల్లూరు ఏసిపి వసుందర యాదవ్, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి లతోపాటు సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశంకు వచ్చి ప్రమాదం తీరును పరిశీలించారు. మృతి చెందిన యువకుల మృతదేహాలను ఏరియా ఆసుపత్రిలో ఉండగా స్వయంగా ఏసిపి వసుంధర యాదవ్ వెళ్లి ఎక్కడెక్కడ దెబ్బలు తగిలాయి అనేది ఆమె పరిశీలించారు. ప్రమాదం జరిగిన సంఘటనపై సీఐతుమ్మలపల్లి శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు





## భజన మందిరాలు నిర్మించేందుకు నిధులు ఇవ్వండి

### మంత్రి కొండా సురేఖతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్‌భవన్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు. గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆయన శాలువా, స్వామివారి ప్రసాదంతో సత్కరించారు. అనంతరం మంత్రి సురేఖ, టీటీడీ ఛైర్మన్‌ను కూడా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రతిమను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు దేవాలయాల నిర్మాణానికి టీటీడీ చేస్తున్న చర్యలు, ప్రత్యేకించి దళిత కాలనీల్లో నిర్మిస్తున్న హిందూ దేవాలయాల గురించి ప్రస్తావిం చారు. ఈ నిర్మాణాలు మంథని, కొడంగల్, ఖమ్మం ప్రాంతాల్లో చేపడుతున్నట్టు మంత్రికి స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొండ ప్రాంతాల్లోని దేవాలయాల్లో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టడానికి టీటీడీ నుంచి నిధులు కేటాయించేందుకు సాయం చేయాలని మంత్రి కొండా సురేఖ, టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్ళారు.

ఇందులో ప్రముఖంగా వికారాబాద్ జిల్లాలోని పరిగిలో గల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, హన్మకొండలోని పద్మాక్షి అమ్మవారి టెంపుల్, వరంగల్ జిల్లాలోని గోవింద రాజుల ఆలయంలో రోప్ వే నిర్మాణం అవసరం ఉందని ఆయనకు ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ ఆలయాలకు ఎంతో చారిత్రకత ఉందని, వీటి దర్శనానికి దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు.

దాంతోపాటు, రాష్ట్రంలోని ముఖ్యమైన ఆలయాల్లో భజన మందిరాలు నిర్మించుకునేందుకు టీటీడీలోని శ్రీవాణి ట్రస్టు నిధులు గతంలో ఇచ్చేవారని, ఈ మధ్య కాలంలో వాటిని నిలిపివేశారని, అయితే, వీటిని మళ్ళీ ఇవ్వాలని మంత్రి సురేఖ కొండా సురేఖ, టీటీడీ ఛైర్మన్‌ను కోరారు. ఈ ట్రస్టు ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుందని గుర్తు చేయగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్‌కు గ్రీన్‌సిగ్నల్

## 10 వేల మెగావాట్ల మేర ఉత్పత్తికి నిర్ణయం

### త్వరలో మరో 3 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలపై సర్కార్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా రాష్ట్ర విద్యుత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకుని అదనపు విద్యుత్తు కొనుగోలుకు అనుమతి ఇచ్చింది. తాజాగా 2వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తును కొనుగోలుచేసేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ విద్యుత్తు కొనుగోళ్లకు టీజీ జెన్‌కో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, ఐదేండ్ల కాల వ్యవధికి 6+2 గంటలపాటు 2వేల మెగావాట్ల విద్యుత్తు కొనుగోలుకు ముందుకొచ్చింది. అయితే ఈ విద్యుత్తును కాంపిటేటివ్ బిడ్డింగ్ పద్ధతిలో కొనుగోలు చేయాలని ఆదేశించింది. ఇక సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయిదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవనుంది. ఇక రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇవ్వనుంది. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించింది. ఈ నేపధ్యంలోనే రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. మరోపక్క పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. అయిదు ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవనుంది.

# మత్తు ఇంజక్షన్లు తీసుకొని ఇద్దరు యువకులు మృతి

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 3 ప్రభాతవార్త :** మత్తు ఇంజక్షన్లు మోతాదును ఎక్కువ తీసుకోవటంతో ఇద్దరు యువకులు మృతి చెందిన పాత బస్తీ చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.గోపీ కథనం ప్రకారం ఫహాడిషరీఫ్‌కు చెందిన జహంగీర్ (25,) ఆటో డ్రైవర్,రియాసత్ నగర్‌కు చెందిన ఇర్ఫాన్ (25),షహీన్ నగర్‌కు చెందిన అక్రమ్ (22)లకు మత్తు ఇంజక్షన్లు తీసుకునే అలవాటు ఉంది.

కాగా మంగళవారం రాత్రి ఆటో డ్రైవర్ జహంగీర్ మత్తు ఇంజక్షన్లు,సిరంజన్లు తీసుకుని చాంద్రాయణగుట్ట మహబూబ్‌నగర్ చౌరస్తా వద్దకు వచ్చాడు. షహీన్ నగర్‌కు చెందిన అక్రమ్ స్థానికంగా ఉండే అతని స్నేహితుడు కలిసి చాంద్రాయణగుట్ట చౌరస్తా వద్దకు ఇద్దరు వచ్చారు. అక్కడ ఆటోలో జహంగీర్,ఇర్ఫాన్‌తో పాటు షహీన్ నగర్‌కు చెందిన అక్రమ్‌లు కలిసి ముగ్గురు మత్తు కోసం మత్తు ఇంజక్షన్లు తీసుకున్నారు. కాగా వారు తీసుకున్న మత్తు మోతాదు ఎక్కువ కావటంతో జహీంగీర్,ఇర్ఫాన్ అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఇది గమనించిన షహీన్ నగర్‌కు చెందిన అక్రమ్ స్నేహితుడు అక్కడ నుంచి పారిపోయాడు.

ఈ సంఘనటలో జహంగీర్, ఇర్ఫాన్‌లు మృతి చెందారు. కాగా తక్కువ మోతాదులో మత్తు ఇంజక్షన్ తీసుకున్న అక్రమ్ కోలుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆటోలో ఇంజక్షన్,మూడు సిరంజిలు, రెండు పెయిబాన్ టాబ్లెట్లు లభించాయి. మత్తు ఇంజక్షన్లు తీసుకో వటం వల్లనే ఇద్దరు మరణించారని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసును చాంద్రాయ ణగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికతో పెరిగిన నాన్‌వెజ్ విక్రయాలు

## తలలు తెగుతున్న కోళ్లు, గొర్రెలు

### మూడింతలు పెరిగిన చేపల విక్రయం

**హైదరాబాద్,డిసెంబరు 3,ప్రభాతవార్త:** తెలంగాణ లో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి ఊపందుకోవడంతో నాన్‌వెజ్ ముఖ్యంగా చికెన్,మటన్ చేపలు వినియోగం పెరుగుతుండటంతో వాటి విక్రయ ధరలు పెరిగిపోతున్నాయి. బుధవారం మొదటి విడత సర్పంచులు వారు మెంబర్లు బరిలో నిలువగలరో ఉపసంహారణ తరువాత తేలడంతో ఎన్నికల గుర్తులు కేటాయించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచే. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ మేర ముందు ఆహ్వానం సర్పంచికే అందుతుంది. పల్లె అభివృద్ధిలో సర్పంచిదే కీలకపాత్ర. ఈ పదవిని అలంకరించిన వారికి ప్రభుత్వం నెలకు రూ.6500 గౌరవ వేతనం అందిస్తుంది. ఈ సర్పంచ్ పదవి అందుకోవడం కోసం పోటిలో కొనసాగే వారు ఇక తమ గుర్తు ప్రచారం చేసుకోవడం వేగం పెంచడానికి విందు రాజకీయాలు చేయాల్సి వస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా 12728 సర్పంచ్‌లు112242 వార్డులకు నోటిఫికేషన్ విడులైంది. రాష్ట్రంలో తొలి విడుత 4236 పంచాయతీలకు ఎన్నికలు డిసెంబర్ 11న జరుపడానికి నోటిఫికేషన్ జారీచేశారు. రెండోవిడుత 4333గ్రామాలకు ఈనెల 14న, మూడో విడుస్తూ 4159 గ్రామాల్లో ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతాయి. ఓటర్లతో పాటు ప్రచారంలో పాల్గొనే వారికి మద్యం, మాంసాహారం రోజూ పెట్టాల్సి ఉంటుంది. డిమాండ్ పెరగడంతో చికెన్ మాంసం వ్యాపారులు ధర పెంచేశారు. ఎన్నికల ప్రక్రియకు ముందు గ్రామాల్లో కిలో చికెన్ రూ.185 నుంచి రూ.205 ఉంది. నాలుగైదు రోజులుగా రూ.245 వరకు పెరిగింది. అక్కడే వండిస్తే రూ.340 వరకు తీసుకుంటున్నారు. రోజూ ఎంత మంది ఓటర్లకు, ఎంత పంపిణీ చేయాలో అభ్యర్థులు లెక్కలేసుకుంటున్నారు. ఆంధ్రా నుంచి రొయ్యలు, బొచ్చలు వంటి సముద్ర చేపలు కూడా దిగుమతి చేసుకొని పల్లెలో పెరుగుతున్న డిమాండ్‌కు తగినట్లు సరఫరాచేస్తున్నారు. రొయ్యలు కిలోకు 350 వరకు ధర పెంచారు. గొర్రె,మేక మాంసం వ్యాపారులు కూడా వాటి ధరలను పెంచారు. పదికిలోల గొర్రెపిల్లకు గతంలో 8వేల రూపాయలు ఉండగా ఇప్పుడు పది నుంచి 12వేలకు పెంచి విక్రయిస్తున్నారు. కిలో మటన్‌కు దాదాపురూ.900ధర పలుకుతోంది. బోటి, తలకాయ కాళ్ళు ధరలు కూడా పెంచేశారు. గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి అరకిలో చికెన్,తోపాటు కల్లు, మద్యం తాగనివారికి కూల్‌డ్రింక్స్ అందించేందుకు అభ్యర్థుల సన్నాహాలు చేసుకొంటున్నారు. దీనితో గ్రామాల్లో కూరగాయల భోజనం కంటే మాంసాహార భోజనం చేసే వారి సంఖ్యపెరుగుతోన్నది. ఒక్కో గ్రామంలో అభ్యర్థులు కోట్లరూపాలలో మద్యం,మాంసంపై పెట్టుబడి పెడుతున్నారు. సర్పంచి బాధ్యతలు కీలకమైనా నిధులు అరకొరగా వస్తుండటంతో అప్పులపాలై పదవి విరమణ చేసేవారి సంఖ్యపెరుగుతోన్నది. సర్పంచ్ కనీసం నెలకోసారి పంచాయతీ పాలకవర్గ సమావేశం, రెండు నెలలకోసారి గ్రామసభ నిర్వహించాలి. గ్రామ ఖాతాల వార్షిక ఆడిట్ పూర్తి చేయించడం, అభివృద్ధి నిధులను పారదర్శకంగా వినియోగించడం ఇతడి కర్తవ్యం. పర్యావరణ పరిరక్షణలోనూ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. నర్సరీల ఏర్పాటు, మొక్కల పెంపకం. వాటిలో 85 శాతం మేర సంరక్షించడం తప్పనిసరి. స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. రోడ్డుపై ఎవరైనా చెత్త వేస్తే రూ.500 జరిమానా విధించే అధికారం ఉంది. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మింపజేయాలి. రాజకీయ ఎత్తుగడలు, ప్రజలను ప్రలోభపెట్టి ఓట్లు వేసుకొని సర్పంచ్ పదవి చేపట్టినా బాధ్యతలు సక్రమంగా నిర్వహించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు. వరుసగా గ్రామసభలు నిర్వహించకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచి పదవి రద్దయ్యే అవకాశముంది. అవినీతి ఆరోపణలు నిరూపితమైతే అనర్హత వేటు పడుతుంది. పంచాయతీ ఆడిట్లు, లెక్కలు పూర్తి చేయకపోయినా పదవి నుంచి తొలగిస్తారు. ఉపసర్పంచి, వార్డు సభ్యులకు మాత్రం ఎలాంటి వేతనం ఉండదు. వరుసగా మూడు సమావేశాలకు వార్డు సభ్యులు, ఆరు సమావేశాలకు మహిళా సభ్యులు గైర్హాజరైతే కలెక్టర్ వారిని పదవికి అనర్హులుగా ప్రకటించే అవకాశముంది.

# కేటీఆర్‌తో మారిషస్ విదేశాంగ సహాయ మంత్రి భేటీ

### తెలంగాణ ప్రగతి, వాణిజ్య అవకాశాలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తో మారిషస్ దేశ విదేశాంగ, ప్రాంతీయ సమైక్యత, అంతర్జాతీయ వాణిజ్య శాఖ సహాయ మంత్రి హంబైరాజన్ నర్సింఘెన్ సమావేశమయ్యారు. బుధవారం కేటీఆర్ నివాసంలో ఈరోజు ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా గత దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అద్భుతమైన ప్రగతి, అభివృద్ధి గురించి ఇరువురు చర్చించుకున్నారు. అలాగే భవిష్యత్తులో ఇరు ప్రాంతాల మధ్య వాణిజ్య విస్త రణకు ఉన్న అవకాశాలు, పెట్టుబడులు, పరస్పర సహకారం వంటి అంశాలపై కూడా వారి మధ్య కీలక చర్చలు జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను కేటీఆర్ ఎక్స్ వేదికగా పంచుకుంటూ, మారిషస్ మంత్రిని కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

4 -12 pg 9.qxd:4 -12 pg 9.qxd 1/1/02 5:59 AM Page 1



# సబ్జా గింజలతో అందం, ఆరోగ్యం



**చర్మాన్ని లోలోపలి నుంచి మెరిపించే సహజసిద్ధమైన పదార్థాల్లో సబ్జా గింజలు ఒకటి. కాస్త తగి తగిలితే చాలు ఉబ్బిపోయే వీటిని ఆహారంగా తీసుకుంటే జీవక్రియలన్నీ సజావుగా సాగుతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాదు.. సౌందర్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలు పొందచ్చుంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..**

**.డివటాక్సిఫికేషన్ ..** వాహనాల నుంచి వెలువడే పొగ, కాలుష్యం కారణంగా.. చర్మం కాంతిని కోల్పోతుంది. దుమ్ము, ధూళి ప్రభావం వల్ల చర్మంపై మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువ. అయితే కాలుష్యం ప్రభావాన్ని తగ్గించడానికి చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయాలంటే సబ్జా గింజలు అందుకు సరైన ఎంపిక అంటూన్నరు నిపుణులు. వీటిలో ఉండే సహజ డీటాక్స్ గుణాలు చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటకు పంపిస్తాయి. దీనివల్ల సౌందర్య సమస్యలు తగ్గి చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

**ఇన్ఫెక్షన్లు రాకుండా..** కొంతమందిలో చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చాయంటే ఓ పట్టాన తగ్గవు. అలాంటివారు క్రమం తప్పకుండా సబ్జా గింజలను ఆహారంగా తీసుకోవడం మంచిది. వీటిలో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ బయోటిక్ గుణాలు చర్మానికి ఇన్ఫెక్షన్లు కలిగించే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిములను నశింపచేస్తాయి. దీనివల్ల చర్మం ఇన్ఫెక్షన్లను గురవకుండా ఉంటుంది.

**కాంతివంతంగా..** సబ్జా గింజల్లో చర్మానికి మేలు చేసే విటమిన్ 'ఇ' పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషణనిచ్చి, కాంతివంతంగా మారేలా చేస్తుంది. అలాగే ఈ గింజల్లో విటమిన్ 'ఎ', విటమిన్ 'సి',పొటాషియం,మెగ్నీషియం, కాపర్.. లాంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ చర్మ సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసేవే. దీంతో చర్మానికి తగినంత పోషణ అంది ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.

**ముడతలు పడకుండా .....** ఇరవైల నుంచి ముప్పైల్లోకి రాగానే మహిళలంతా ఎదుర్కొనే సమస్య చర్మం ముడతలు పడడం, దీనివల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. అయితే ఇలా కనిపించకుండా ఉండటం కోసం చాలామంది యాంటీఏజింగ్ క్రీంలను వాడుతుంటారు. కానీ ఈ సమస్యకు సబ్జా గింజలు మేలైన పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు. వీటితో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. చెంచా కొబ్బరి నూనెలో సరిపడినంత సబ్జాగింజల పొడిని కలపాలి. ఈ పేస్ట్‌ని ముఖానికి రాసుకొని ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.

**కురులు దృఢంగా...** సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలు, కుదుళ్లు దృఢంగా మారేలా చేస్తాయి. అలాగే ఇవి కురులకు పోషణను అందించి పట్టులా, మృదువుగా మారేలా చేస్తాయి. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు రాలే సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చుంటున్నారు నిపుణులు. □

# కాటన్ వ్యర్థాలతో స్టేషనరీ ..



**ఈ సృష్టిలో వృథా అనేదే ఉండదు. ఆఖరికి వ్యర్థం అంటూ పడేసే వాటినీ మనం నిత్యం ఉపయోగించే వస్తువులుగా తీర్చి దిద్దుకోవచ్చు. ఇదే చేసి చూపిస్తోంది సూరత్ అమ్మాయి రాశీ అగర్వాల్. ఆర్కిటెక్చర్ చదివిని రాశి ఇవే డిజైనింగ్ నైపుణ్యాల్ని పర్యావరణహితమైన వస్తువుల ఉత్పత్తి కోసం వినియోగిస్తోంది. కాటన్ వ్యర్థాలతో అందమైన స్టేషనరీ ఉత్పత్తుల్ని తయారచేస్తూ ఏడాది తిరిగేసరికి కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది.**

తన వ్యాపారంతో ఓవైపు కళాకారుల్ని ప్రోత్సమిస్తూనే.. మరోవైపు వారికి ఉపాధి కల్పిస్తూ సమాజాభివృద్ధికీ పాటుపడుతున్న రాశీ బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం..

ఆర్కిటెక్చర్ చదివే క్రమంలోనే భారతదేశ కళలు, క్రాఫ్ట్స్, డిజైనింగ్ నైపుణ్యాల గురించి మరింత లోతుగా తెలుసు కోవాలనుకుంది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి జైపూర్, కచ్ నుంచి అహ్మదాబాద్, పుదుచ్చేరినుంచి పుణే వరకు ప్రయాణించి.. ఆయా ప్రాంతాల్లో ఉన్న కళాకారుల్ని కలుసుకుంది. వారిలో ఉన్న కళా నైపుణ్యాల గురించి తెలుసుకొని వాటిపై అవగాహన పెంచుకుంది. అంతేకాదు.. ప్రింటింగ్ మెషీన్లు వచ్చాక చేత్తో రూపొందించే కళలకు డిమాండ్ తగ్గుతోందన్న విషయం కూడా తన ఆధ్యయనంలో భాగంగా తెలుసుకున్న ఆమె. ఈ అంశాలన్నీ రంగరించి థీసిస్‌గా రూపొందించి కాలేజీలో సమర్పించింది రాశి. చదువు పూర్తయ్యాకా రాశిని ఒకే ఒక ప్రశ్న వేధించేది. తాను కలిసిన చేతి వృత్తి కళాకారులకు తానెలా ఉపాధి కలినపంచగలను? అని ఈ ఆలోచనే 2020లో రూహానీ రంగ్ డిజైన్ స్టూడియోను ప్రారంభించేలా చేసిందంటోంది .

**కాటన్ వ్యర్థాలతో....** నేను కలిసిన కళాకారుల్లో చాలావరకు పేపర్ తయారీలో నైపుణ్యాలు వారే ఉన్నారు. మరి పేపర్ తయారీ అంటే చెట్ల కలపను ఉపయోగించాలి. దీనివల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుంది. అందకే పర్యావరణ హితంగానే పేపర్. ఇతర స్టేషనరీ వస్తువులు తయారుచేయా లనుకున్నా. ఈ ప్రత్యామ్నాయాల గురించి ఆలోచిస్తున్నప్పుడే కాటన్ వ్యర్థాలు గుర్తొచ్చాయి. అనుకున్నదే తడవుగా ఈ వ్యర్థాల్ని సేకరించి.. రీసైక్లింగ్ చేసి.. మొదట డైరీలకు కవర్ పేజీలు తయారుచేయడం, వాటిపై పెయింటింగ్‌తో హంగులద్దడం ప్రారంభించా. స్నేహితులు, తెలిసిన వారి నుంచి వీటికి మంచి స్పందన రావడంతో.. పేపర్ తయారీలో నైపుణ్యాలున్న కళాకారుల్ని రిక్రూట్ చేసుకొని స్టేషనరీ ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టా. ఇలా డైరీలతో మొదలుపెట్టి.. ప్రస్తుతం ప్లానర్స్, క్యాలండర్స్, పాకెట్ నోట్‌బుక్స్, నోట్‌ప్యాడ్ సెట్స్, స్కెచ్‌బుక్స్.. వంటి స్టేషనరీ ఐటమ్స్ ఎన్నో తయారు చేస్తున్నాం. వీటిపై మినియేచర్ పెయింటింగ్, గోండ్ ఆర్ట్, మధుబనీ ఆర్ట్, తంజాపూర్ పెయింటింగ్.. వంటి ప్రాచీన కళారీతులతో హంగులద్దుతున్నా.. అంటూ తన వ్యాపార ప్రయాణం గురించి చెప్పుకొచ్చింది రాశి.

**5 వేలతో మొదలు పెట్టా....** తాను రూపొందించే స్టేషనరీ ఐటమ్స్ కోసం.. టెక్స్‌టైల్ ఫ్యాక్టరీల నుంచి కాటన్ వ్యర్థాల్ని సేకరిస్తోంది రాశి. దారాలు, దుస్తులు తయారు చేసే క్రమంలో మిగిలిపోయిన చిన్న చిన్న కాటన్ వ్యర్థాల్ని పేపర్ తయారీ కోసం ఉపయోగిస్తున్నాం. ఇవి ప్రాథమికంగానే తెలుపు రంగులో ఉంటాయి కాబట్టి వీటిని తిరిగి శుద్ధి చేయడానికి రసాయనాల అవసరం ఉండదు. కాటన్ వ్యర్థాల్ని రీసైక్లింగ్ చేయడం దగ్గరుననంచి వాటిని ఆరబెట్టడం, ప్రింటింగ్, పేపర్ తయారీ, బైండింగ్, ప్యాకింగ్.. లా ప్రతి దశలోనూ మెషీన్ల వినియోగం లేకుండా చేత్తోఏ తయారుచేయిసునతన్నాం. చేత్తో తయారుచేసే పేపర్ కంటే మిల్లుల్లో తయారుచేసే పేపర్‌కు నీటిని ఎక్కువగా వాడాల్సి ఉంటుంది. పైగా మా వద్ద పేపర్ తయారీలో ఎలాంటి రసాయనాలూ ఉపయోగించం. ఇలా ఇప్పటివరకు సుమారు 9వేల కిలోలకు పైగా కాటన్ వ్యర్థాలతో 15 వేల స్టేషనరీ ఉత్పత్తుల్ని తయారుచేసి విక్రయించాం. అంటే.. సుమారు 100 అడవుల కలపను రక్షించగలిగాం. ప్రస్తుతం మా వద్ద 50 మంది కళాకారులు, 15 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఓవైపు పర్యావరణాన్ని కాపాడుతూనే.. మరోవైపు చేతివృత్తుల కళాకారులకు ఉపాధి కల్పించడం సంతోషంగా ఉంది. అంటోంది రాశి. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా తన స్టేషనరీ ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న ఆమె.. □

# 'రామభక్త హనుమాన్'



**రామానామాన్ని స్మరించినంతలో** ఆ రామునికన్నా ముందుగా ఆంజనేయుడు పలుకుతాడని నమ్ముతారు భక్తులు. 'రామభక్త హనుమాన్' అంటూ ప్రేమగా పిలుచుకుంటారు. తమను సర్వదా రక్షిస్తాడని నిండైన భక్తితో ఆరాధిస్తారు. భక్తి నవవిధాలు. అందులో స్మరణ భక్తికి, దాస్యభక్తికి ఆంజనేయుడు ప్రబల ప్రతీక. అంజనీదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని, వాయుదేవుని అంశతో పుట్టినవాడు కనుక మారుతి, పావని అని, హనువు (దవడ) దెబ్బతిన్న కారణంగా హనుమతుడని ఆ పవనతనయుడికి ఎన్ని పేర్లో! హనుమంతుడు జన్మతంః వానరం. పరమశివుని మరో రూపమైన రుద్రుని అంశతో, అగ్నితేజంతో, వాయుబలంతో జన్మించినవాడు. పసివాడుగానే ఆకాశంలోకి ఒక్క ఎగురు ఎగిరి, భానుడి వద్దకు వెళ్లాడు. ఏకంగా 24 లోకాలను తల్లడిల్ల చేయగల మహోగ్ర తేజోసంపన్నమైన సూర్య బింబాన్నే మింగబోయాడు మహాశక్తిమంతడూర ఆంజనేయుడు. జ్ఞానం, బలం, ధైర్యం, వీరం, సాహసం, యోగం, వేగం, భక్తి, శక్తి-ఇలా అన్నిటినీ కలిగి ఉన్న పరాక్రమశాలి హనుమంతుడు. లోకైక శక్తికి ఏకైక ప్రతీక హనుమ. అందుకే దైహిక శక్తినిచ్చే వ్యాయామ శాలలకు 'హనుమాన్' అని పేరు పెట్టుకుంటారు. □

ఆధ్యాత్మికం

# పాల పుడ్డింగ్



కావలసినవి... కొబ్బరి తురుము 3 కప్పులు, అగర్ అగర్ పౌడర్ (ఆన్లైన్లో దొరుకుతుంది) కొద్దిగా, తాజా క్రీమ్ 200 ఎం.ఎల్, పంచదార పావు కప్పు, వెనీలా ఎసెన్స్ అర చెంచా, మొక్కజొన్న పిండి 3 టేబుల్ స్పూన్లు తయారీ.. కొన్ని నీళ్లలో మొక్కజొన్న పిండి కలిపి పక్కనుంచాలి. కొబ్బరి తురుమును కాస్త పక్కనుంచి.. మిగిలిన దాన్ని గ్రైండ్ చేసి కొబ్బరిపాలు సిద్ధం చేసుకోవాలి. అర కప్పు నీళ్లలో అగర్ అగర్ పౌడర్ వేసి వేడిచేయాలి. పొడి కలిసిపోయి, నీళ్లు తెర్లుతున్నప్పుడు సెగ తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో క్రీమ్ను కలియబెడుతూ వేడిచేయాలి. అందులో పంచదార, అగర్ అగర్ నీళ్లు జతచేసి తిప్పుతుండాలి. చిక్కగా అయ్యాక.. వెనీలా ఎసెన్స్, మొక్కజొన్న పిండి కలిపిన నీళ్లు కలిపి కలియతిప్పుతుండాలి. రెండు నిమిషాల తర్వాత సెగ తీసేసి.. కొబ్బరిపాలు కలిపి మళ్లీ వేడిచేయాలి. మిశ్రమం దగ్గరగా అయ్యాక దించాలి. చల్లారాక.. నాలుగు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. బయటకు నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కోసి.. కొబ్బరి తురుము చల్లితే చాలు.. అద్భుత రుచితో పుడ్డింగ్ రెడీ. □

# మౌనానికి కారణం!

**కొంత మంది అమ్మాయలు ఆకస్మాత్తుగా మాట్లాడటం తగ్గిస్తారు. పలకరించినా కూడా సరైన సమాధానమివ్వకుండా నిత్యం ఏదో కోల్పోయినట్లు ఉండటం చూసి తల్లిగా ఏం చేయాలో తెలియడం లేదు. ఇటువంటప్పుడు పిల్లలను సాధారణ స్థితికెలా తీసుకురావాలో చెబుతున్నారు నిపుణులు.**

పిల్లలు ఎదుగుతున్నప్పుడు పలురకాల భావోద్వేగాలకు గురవుతుంటారు. చదువులో అనుకున్న ర్యాంకు సాధించలేకపోవడం, ఇంట్లోవాళ్లు అడిగింది ఇవ్వకపోవడం వంటివి ఏవైనా కావొచ్చు. ఇటువంటి సందర్భాల్లో మౌనాన్ని వారెక్కువగా ఆశ్రయిసానతరు. అలాగే ఏదో కోల్పోయిన భావన వాళ్లలో కనిపిస్తుంది. ఈ మార్పును అమ్మానాన్నలే గుర్తించగలగాలి. ఆపై ముందు వాళ్ల మనసు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఏది ఏమైనా మేమున్నామనే బరోసానివ్వాలి. వాళ్ల మనసులోని మాటను బయటకు చెప్పే ధైర్యాన్నివవ్వగలగాలి. నిందించకూడదు.. **స్ఫూర్తి నింపాలి...** ఏ విషయాన్నైతే తమ సమస్యగా భావిస్తున్నారో దాన్ని పరిష్కరించుకునే పలు మార్గాలను వారెదుట ఉంచాలి. తీరని సమస్య అంటూ లేదని అవగాహన కలిగించాలి. ఇవన్నీ వారిలోని ఆత్మన్యూనతను దూరం చేసి, ప్రేరణ పొందేలా చేస్తాయి. అంతేకాదు, దేన్నైనా సాధించగలిగే సామర్థ్యం నీలో ఉందంటూ ఉత్సాహపరచాలి. గతంలో తను చేసిన సాధనలను గుర్తు చేసి ప్రశంసించాలి. ప్రతిభను మెచ్చుకుంటూ.. ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తే చాలు. చదువులోనే కాదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకూ ఎదురు నిలిచి పోరాడే తత్వాన్ని నేర్చుకుంటారు. □

# 'ఆంధ్ర కింగ్ తాలూకా'కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది



**ఎనర్జిటిక్ స్టార్** రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్‌స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా థాంక్ యూ మీట్‌ని నిర్వహించారు. థాంక్ యూ మీట్ హీరో రామ్ పోతినేని మాట్లాడుతూ... 'అందరికీ హాయ్. రివ్యూవర్స్‌కి థాంక్స్ చెప్పాలి. చాలా ఏళ్ల తర్వాత చాలా మంచి పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. సినిమా మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది' అన్నారు.

హీరోయిన్ భాగ్యశ్రీ మాట్లాడుతూ.. 'అద్భుతమైన సినిమా తీసిన మా టీమ్ అందరికీ థాంక్యూ' అన్నారు. మైత్రి ప్రొడ్యూసర్ రవి మాట్లాడుతూ.. 'ఆంధ్ర కింగ్ తాలూకా అందరం కలిసి చాలా ప్రేమించి చేసిన సినిమా. మేము ఏదైతే ఆశించామో అన్ని మాకు వచ్చాయి. సినిమా గురించి మీడియా మిత్రులు చాలా అద్భుతంగా రాశారు.. థాంక్యూ' అన్నారు. డైరెక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ.. 'సినిమాకి ప్రేక్షకుల నుంచి మీడియా నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. . అందరికీ థాంక్యు సో మచ్ ' అన్నారు.



# 'మోగ్లీ 2025' ట్రైలర్ లాంచ్

**యంగ్ హీరో** రోషన్ కనకాల తనరెండవ చిత్రం మోగ్లీ 2025లో పూర్తిగా డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఇప్పటికే బలమైన బజ్ సృష్టించింది. ఈరోజు, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ విలన్ పాత్రను పోషించిన బండి సరోజ్ కుమార్ పరిచయంతో ప్రారంభమవుతుంది. కథనం మోగ్లీ ప్రశాంతమైన ప్రపంచానికి మారుతుంది. అతని గర్ల్‌ఫ్రెండ్, చెవిటిమూగ డ్యాన్సర్, అడవిలో షూటింగ్ చేస్తున్న ఫిల్మ్ యూనిట్‌లోభాగం. దర్శకుడు ఆమెతో ఫ్లిర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, మోగ్లీ వార్నింగ్ ఇస్తాడు. సరోజ్‌కుమార్ ఆ ప్రాంతంలో పోస్టింగ్ కావడం, ఆ అమ్మాయి పట్ల అతనికి ఉన్న ఆసక్తితో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. ఆమెను రక్షించాలని నిశ్చయించుకున్న మోగ్లీ యుద్ధానికి సిద్ధమవుతాడు. తన తొలి సినిమా కలర్ ఫోటోతో మనసుని ఆకట్టుకునే ప్రేమకథలను రూపొందించడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన దర్శకుడు సందీప్ రాజ్, ఈసారి చాలా పెద్ద కాన్వాస్‌పై అదరగొట్టారు. చెవిటిమూగ హీరోయిన్, అసాధారణ కథానాయకుడు, రామాయణ శైలి కథనం ఈ చిత్రానికి ప్రత్యేకతని జోడించింది. డిసెంబర్ 12న విడుదల కానున్న మోగ్లీ 2025 ట్రైలర్‌తో అంచనాలని భారీగా పెంచింది.

# 'సైక్ సిద్ధార్థ'తో ఈసారి ఖచ్చితంగా హిట్ కొడుతున్నాం



**యంగ్ హీరో శ్రీ నందు** తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్ స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థలో హైఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీ నందు మాట్లాడుతూ.. 'చాలా ఎమోషనల్‌గా ఉంది. ఇదంతా ఒక టీం జర్నీ. డైరెక్టర్ వరుణ్ ఆర్కిటెక్చర్ ఆ ఫీల్డ్‌లో గోల్డ్ మెడల్స్ వచ్చాయి. ఇండస్ట్రీకి వచ్చి 18 ఏళ్ళు అవుతుంది. ఈ క్యారెక్టర్‌పై అర్జున్ రెడ్డి ఇన్ఫ్లుయెన్స్ లేదు కానీ ఫిలిం మేకింగ్ పరంగా డైరెక్టర్ సందీప్ రెడ్డివంగా ప్రభావం ఉంది. ఈ సినిమా మొదలెట్టినప్పుడే రానా గారికి ఇలాంటి కంటెంట్ నచ్చుతుంది ఆయనకి తప్పకుండా చూపిద్దామని అనుకున్నాం. మేము అనుకున్నదిఈరోజు నిజమైంది. సెన్సార్ బోర్డు సభ్యులకి ఈ సినిమా చాలా నచ్చింది. నా కెరీర్‌కి ఇది బంగారు బాట లాంటి సినిమా అవు తుంది."అన్నారు. డైరెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ... 'ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. నందు కసితో వర్క్ చేయడం వల్లనే ఇంత అద్భుతంగా వచ్చింది. పెళ్లిచూపులు కేరాఫ్ కంచరపాలెం తర్వాత సురేష్ గారు పూర్తిగా కొన్న సినిమా ఇది. తప్పకుండా సినిమా మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. అందరు కూడా ఈ సినిమాని గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ యామిని భాస్కర్ మాట్లాడుతూ..'చాలా గ్యాప్ తర్వాత నా సినిమా రిలీజ్ అవుతుంది. మీడియా ప్రేక్షకులు నన్ను చాలా పాజిటివ్‌గా ఎంకరేజ్ చేశారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ వరుణ్ చాలా సెన్సిబుల్ గా ఈ కథని రాశారు. డిసెంబర్ 12న ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ చూసి మమ్మల్ని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.



# G.O.A.T సినిమా టీజర్ లాంచ్

**జైశ్నవ్ ప్రొడక్షన్ ,** మహాతేజ క్రియేషన్స్‌లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళచంద్రశేఖర్ గారి నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యంలోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన మూవీ G.O.A.T ఇప్పటికే విడుదల చేసిన పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ అదిరిపోయే టీజర్ రిలీజ్‌చేశారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ దివ్యభారతి మాట్లాడుతూ... 'తమిల్‌లో నాకు బ్యాచిలర్ ఎంత మంచి పేరు తీసుకొచ్చిందో తెలుగులో G.O.A.T సినిమా అంతా పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నాను' అన్నారు. యాక్టర్ నితిన్ ప్రసన్న మాట్లాడుతూ... 'ఈ సినిమా కథ విన్నప్పుడు చాలా నచ్చింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అన్నారు. ప్రొడ్యూసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'ఈ టీజర్‌ని రిలీజ్ చేసిన దిల్ రాజు గారికి థాంక్యూ. నేను చేసిన ఫస్ట్ సినిమా అద్భుతంకు చాలా బాగా ఆదరించారు. సినిమాకు రేటింగ్స్ ఇవ్వడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. అందరికీ థాంక్యు' అన్నారు.

# 'అఖండ 2'లో చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశా: హీరోయిన్ సంయుక్త



**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2డి, 3డి రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **తెలుగులో ఎక్కువ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న హీరోయిన్స్‌లో మీరే కనిపిస్తున్నారు.. ఎలా అనిపిస్తుంది?** ఆనందంగానే ఉంది. విరూపాక్ష తర్వాత చాలా సినిమాలు వచ్చాయి. నేను మాత్రం సెలెక్టెడ్‌గా చేస్తున్నాను. బింబిసారా, విరూపాక్ష, సార్ భీమ్లా నాయక్ ఒకేసారి సైన్ చేశాను. అయితే రిలీజ్ టైమ్స్ డిఫరెంట్‌గా అయ్యాయి. తర్వాత స్వయంభు, నారీ నారీ, ఆ తర్వాత అఖండ 2 సైన్ చేశాను. ఆ తర్వాత పూరి గారి సినిమా చేశాను. బాలయ్య గారు చాలా ఫ్రెండ్లీ పర్సన్. ఆయన్ని తొలిసారి ఒక యాడ్ షూట్ లో కలిసాను. అప్పుడే నేను ఎంతో పరిచయం ఉన్న మనిషి లాగా మాట్లాడారు. ఆయన డైరెక్టర్ యాక్టర్. డైరెక్టర్ ఏది చెప్తే అది చేస్తారు. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చింది. ఆయనతో పని చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది. **అఖండ2 నిర్మాతల గురించి?** రామ్ గారు గోపి గారు చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా సపోర్ట్‌గా ఉంటారు.

# ఆ వార్తలు నిజం కావు, దయచేసి పుకార్లు ప్రచారం చేయకండి

## - ప్రొడ్యూసర్ దిల్ రాజు



**"శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్** నుండి రాబోయే సినిమాల గురించి ఈ మధ్య రకరకాల పుకార్లు వినిపిస్తున్నాయి. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవని, వాటిలో నిజం లేదని మేము తెలియజేస్తున్నాము అన్నారు నిర్మాత దిల్ రాజు. ఎప్పుడో వచ్చిన పాత ఊహాగానాలకు, ఇప్పటి విషయాలకు కొంత మంది ఇప్పుడు ముడిపెట్టి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం మేము అక్షయ్ కుమార్ హీరోగా, అనీస్ బాజ్మీ దర్శకత్వంలో ఒక సినిమాను ప్లాన్ చేస్తున్నాము. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రాథమిక పనులు జరుగుతున్నాయి. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలను మేమే అధికారికంగా ప్రకటిస్తాము. దయచేసి అప్పటి వరకు మా నుండి అధికారిక సమాచారం వచ్చేదాకా ఎలాంటి నిర్ధారణలకు రావొద్దని, ధృవీకరించని వార్తలను మీ గౌరవ మీడియాలో ప్రచారం చేయవద్దని మీడియా మిత్రులను కోరుతున్నాము" అని దిల్ రాజు గారు తెలియజేశారు.